
ప్రజాశక్తి

శనివారం 31 ఆగస్టు 2024 8 + 24 పేజీలు



తిరుపతి



చిత్తూరు



పుస్తకావిష్కరణ సభలో మాజీ మంత్రి గల్లా అరుణకుమారిని సత్కరిస్తూ...

స్త్రీ స్వీయ చరిత్రలు అవశ్యం

'గల్లా' పుస్తకావిష్కరణ సభలో ఓల్గా

ప్రజాశక్తి-తిరుపతి సిటి

స్త్రీలు తమ స్వీయ చరిత్రలు రాయడం అవశ్యమని వక్తలు ఉద్ఘాటించారు. మాజీ మంత్రి గల్లా అరుణకుమారి రచించిన స్వీయచరిత్ర పుస్తకాన్ని ప్రముఖ రచయిత్రి పోపూరి లలితకుమారి (ఓల్గా) ఆవిష్కరించారు. కరకంబాడిలోని అమరరాజా బ్యాటర్సీ ఆడిటోరియంలో ప్రముఖ రచయిత్రి ప్రొఫెసర్ కొలకలూరి మధుజ్యోతి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వెయ్యి పేజీల నిడివిగల పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు.

2లో

'ఓపీఎస్' మాత్రమే ఆమోదిస్తాం

2లో

తరువాయి భాగం

స్త్రీ స్వీయ చరిత్రలు అవశ్యం



ముఖ్యఅతిథి ఓల్గా మాట్లాడుతూ తాను ఈ పుస్తకాన్ని రాత్రి 7.30 గంటలకు ప్రారంభించి అర్ధరాత్రి 1.30 గంటలకు పూర్తి చేశానని, తనకు ఎక్కడా అలసట, చిరాకు రాలేదని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక, రాజకీయ, సామాజిక చరిత్రను తెలియజేసేందుకు ఈ పుస్తకం ఒక ఆధారంగా ఉంటుందన్నారు. ఎక్కువగా స్వీయచరిత్రలు పురుషులే రాస్తారని, మహిళల స్వీయ చరిత్ర చాలా తక్కువన్నారు. ఇప్పటి వరకు 33 మాత్రమే మహిళల స్వీయ చరిత్రలు వచ్చాయన్నారు. మహిళల రాజకీయ గమనం ఎలా ఉంటుంది, అందులో కష్టనష్టాలు, వ్యూహాలు, అధికార రాజకీయాల్లో స్త్రీల దృష్టి భావం అనే అంశాల నుంచి ఈ పుస్తకం వచ్చిందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో జరిగిన గందరగోళాన్ని, కెటిఆర్‌ను పోలీసులు చితకొట్టిన తీరు వీటన్నిటిని నిక్కచ్చిగా ఇందులో పొందిపరిచారని వెల్లడించారు. 1950 నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ఈ పుస్తకంలో స్పష్టంగా ఉన్నాయని పేర్కొన్నారు. సభాధ్యక్షులు కొలకలూరి మధుజ్యోతి మాట్లాడుతూ తన జీవితాన్ని ప్రజల ముందు ఆవిష్కరించేందుకు పూనుకున్న గల్లా అరుణకుమారికి అభినందనలు తెలిపారు. స్త్రీ, స్వీయ చరిత్ర రాయడం అవశ్యం అన్నారు. చక్కని జీవిత సూత్రాలతో గల్లా జీవితాన్ని నడిపారని, వెయ్యి పేజీల పుస్తకంలో ప్రతి పేజీలో ఆమె వెంట నిలిచిన జనం ఆదరాభిమానాలు కనిపిస్తాయన్నారు. మాజీ ఎంపి గల్లా జయదేవ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చే 14 రోజుల ముందు అమ్మ అరుణకుమారి జన్మించిందని, 8 సంవత్సరాల వయస్సులో రాజకీయాల్లోకి ప్రవేశించి, 16 సంవత్సరాల్లో పెళ్లి చేసుకుని, 17 సంవత్సరాలకే అక్క రమాదేవిని, 19 సంవత్సరాలకే తనకు జన్మనిచ్చిందని, 23 సంవత్సరాల వయస్సులో దేశాన్ని వీడి అమెరికాకు వెళ్లిందని, 35 సంవత్సరాల వయస్సులోనే ప్రపంచ దేశాలు చుట్టి, బారతదేశానికి తిరిగి వచ్చారన్నారు. 42 సంవత్సరాల వయస్సులో ఎంఎల్‌ఏగా గెలిచిందని గుర్తు చేశారు. ఈ పుస్తకంలో అమ్మ పడిన కష్టాన్ని, ఎదుర్కొన్న తీరు స్పష్టంగా వివరించిందన్నారు. త్వరలో నాన్న గల్లా రామచంద్రనాయుడు స్వీయ చరిత్ర పుస్తకం విడుదలవుతుందని తెలిపారు. గల్లా రామచంద్రనాయుడు మాట్లాడుతూ ఆమె జీవిత చరిత్రకు 61 సంవత్సరాలుగా తాను ప్రత్యేక సాక్షినని వెల్లడించారు. తన జీవిత చరిత్రను సులభపద్ధతిలో, క్లుప్తంగా రాయడం అబినందనీయమన్నారు. పుస్తక రచయిత్రి గల్లా అరుణకుమారి మాట్లాడుతూ నేను పెద్దగా చదువుకోలేదని, తనకు కవిత్వం రాయడం రాదని, బాషపై పట్టు కూడా లేదన్నారు. అయినా ఈ పుస్తకం రాయడానకి తన కూతురు ప్రేరేపించిందన్నారు. అమెరికాలో ఉన్నప్పుడు తెలుగు వెలుగు, తెలుగు అమెరికా పత్రికలకు వ్యాసాలు రాయమని తనను అడిగితే కొన్ని రాశానన్నారు. దానికి మంచి స్పందన వచ్చిందని, 2014లో తాను ఓడిపోయినప్పుడు అమెరికాలో తన కూతురు బలవంతంగా తనను జీవితచరిత్ర రాయమని ఒత్తిడి తెచ్చి, తాను పుస్తకం రచించేందుకు కారకురాలైందని గుర్తు చేశారు. ప్రముఖ వైద్యులు, గల్లా అరుణకుమారి కుమార్తె డాక్టరు గౌరనేని రమాదేవి మాట్లాడుతూ తన చిన్నతనంలో అమ్మ, తాతయ్యతో కలిసి తిరిగానని, వారి నిస్వార్ధ సేవలను దగ్గరిగా చూశానన్నారు. వాటన్నిటిని ఆత్మకథగా రాయాలని అమ్మను ప్రేరిపించి, వాటిని అక్షర రూపంలో రాసేందుకు ప్రోత్సహించానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈనాడు పత్రిక సంపాదకులు ముక్కా నాగేశ్వరరావు, సాహితీవేత్త ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ అధినేత చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భూమన్, సాకం నాగరాజు, నామిని సుబ్రమణ్యం, మస్తానమ్మ, కవులు, రచయితలు, సాహితీవేత్తలు, విమర్శకులు, అమరరాజా సిబ్బంది పాల్గొన్నారు.

రెయిన్ బో స్కూల్లో తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి - రేణిగుంట

గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ ఉపన్యాస పోటీలు వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగాయి. విజేతలకు బహుమతులను తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని అందజేశారు. సీనియర్స్ విభాగంలో రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్‌నుంచి లిపికా సాయి పాల్గొన్నారు. ఉపన్యాస పోటీల్లో ద్వితీయ బహుమతి పొందారు.





జిల్లా కేంద్రాలైన తిరుపతి, చిత్తూరుల్లో...

'ఓపీఎస్' మాత్రమే ఆమోదిస్తాం

తిరుపతి, చిత్తూరు జిల్లాల వ్యాప్తంగా యుటిఎఫ్ నిరసనలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, చిత్తూరు అర్బన్, యంత్రాంగం

కేంద్రం తీసుకురావాలనుకుంటున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీంను ఉద్యోగ, ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారని, ఎటువంటి పరిస్థితుల్లోనూ ఒపిఎస్‌ను మాత్రమే ఆమోదిస్తామని యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసనలు హోరెత్తాయి. తిరుపతి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నినాదాలతో నిరసన తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల్లో స్పందన లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా కార్యదర్శి దండు రామచంద్రయ్య, బండి మధుసూదన రెడ్డి, అవనిగడ్డ పద్మజ, చిళ్ళ సురేష్ పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో శుక్రవారం సాయంత్రం తహశీల్దార్ కార్యాలయం వద్ద తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాల నాయకులు నిరసన తెలిపినట్లు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కావూరు ప్రభాకర్ తెలిపారు. నాయుడుపేట డిప్యూటీ తహశీల్దార్ ఎం.రాజేంద్రకు వినతిపత్రం అందజేశారు. నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి మండలాల నాయకులు ఎ.హరిబాబు, కె.సుబ్బారావు, టి.గోవర్ధన్‌రెడ్డి, జి.శ్రీనివాసులు, కె.ప్రభుదాస్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం



శ్రీకాళహస్తిలో..

ఎదుట నిరసన తెలిపారు. ఓపిఎస్ అమయ్యే వరకూ యుటిఎఫ్‌పోరాటం చేస్తూనే ఉంటుందని ఆ సంఘం జిల్లా సహాయ అధ్యక్షులు సూర్యప్రకాష్ స్పష్టం చేశారు. కె.మోహన్‌బాబు, ఒ.విజయ్‌కుమార్, వై.విజయశ్రీ, జి.శ్రీనివాసులు పాల్గొన్నారు. పుత్తూరులో ఎల్‌ఐసి కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు దాసరి మునెయ్య ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గూడూరు ఆర్‌డిఒ కార్యాలయంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుధీర్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. రవి, మురళి మోహన్, వరప్రసాద్, మురళిసింగ్, నాగేశ్వరరావు, గురునాథం పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్‌లో.. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు ఎం.సోమశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పెన్షన్ అనేది భిక్ష కాదని, ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం ఖాతరు చేయకుండా ఇలాంటి అంకెల గారడీ చేసే పెన్షన్‌స్కీంలను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజుకు వినతిపత్రం సమర్పించారు. పి.సుధాకర్‌రెడ్డి, ఎస్.రెహనాబేగం, రెడ్డెప్పనాయుడు, బాషా, సరిత, ఏకాంబరం పాల్గొన్నారు. పుంగనూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనలో యూటీఎఫ్ నేతలు సి వెంకటేశ్వర రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రమణ, శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రెడ్డప్ప, సుబ్రహ్మణ్యం, రామయ్య, పోతయ్య,మురాదుల్ల, సూర్యప్రకాష్, లోకనాథ్ రెడ్డి, పితాంబరం, జగన్నాథ్, షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. కార్వేటినగరం గాండ్లమిట్ట కూడలిలో నిరసన తెలిపారు. రాష్ట్ర నాయకులు దీనావతి, వేణుగోపాల్, పీతాంబర్‌రెడ్డి, రాబర్ట్ పాల్గొన్నారు.

పలమనేరులో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ ఆధ్వర్యంలో పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ప్రకాష్, జిల్లా నాయకులు బాబు, కష్ణమూర్తి, ప్రసన్నకుమార్, ప్రజాసంఘాల నాయకులు గిరిధర్ గుప్తా, భువనేశ్వరి, ఎల్‌ఐసి యూనియన్ నాయకులు మునిరాజా పాల్గొన్నారు.



పుత్తూరులో...



పలమనేరులో..

నేడే సామాజిక పింఛన్లు పంపిణీ : కలెక్టర్

తిరుపతి జిల్లాలో రూ.113.01 కోట్లు పంపిణీకి చర్యలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు సెప్టెంబర్‌నెలలో పంపిణీ చేయాల్సిన వి సచివాలయ సిబ్బంది ద్వారా ఈనెల 31న శనివారం పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. తిరుపతి జిల్లాలో 2,67,089 మంది లబ్దిదారులకు సుమారు రూ.113.01 కోట్లు పంపిణీ లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి చేయనున్నట్లు తెలిపారు. పంపిణీ కార్యక్రమం ఎటువంటి పరిస్థితుల్లోనూ ఉదయం 6 గంటలకల్లా ప్రారంభించాలని, ఆలస్యం అయితే తప్పకుండా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సెప్టెంబర్ 1 ఆదివారం సెలవు దినం కావడంతో ముఖ్యమంత్రి ముందురోజే పంపిణీ చేసేలా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. వంద శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలన్నారు. బయట గ్రామాలకు వెళ్లిన వారు గ్రామాల్లో అందుబాటులో ఉండి పింఛన్ తీసుకోవాలని సూచించారు. లబ్దిదారులు ఎవరూ సచివాలయానికి రావాల్సిన అవసరం లేదన్నారు.

పరకామణి భవనం తనిఖీ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

తిరుమలలోని పరకామణి భవనాన్ని టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు.హుండీల తరలింపు, నాణేలు, కరెన్సీల విభజన ప్రక్రియ, పరకామణి లెక్కింపు ప్రక్రియ, డ్రెస్ కోడ్‌లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. తరువాత ఈవో సీసీటీవీ గదిని కూడా పరిశీలించారు. ఈవో వెంట ఏస్ ఈ-2 సత్యనారాయణ, డిప్యూటీ ఈవో ఇంచార్జ్ పరకామణి విజయలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం తిరుమల శ్రీవారి ఆలయ నాలుగు మాడావీధుల్లోనూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. తిరుమలకు వచ్చే భక్తులను ఉచితంగా చేరవేసే ధర్మ రథాలను పరిశీలించారు.

రైతులు ఈక్రాప్ట్ నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని రైతు లందరూ ఈ క్రాప్ట్ నమోదు తప్పని సరిగా చేసు కోవాలని మండల వ్యవసాయ అధికారిణి భారతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ క్రాప్ట్ నమోదు చేయడం వల్ల ప్రభుత్వం అందించే పంట బీమా, సున్నా వడ్డీ, పంట సేకరణ, పంట రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ వంటి ప్రభుత్వ పథకాలకు రైతులు అర్హులవుతారని ఏవో తెలిపారు. ఖరీఫ్ సీజన్లో పండించిన పంటలకు ప్రతి రైతు స్థానిక రైతు సేవ కేంద్రంలో ఈ క్రాప్ట్ నమోదు తప్పని సరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.



హిందీ పరీక్ష రాస్తున్న విద్యార్థులను పరిశీలిస్తున్న ఎంఈవోలు

పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని నీర్పకోట ఎంపిపి పాఠశాలను ఎంఈవో మునిసుబ్రహ్మణ్యం శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా విద్యార్థులతో కలిసి వారి వసతులను గురించి వారికి పౌష్టిక ఆహారం, మధ్యాహ్న భోజనం గురించి ప్రధానోపాధ్యా యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాశాఖ అధికారి పిల్లలతో కూర్చొని మధ్యాహ్నం భోజనం భుజించి ఇంకా రుచికరంగా చేయాలని వంట కార్మికులను ప్రోత్సహించి వారికి సకాలంలో అవసరమైన వాటిని ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయులు ఆదేశించారు. అనంతరం బుచ్చినాయుడు కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనాన్ని తనిఖీ చేశారు. శుక్రవారం నిర్వహించిన 9వ తరగతి హిందీ పరీక్షను ఎంఈవోలు రవీంద్రనాథ్, ముని సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు రమణయ్య ఆధ్వర్యంలో విద్యార్థులలో ఒక్కొక్కరు పరీక్ష ఎలా రాస్తున్నారో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు, విద్యార్థు లు పాల్గొన్నారు.



విద్యార్థుల వద్ద ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంఈవో హేమమాలిని

మొక్కలు నాటడం భావితరాలకు లాభం : ఎంఈఓ

ప్రజాశక్తి - పిచ్చా టూరు: మొక్కలు నాటడం భావి తరాలకు లాభాన్ని ఇస్తుందని ఎంఈవో హేమ మాలిని పేర్కొన్నారు. పిచ్చాటూరు మండలంలోని శుక్రవారం నిర్వహించిన వన మహోత్సవంను అన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక కీలపూడి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థు లతో కలిసి ఎంఈవో మొక్కలు నాటి వన మహోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు చెట్లు నాటడం వల్ల లాభాలు, చెట్లు ఆవశ్యకత గురించి పర్యావరణ పరిరక్షణ గురించి వన మహోత్సవం గురించి విద్యార్థులకు తెలిపారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి సమా వేశంలో విద్యార్థులతో మొక్కలకు సంబంధిం చిన పాటలు పాడించారు.

వేర్వేరు సంఘటనల్లో ఐదుగురు స్మగ్లర్లు అరెస్ట్

28 ఎర్రచందనం దుంగలు, మూడు వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి బ్యూరో: వడమాలపేట, పూతలపట్టు పరిసరాల్లో చోటుచేసుకున్న సంఘటనల్లో 28 ఎర్రచందనం దుంగలు, మూడు వాహనాలను స్వాధీనం చేసుకుని, ఐదుగురు ఎర్రచందనం స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇన్‌ఛార్జ్, తిరుపతి ఎస్‌పి ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్‌పి పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన టీమ్‌లు కూంబింగ్ చేపట్టారు. ఆర్ఎస్ఐ వై విశ్వనాథ్ టీమ్ పుత్తూరు సెక్షన్ లోని వడమాలపేట అటవీ ప్రాంతంలో నిర్వహించిన కూంబింగ్‌లో గురువారం 26 ఎర్రచందనం దుంగలు, ఒక ట్రక్, మరో కారును స్వాధీనం చేసుకున్నారు. స్మగ్లర్లను చుట్టు ముట్టే ప్రయత్నంలో నలుగురు పట్టుబడగా, మిగిలిన వారు తప్పించుకున్నారు. అరెస్టయిన వారిలో తమిళ నాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన ముగ్గురు, తిరువళ్లూ రు జిల్లాకు చెందిన ఒకరు ఉన్నారు. మరో సంఘటనలో ఆర్ఎస్ఐ విష్ణువర్ధన్ కుమార్ చిత్తూరు-కడప హైవేలోని పూతలపట్టు సమీపంలోని



టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డ ఎర్రచందనం స్మగ్లర్లు

రంగంపేట వద్ద రెండు ఎర్రచందనం దుంగలను కారులో తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు అడ్డుకున్నారు. వారిని చుట్టుముట్టగా ఒక వ్యక్తి పట్టుబడ్డాడు. మిగిలిన వారు పారిపోయారు. కారుతో పాటు రెండు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తిని అన్నమయ్య జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. రెండు కేసులను టాస్క్ ఫోర్స్ పోలీసులు నమోదు చేశారు. ఎస్ఐ రఫీ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

జాతీయ సదస్సులో వక్తల పిలుపు

ప్రజాశక్తి - క్యాంపస్ : ప్రపంచంలోని ప్రతి దేశం అంతర్జాతీయ సంబంధాలలో భాగంగా ఆర్థిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన విభాగ కేంద్రం, ఎస్వీయూలోని ఆర్థిక గణాంక శాస్త్రం విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించిన జాతీయ సదస్సు సావేరి అతిథి గృహంలో శుక్రవారం ఘనంగా ముగిసింది. 'అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు , (ఎస్డిజి) స్థిరమైన అభివృద్ధి సవాళ్లు' అనే అంశంపై నిర్వహించిన ముగింపు సదస్సులో ఆర్థిక శాస్త్ర విభాగం సీనియర్ ఆచార్యులు బి మాధవన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ సంబంధాలలో ప్రతి దేశం చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని రాజకీయంగా సత్సంబంధాలు కలిగి ఉంటే ఆర్థిక సంబంధాలు కూడా మెరుగుపడతాయన్నారు. భారతదేశంతో వర్తక, వాణిజ్య రంగాలలో బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్ లోటు పెరుగుతుందని, దాన్ని తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. అంతర్జాతీయ సంబంధాల వల్ల ఒక దేశం జాతీయ ఆదాయం స్థిరంగా అభివృద్ధి సాధిస్తుం



సదస్సుకు హాజరైన ముఖ్య అతిథులు

దన్నారు. ఐక్యరాజ్యసమితి యుఎన్‌డిపి ప్రవేశపెట్టిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో ప్రతి దేశం తమ సహాయ, సహకారాలను అందించాలన్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల కోసం ప్రతి దేశం అంతర్జాతీయ వ్యాపార రంగంలో ప్రతి దేశంతో సత్సంబంధాలను కొనసాగించాలని సూచిం చారు. ఏదైనా ఒక రంగంలో అభివృద్ధి సూచికలను గణించాలంటే ఎకనామిటిక్స్ మోడల్స్ ఎంతో అత్యవసర మన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఆర్ముగం, సదస్సు కన్వీనర్లు డాక్టర్ పి మాధవి, డాక్టర్ సునీత, ఆచార్య ఆర్. సునీత, ఆచార్య రాధిక, మహిళా అధ్యయన విభాగం విభాగా ధిపతి డాక్టర్ నీరజ, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదువుకోవాలి: తహశీల్దారు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విద్యార్థులు ఎలాంటి చెడు అలవాటులకు బానిస కాకుండా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని పుత్తూరు తహశీల్దారు వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం పుత్తూరు మునిసిపాలిటీ పరిధిలోని చిన్నారాజు కుప్పం యానాది కాలనీలో తహశీల్దారు వెంకటేశ్వర్లు అధ్యక్షతన పౌరుల హక్కుల గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామస్తులతో తహశీల్దారు మాట్లాడుతూ కుల వివక్షపై ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టిలకు మంచి అవకాశాలు కల్పిస్తోందని పిల్లలను బాగుగా చదివించాలని కోరారు. ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని, భవిష్యత్‌లో మంచి ఉద్యోగాలు పొంది మంచిగా జీవించాలని, జీవితంలో స్థిరపడాలని కోరారు. కాగా చిన్నారాజు కుప్పం యానాది కాలనీ వాసులకు దారి సమస్య వుందని గ్రామస్తులు తెలపడంతో దారి



గ్రామస్తుల సమావేశం నిర్వహిస్తున్న తహశీల్దారు వెంకటేశ్వర్లు

సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు గురుస్వామి, విఆర్ఒ అరుణ, సాంఘిక సంక్షేమ శాఖ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ హేమలత, పోలీస్ శాఖ , మాజీ కౌన్సిలర్, టిడిపి నాయకులు ప్రసాద్ నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆస్పత్రి పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి పారిశుధ్య కార్మికులకు జీతాలు వెంటనే ఇవ్వాలని ఏఐటియుసి నియోజక వర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య, నియోజక వర్గ కార్యదర్శి నారాయణలు డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ షరీనాకి ఏఐటియుసి నాయకులు శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నియోజక వర్గ అధ్యక్ష , కార్యదర్శిలు ఎంబేటి చంద్రయ్య, నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రి పారిశుధ్య కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వలేదన్నారు. వారు పస్తులతో జీవనం సాగిస్తున్నారన్నారు. వారి పిల్లలకు పాఠశాల ఫీజులు కట్టుకోలేక బడి మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి పిఎఫ్ ఖాతాలోని డబ్బులను చెల్లించాలన్నారు. వారికి పని భద్రత కల్పించాలని, కాంట్రాక్టరు మారినా ఇప్పుడు పనిచేస్తున్న కార్మికులను కొనసాగించాలన్నా రు. ఇకనైనా ప్రతి నెలా జీతం సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , గూడూరు నియోజక నాయకులు శశి, గూడూరు పట్టణ కార్యదర్శి కాలేషా, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.



ఆస్పత్రి సూపరింటెండెంటుకు వినతిపత్రం అందిస్తున్న ఏఐటియుసి నాయకులు

క్రైం న్యూస్

ఆటో, ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బస్సు ఒకరు మృతి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రైవేటు బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో ఆటో, ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనంలో వెళుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం స్థానిక గిరింపేట వేలూరు జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు చిత్తూరు నుండి వేలూరు వైపు వెళుతున్న ఏకేఎస్ ప్రైవేటు బస్సు అతివేగంగా ఎదురుగా వస్తున్న ఆటో, ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో ఆటో పూర్తిగా దెబ్బతింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న గుడిపాల మండలం చుక్కావారిపల్లి కి చెందిన గణపతి(50) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన అక్కడి జనం కోపంతో బస్సు పై దాడి చేసి అద్దాలను ధ్వంసం చేశారు. బస్సు డ్రైవర్ సంఘటనా స్థలం నుండి పరారయ్యాడు. ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి హత్య కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: యువకుడి హత్య కేసులో నిందితులను పోలీసులు శుక్రవారం ఆరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు.. ఈనెల 27వ తేదీ రాత్రి చిత్తూరు టౌన్ గాంధీ సర్కిల్ ఎదురుగా వున్న కల్పనా బార్ ముందు తాగిన మత్తులో పడుకొని వున్న బంగారుపాళ్యం మండలం తగ్గువారిపల్లికి చెందిన షేక్ దావూద్ బాషా(25)ను చిత్తూరు పట్టణం తోటపాళెంకు చెందిన మణి కంఠన్ ఏ మణి, అతని స్నేహితులు పంట్రాంపల్లి కి చెందినా కార్తిక్, ఖమ్మంకు చెందిన వేముల రాజు షేక్ దావూద్ మద్యం తాగడానికి డబ్బులు అడిగారు. నిరాకరించడంతో బెదిరించి కొట్టి అతని వద్ద 200 రూపాయలు లాక్కొని మద్యం సేవించి అతడిని మళ్లీ డబ్బు ఇవ్వాలని బెదిరిస్తూ దాడి చేస్తూ నగరంలోని ప్రధాన వీధుల్లో తిప్పుకుంటూ నీవా నది వద్ద ఉన్న వీరభద్ర కాలనీ వరకు తీసుకెళ్లి హత్య చేసినట్లుగా నిర్ధారణ అయ్యిందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన మణికంఠ ,కార్తీక్, వేముల రాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల అరెస్ట్‌కు కృషి చేసిన డీఎస్పీ సాయినాథ్, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ నెట్టి కంటయ్య, ఎస్ఐ ప్రసాద్ , ఏఎస్ఐ మనోహర్, పోలీస్ సిబ్బందిని చిత్తూరు ఎస్‌పి అభినందించారు.

ఎస్‌బిఐ ఏటీఎంలో చోరీ

ప్రజాశక్తి -రామచంద్రాపురం: చంద్రగిరి కొత్తపేట దేవరాజులు బిల్డింగ్ లో వున్న ఎస్‌బిఐ ఏటిఎంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎం పగలగొట్టి నగదు దోచుకెళ్లారు. ఏటీఎం వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరా హార్డ్ డిస్క్‌ను కూడా తీసుకెళ్లినట్లు బ్యాంకు సిబ్బంది గుర్తించి చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఏటీఎం నుండి ఎంత మేరకు నగదు చోరీకి గురైందో ఏటీఎం లావాదేవీలను పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏటీఎం సెంటర్ల వద్ద బ్యాంక్ అధికారులు సరైన సెక్యూరిటీ విభాగాన్ని ఏర్పాటు చేయక పోవడం వల్ల ఏటీఎంలో దొంగలు చోరీకి పాల్పడుతున్నారని ఖాతా దారులు ఆరోపిస్తున్నారు.



చోరీకి గురైన ఏటీఎంను పరిశీలిస్తున్న పోలీసులు

నేడే పింఛన్ల పంపిణీ : ఎంపిడివో



ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో ఈ నెల 31వ తేదీ నేడు శనివారం పింఛన్లు పంపిణీ చేస్తామని స్థానిక ఎంపిడివో త్రివిక్రమ రావు శుక్రవారం పేర్కొన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో ప్రభుత్వం ఆగస్టు 31వతేదీ లబ్ధిదారులకు పింఛన్ల సొమ్ము అందిస్తుందన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. మండలంలో 5,178 మంది లబ్ధిదారులకు మూడు కోట్ల 48 లక్షల 95 వేల 500 రూపాయల పింఛన్ల సొమ్ము పంపిణీ చేయనున్నామని ఆయన వివరించారు. బుచ్చినాయుడు కండ్రిగ మండల పారిధిలో 14 గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా పింఛ న్ల సొమ్ము ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. దూరపు ప్రాంతాల్లో ఉండేవారు ఆగస్టు 30వ తేదీ కల్లా సొంత ఊర్లలో అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. ఆగస్టు 31వ తేదీ ఉదయం 6 గంటల నుంచి పింఛన్ సొమ్ము పంపిణీ ప్రారంభ మవుతుందన్నారు. తర్వాత సెప్టెంబర్ 2వ తేదీ మిగిలిన పింఛన్లు పంపిణీ చేస్తామని తెలిపారు.

నేడు మత్తుపదార్థాల నిరోధంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - క్యాంపస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ బ్యూరో, తిరుపతి పోలీసుల ఆధ్వర్యంలో 'మత్తు పదార్థ రహిత భారతం ఏ డ్రగ్స్ ఫ్రీ ఇండియా ఏ నషా ముక్త్ భారత్ అభియాన్' పై అవగాహన ర్యాలీని శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు, తిరుపతి ఎస్పి సుబ్బరాయుడు, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతినాయుడు, కాలేజీ డెవలప్మెంట్ డీన్ ఆచార్య చెంద్రాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ వర్సిటీ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆచార్య దామోదర్ హాజరవుతారన్నారు. ఎస్వీయూ పరిపాలన భవనం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగుతుందని వివరించారు. ఇప్పటికే ఈ డ్రగ్స్ ఫ్రీ ఇండియా అవగాహనపై వక్తృత్వ పోటీలు, క్విజ్ పోటీలు వర్సిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలో నిర్వహించామని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని ఈ విషయాన్ని విద్యార్థి దశ నుండి విద్యార్థులకు తెలపాలని ఉద్దేశంతో వనమహోత్సవం నిర్వహిస్తున్నామని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. తిరుపతి డివిజన్ నాయుడుపేట రేంజ్ గూడూరు సెక్షన్ అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. విద్యార్థిని విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి రేంజ్ సబ్ డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ జ్ఞాన ప్రకాష్, నాయుడుపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమణయ్య , అటవీ శాఖ అధికారులు కోటేశ్వరరావు, మురళి, రవి, గూడూరు కమిషనర్ వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తక్షణం న్యాయం చేయండి..

భూ బాధిత రైతు ఆవేదన

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలో ఓ వైసిపి నాయకుడి వల్ల తాను పూర్తిగా నష్టపోయానని ఇకనైనా న్యాయం చేయాలని న్యాయం చేయాలని ఏర్పేడు మండలం కందాడ పంచాయతీ రాజుల కండ్రిగ గ్రామానికి చెందిన రైతు సాల్వ సురేంద్ర రాజు విలేకరుల వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. రాజుల కండ్రిగ గ్రామానికి చెందిన సుబ్బరాజు మొదట భార్య కుమారుడు రైతు సురేంద్ర రాజు రైతు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొత్తం తన తండ్రి మీద ఉన్న 20 ఎకరాలకు కనీసం 10 ఎకరాలైనా తనకు చెందాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఓ వైసిపి నాయకుడు అరాచకం వల్ల అప్పటికే ఉన్న పొలం పాస్ పుస్తకం చెల్లదని, కొత్త పాస్ పుస్తకం కోసం అనుమతి తీసుకోవాలని చెబుతూ తన తండ్రికి రెండవ భార్య ముగ్గురు పిల్లలకు అనుకూలంగా సహాయం చేస్తూ రెండవ భార్య కుమార్తె సచివాలయంలో డిజిటల్ అసిస్టెంటుగా విధులు నిర్వహించడంతో మొత్తం ఆస్తిని రెండవ భార్య పిల్లలకు చెందినట్లు డాక్యుమెంట్స్ చేసుకున్నారని, రెండేళ్ల క్రితం అధికారుల చుట్టూ తిరుగుతున్నా తనకు న్యాయం చేయలేదని తనకు ఆడపిల్లలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, నాయకులు వెంటనే స్పందించి తనకు, తన పిల్లలకు చట్టబద్ధంగా న్యాయం చేయాలని కోరారు.



భూ పత్రాలు చూపుతున్న బాధిత రైతు

ఉద్యోగుల, కార్మికుల సమస్యలు పరిష్కరించండి..

ఆర్టిసి కార్మిక సంఘాల నిరసన



సత్యవేడులో నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టిసి కార్మికులు

ప్రజాశక్తి- సత్యవేడు: గతంలో సాధించిన డిమాండ్లన్నీ ఆర్టీసీ విలీనంతో నిష్ఫలమైపోతున్నాయని సత్యవేడు ఆర్టీసీ డిపో ఆంధ్రప్రదేశ్ ఆర్టిసి పిడిటి కార్మిక నేతలు పలువురు నిరసన వ్యక్తం చేశారు. వెంటనే కార్మికుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఆ యూనియన్ కార్యదర్శి ఆర్ జయ కుమార్ ఆధ్వర్యంలో పలువురు కార్మికులు స్థానిక డిపో గ్యారేజ్ ప్రవేశ ద్వారం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళ డ్యూటీ అలవెన్స్ ఉద్యోగులకు అందడం లేదన్నారు. దీంతో పాటు ఇతర పెండింగ్ అలవెన్సులు జమ చేసే విషయంలో ట్రెజరీ అధికారులు చూపుతున్న నిర్లక్ష్య వైఖరిపై ఆయన మండిపడ్డారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలంటూ ఎస్డబ్ల్యు ఎఫ్ కార్మిక నేతలు చేసిన నినాదాలు చేస్తూ ప్లే కార్డులను ప్రదర్శించారు. అంతకు ముందు డ్యూటీకి వెళ్లిన ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు ఎల్లయ్య, గ్యారేజ్ ప్రచార కార్యదర్శి రామయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ ,రత్నం, రవి నాయకులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయీస్ భవనంలో గూడూరు డిపో ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు 4 నెలల నుండి ఇవ్వాల్సిన నైట్ అవుట్ డే అవుట్ అలెవెన్స్ కలపాలని, విద్యా హర్హత లేని డ్రైవర్స్ కి రాష్ట్ర మేనేజిమెంట్ తీసుకొన్న నిర్ణయం ప్రకారం స్కిల్ టెస్ట్ నిర్వహించి ఏఏస్-12 ఇంక్రిమెంట్‌లు కలపాలని కోరారు. డిపో ఆవరణలో జెంట్స్ రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు. గూడూరు నుండి తిరుమల సర్వీసలును పునరుద్దరించాలని కోరారు. గూడూరు డిపో నుండి అలిపిరి, తిరుపతి, మంగళం డిపోలకి డ్రైవర్స్‌ని రిలీవింగ్ డ్యూటీలకి పంపే విధానం ఆపి వేయాలన్నారు. ఇక్కడ నుండే తిరుమల సర్వీస్ లు నడిపేలా చూడాలన్నారు. అనంతరం గూడూరు డిపో ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులుగా నారాయణ, డిపో కార్యదర్శి గా చెంగయ్య , వర్కింగ్ ప్రసిడెంట్ గా మీరయ్య , ట్రెజరర్ గా జిలాని బాషలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్యారేజ్ కమిటీ అధ్యక్షులుగా మధుసూదన్, కార్యదర్శిగా శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ చీఫ్ వైస్ ప్రసిడెంట్ ఈవి కుమార్, తిరుపతి రీజనల్ అధ్యక్షులు గురునాథం , సత్యనారాయణ , సుబ్బారావు, సిపిఐ నాయకులు ప్రభాకర్ , శశి పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : కండక్టర్లకు, డ్రైవర్లకు నైట్ అవుట్ అలవెన్స్‌ను పునరుద్ధరించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో పుత్తూరు ఆర్టిసి డిపో ఎదుట కార్మికులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో యూనియన్ కార్యదర్శి ఎం శివకుమార్, గ్యారేజ్ ప్రసిడెంట్ రమేష్ కార్యదర్శి దొరబాబు, తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎస్‌జె పెరుమాళ్ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్ జె పెరుమాళ్ ఏపీపీడీ ఉద్యోగుల పట్ల ట్రెజరీ శాఖ ఉద్యోగుల వైఖరి నిరసిస్తూ నేషనల్ మాజ్దూర్ యూనిటీ అసోసియేషన్ పుత్తూరు డిపో అధ్యక్షులు సుందరం, కార్యదర్శి శివకుమార్, గ్యారేజ్ ప్రసిడెంట్ రమేష్‌లు మాట్లాడుతూ విజయవాడ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అకౌంట్స్‌కు, ఎండికి వినతిపత్రం ఇచ్చిన విధంగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు డిపో జోనల్, రీజినల్, డిపో, గ్యారేజ్ కమిటీ నాయకులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.



పుత్తూరులో ధర్నా నిర్వహిస్తున్న ఆర్టిసి కార్మికులు

రోడ్ల అభివృద్ధికి సహకరించండి..

మంత్రికి ఎమ్మెల్యే వినతి

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి జనార్ధన్ రెడ్డిని కోరారు. శుక్రవారం ఉదయం తిరుపతిలోని రోడ్లు, భవనాల శాఖ జిల్లా కార్యాలయంలో ఆ శాఖ రాష్ట్ర మంత్రి జనార్ధన్ రెడ్డిని ఎమ్మెల్యే ఆదిమూలం కలిసి ఈ మేరకు వినతి పత్రం అందించారు. నాగలాపురం - చిన్నపాండూరు రోడ్డు గత ప్రభుత్వంలో మంజూరై టెండర్లు పిలిచినా పనులు చేపట్టకుండా వదిలేశారన్నారు. ప్రస్తుతం రోడ్డు అధ్వానంగా తయారైందని, దీంతో పాటు సత్యవేడు మండలం లోని దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణం, కేవిబిపురం పూడి కాజ్ వే నిర్మాణం, పాలమంగళం హైలెవల్ బ్రిడ్జి, ఊత్తుకోట - సత్యవేడు రోడ్డు మార్గంలో కల్వర్టు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. సత్యవేడు, నారాయణ వనం, నాగలాపురం మండల కేంద్రాల్లో తహశీల్దారు కార్యాలయ భవనాలు నిర్మించాలని, వీటితో పాటు నియోజక వర్గంలో పలు రోడ్లు అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. సమగ్ర వివరాలతో వినతి పత్రాన్ని మంత్రికి ఎమ్మెల్యే అందించారు. అనంతరం తిరుపతి ఆర్అండ్‌బి జిల్లా కార్యా లయంలో మంత్రితో కలిసి ఎమ్మెల్యే వనమహోత్స వంలో పాల్గొని మొక్కలు నాటారు. తమ వినతులపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు.



రోడ్లు, భవనాల శాఖా మంత్రి జనార్ధన్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- గూడూరు డివిజన్ ఆక్వా రైతుల అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని దీనిపై రైతులందరూ సమిష్టిగా పోరాటం చేయాలని ఆక్వా రైతుల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆక్వారైతు శ్రీనాథ్ రెడ్డి కోరారు. గూడూరు పట్టణంలోని టౌన్ హాల్లో గూడూరు డివిజన్ ఆక్వా రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులు, తమ ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. ఈ సందర్భంగా ఆక్వా రైతు శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ రొయ్యల ధరలను ఎక్స్పోర్టర్లు సిండికేట్‌గా మారి ప్రతిరోజూ తగ్గిస్తున్నారని తెలిపారు. దీనివల్ల ఆక్వా రైతు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన సీడ్ వ్యాపారస్తులు అమ్మేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాసిరకం సీడ్ అమ్మితే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా మాట్లాడుతూ రైతులంతా సమిష్టిగా పోరాటం చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో ఆవుల మనోహర్ రెడ్డి , రవీంద్ర రెడ్డి, సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆక్వా రైతు సంఘం నాయకులు శ్రీనాథ్‌రెడ్డి



బిసి వసతి గృహాన్ని తనిఖీ చేస్తున్న ఆరోగ్య కేంద్రం అధికారి

బిసి వసతి గృహం తనిఖీ

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని బీసీ సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ దివాకర్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహంలోని వంటగదిని పరిశీలించి వంట సిబ్బందికి తగు సలహాలు, సూచనలు ఇచ్చి వంట గదిని శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థుల స్నానాలు, టాయిలెట్లు తనిఖీ చేశారు. వర్షాకాలం కారణంగా చల్లార్చిన నీళ్లను ఇవ్వాలని, చుట్టుపక్క పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని దోమలు ఈగలు ప్రబలకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది, సంక్షేమ శాఖ వసతి గృహ అధికారి ఎస్ రామయ్య, సిబ్బంది హైమావతి, చెంగయ్య పాల్గొన్నారు.

నాగమణిపై చర్యలు తీసుకోవాలి

బాధితుడి అభ్యర్థన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తనను మోసం చేసిన భార్య నాగ మణిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఓ బాధితుడు కోరిన వైనం ఇది.. తనకు జరిగిన పెళ్లిళ్ల వ్యవహారాలను దాచి తనకు ఎవ్వరూ లేరని నమ్మించి తనను పెళ్లి చేసుకుని ఇప్పుడు తాను కారు కొందామని దాచిన రూ.3 లక్షల నగదుతో సహా 40 గ్రాముల బంగారాన్ని ఎత్తుకెళ్లిందని బాధితుడు తేజ వాపోయాడు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో తేజ మాట్లాడుతూ 2022లో తన స్నేహితుడి వల్ల నాగమణి పరిచయం అయ్యిందన్నారు. తరువాత తనను పెళ్లి చేసు కోవాలని పలుమార్లు కోరి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించ'డంతో తప్పని సరి పరిస్థితుల్లో ఇంట్లో వాళ్లకు ఇష్టం లేకపోయినా దేవాలయంలో పెళ్లి చేసుకున్నామన్నారు. తరువాత ఆమెకు గతంలోనే పెళ్లిళ్ల జరిగాయని తెలిసి నిలదీయగా ఎదిరించిం దని, 2024 ఆగస్టు 5వ తేదీ తాము నివసిస్తున్న ఓటేరు నుండి డబ్బు, బంగారంతో వెళ్లిపోయిందన్నారు. నాగమణి తాడిపత్రిలో అమర్‌ని ప్రస్తుతం పెళ్లి చేసుకుం దన్నారు. ఇప్పుడు డబ్బు, బంగారం కోసం అడుగుతుంటే ప్రస్తుత భర్త అమర్‌తో బెదిరి స్తోందని దీనిపై ఎస్‌పికి ఫిర్యాదు చేశానన్నారు. నాగమణిపై చర్యలు తీసుకొని, తీసుకెళ్లిన డబ్బు, బంగారాన్ని తిరిగి ఇప్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.


పెళ్లి ఫొటోలు చూపుతున్న బాధితుడు

ఎస్‌ఐ రామాంజనేయులు బాధ్యతల స్వీకరణ



ప్రజాశక్తి -రామచంద్రపురం: రామచంద్రపురం మండల ఎస్‌ఐగా శ్రీ వెంకటేశ్వర యూని వర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న రామాంజనేయులును తిరుపతి ఎస్‌పి సుబ్బ రాయుడు బదిలీ చేశారు. శుక్రవారం రామచంద్రాపురం ఎస్‌ఐగా రామాంజనేయులు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. మండలంలో గంజాయి, డ్రగ్స్, నాటు సారా తయారీ విక్రయాలపై ఉక్కు పాదం మోపుతా నన్నారు. వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, మందుబాబులు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించిన వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎక్సైజ్ కేసులకు సంబంధించి సీజ్ చేసిన 60 ద్విచక్ర వాహనాలను వేలం వేయడానికి తిరుపతి ఆర్టీవో ఆధ్వర్యంలో వాల్యుయేషన్ సర్టిఫికెట్, అనుమతులు పొందే ఫైల్‌పై సంతకం చేశారు. అనంతరం స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ శేఖర్, రైటర్ సురేష్, హెడ్ కానిస్టేబుల్ రమణయ్య, ధనుంజయులు, రమేష్, హిమాలాల్, కంప్యూటర్ ఆపరేటర్లు సురేష్, త్యాగరాజులు, యోబు, రమేష్ రెడ్డిలు ఎస్ఐని కలిసి అభినందనలు తెలిపారు.


తహశీల్దారును , డిటిని సన్మానిస్తున్న డీలర్లు

రేషన్ డీలర్లతో సమావేశం

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని అన్నీ పంచాయతీ పరిధిలోని రేషన్ డీలర్ల తో కోట తహశీల్దారు కటారి జయ జయ రావు, సీఎస్ డీటి సంధ్య ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ గొడౌన్ నుంచి సరుకులు సరైన తూకంతో తీసుకోవాలని, ఎండియు ఆపరేట ర్లకు సరైన తూకం ద్వారా సరుకులు ఇవ్వాలని ఆదేశించారు. రేషన్ కార్డు దారులకు రేషన్ అందజేసే ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి ఛైర్మన్లు సహకరించాలి: ఎంఈఓ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : . పాఠశాల కమిటీ ఛైర్మన్లు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల పట్ల దృష్టి పెట్టాలని ఎంఈవోలు తిరుమల రాజు, బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పుత్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ం లో పాఠశాలల యాజమాన్య కమిటీ ఛైర్మన్‌లకు, గ్రామ, వార్డు, సచివాలయ విద్యా సహాయకులతో ఒక కోఆర్డినేషన్ అవగాహన సమావేశం ఎంఈవోలు తిరుమల రాజు, బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలలో టాయిలెట్ మానిటరింగ్ సర్వేను గ్రామ, వార్డు సచివాలయ విద్యా సహాయకులు సోమవారం, గురువారం, పాఠశాలల ఛైర్మన్లు బుధవారం, శుక్రవారం సర్వే చేయాలని తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజూ మధ్యాహ్నం రెండు గంటలలోగా ఐఎంఎంఎస్ యాప్‌లో ఇన్‌స్పెక్షన్ ప్రొఫార్మాను సబ్‌మిట్ చేయాలని తెలిపారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజనం పరిశీలించాలని, పాఠశాలల అభివృద్ధిని చూసుకోవాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, స్కూల్ కమిటీ ఛైర్మన్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఈవో తిరుమలరాజు

భూ సమస్యలకు పరిష్కారం చూపండి..

దళితుల ధర్నా

ప్రజాశక్తి- వరదయ్యపాలెం: గత కొన్ని రోజులుగా బత్తుల వల్లం దళితులకు అటవీ శాఖ అధికారుల మధ్య నెలకొన్న భూ సమస్యకు పరిష్కారం చూపాలని బత్తుల వల్లం గ్రామానికి చెందిన దళితులు శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వాళు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తాము జీవనం కొనసాగిస్తున్న ప్రాంతంలో కొంతమంది అటవీశాఖ అధికారులు దౌర్జన్యంగా తమ భూముల్లో యూకలిప్టస్ చెట్లను నాటే ప్రయత్నం చేయడంతో కొంత ఘర్షణ ఏర్పడిం దని, ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా అధికారులను సైతం కలిసి దళితులకు న్యాయం చేయాలని కోరారరన్నారు. ఇదిలా ఉండగా ఈ భూమి వివాదంలో ఉండడంతో ఇప్పటికైనా స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని గ్రామస్తులు అర్జీ రూపంలో తహశీల్దారుకు విన్నవించుకున్నారు. స్పందించిన తహశీల్దారు సుబ్రహ్మణ్యం ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.


తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న దళితులు


శిథిలావస్థకు చేరుకున్న బిసి సంక్షేమ వసతి గృహం

శిథిల భవనంలో వసతి గృహం

- వర్షానికి ఉరిసే భవనాలు.. మరుగుదొడ్లు..

ప్రజాశక్తి -సత్యవేడు: సత్యవేడు మండల కేంద్రంలో దాదాపు 40 సంవత్సరాల నుండి దలవాయి అగ్రహారంలో బిసి బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరుకున్న అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ వసతి గృహంలో ప్రస్తుతం దాదాపు 70 మంది కంటే అధికమైన విద్యార్థులు ఆశ్రయం పొందుతూ విద్యను కొనసాగిస్తున్నారు. సుమారు 40 సంవత్సరాలుగా ఒకే అద్దె భవనంలో ఈ వసతి గృహం నిర్వహించడం వల్ల బాగా శిథిలమైపోయింది. పెంకులతో నిర్మించిన భవనం కావడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. గత 50 సంవత్సరాల్లో సత్యవేడు మండల కేంద్రంలో అనేక నూతన భవనాలను ప్రభుత్వం నిర్మిస్తోంది. అనేక శాఖల స్వరూపాలు మారాయి. అనేక శాఖలకు సొంత స్థలాలను ప్రభుత్వం కేటాయించింది. కానీ ఈ బీసీ బాలుర వసతి గృహాన్ని మరిచిపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ వసతి గృహానికి కనీసం బోర్డు కూడా లేకపోవడం ఎంత నిర్లక్ష్యమో కంటికి కట్టినట్లుగా తెలుస్తుంది. దాదాపు 70 మంది విద్యార్థులు ఉన్న ఈ వసతి గృహంలో రెండు మరుగుదొడ్లు ఉండడం, ఆరుబయటే స్నానం చేయాల్సి రావడం చూస్తుంటే అనుదినం విద్యార్థులు పడుతున్న నరక యాతన ఎలాంటిదో ఇట్టే అర్థమవుతుంది. చిన్నచిన్న గదులలో సంఖ్యకు మించి విద్యార్థులు నలిగిపోతున్న వైనం చూస్తుంటే హృదయాన్ని కలిచేస్తుంది. కొన్ని గదులకు కనీసం తలుపులు లేకపోవడం మారుతున్న శీతోష్ణ పరిస్థితులకు పిల్లలు ఎలా తట్టుకుంటున్నారో ఆలోచిస్తే హృదయం తరుక్కుపోతుంది. ఓ పక్క అద్దె భవనం, మరోపక్క ఇన్‌ఛార్జి హాస్టల్ వార్డెన్, ఒకటి అర ఇతర సిబ్బందితో అరా కొరగా దుర్భర స్థితిలో బిసి బాలుర వసతి గృహం చూస్తుంటే ఈనాటి జైలు ఖైదీలకు కల్పించిన వసతులే ఎంతో మెరుగ నిపిస్తోంది. తల్లిదండ్రులు మాత్రం నాయకులకు చేతులు జోడించి తమ పిల్లల గోడు చూడాలని బిసిలను నిర్లక్ష్యం చేయడం అది విద్య వంటి ప్రధానమైన ప్రదేశాల్లో నిర్లక్ష్యం చూపడం తగదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సొంత స్థలం కేటాయించి నూతన భవనం త్వరలో నిర్మించి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వివిధ పంటల పరిశీలన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మండలంలో పంటల సాగును జిల్లా సంయుక్త సంచాలకులు డి.ప్రసాదరావు, జిల్లా ఏటీఎం ఐపి. పిడి సతీష్ పుత్తూరు మండలంలోని.రామ సముద్రం గ్రామంలోని రైతు సేవా కేంద్రం అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఖరీఫ్ 2024 పంటల సాగు వివరాలు, ఈ పంట విధానాన్ని పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ పంట ఉపయోగాలు రైతులకు వివరించారు. డ్రిప్ ప్రాధాన్యతను రైతులకు తెలిపారు. రైతు సేవాకేంద్రం సిబ్బందికి ఈ పంట నమోదులో డ్రిప్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ రమేష్, పుత్తూరు మండల వ్యవసాయ అధికారి ఎస్ కోదండయ్య , రామదాసు, రైతుసేవా కేంద్రం సిబ్బంది లోకేష్, రైతులు పాల్గొన్నారు.


పంటల సాగును పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

పంచాయతీ అభివృద్ధికి కృషి

సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివయ్య

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: ఏర్పేడు గ్రామ పంచాయతీ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. గ్రామపంచాయతీలోని ఏర్పేడు – శ్రీకాళహస్తి మార్గంలో రోడ్ల పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు జెసిబి సాయంతో తొలగించారు. పంచాయతీ ప్రజలు చెత్తను, వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేసి అపరిశుభ్ర వాతావరణం సృష్టించ వద్దని పిలుపు నిచ్చారు. ఎవరైనా కోళ్ల వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు రోడ్ల పక్కన పడేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



రోడ్డు పక్కనే వ్యర్థాలను తొలగిస్తున్న దృశ్యం

శ్వేతపత్రం విడుదల చేయాలి : టిఎన్ఎస్ఎఫ్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 2023వ సంవత్సరం డిసెంబరులో యుజిసి ఆధ్వర్యంలోని నాక్ కమిటీ సందర్శించిందని, ఈ సందర్భంగా యూనివర్సిటీలో నాక్ కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో పలు విభాగాలకు అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేసిందని వాటిపై పూర్తి స్థాయిలో శ్వేత పత్రం విడుదల చేయాలని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి మైలారీ అశోక్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి నాక్ కమిటీ ఎ ప్లస్ నుంచి ఏ గ్రేడ్ కు తగ్గించి ఇవ్వడం పట్ల అప్పట్లో పలు విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయని, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తామూ నిరసన చేపట్టామన్నారు. అప్పటి విసి ఆచార్య రాజారెడ్డి నిరంకుశ ధోరణి పరిపాలనలో విద్యార్థి సంఘాల నిరసనను అణచివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాక్ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొత్తం వివిధ కళాశాలలకు ఎంత నిధులను కేటాయించారు? కమిటీ ఆధ్వర్యంలోని ఎంత మంది అధికారులను నియమించు కున్నారు? వాటికి అయిన ఖర్చు, ప్రత్యేకంగా ఆహారం కోసం ఏర్పాటు చేసిన ఖర్చు, ఏ హోటల్‌కి టెండర్ వేసి అప్పగించారు? వంటి వివరాలతో పూర్తి స్థాయిలో శ్వేత పత్రం విడుదల చేయాలని అధికారులకు విన్నవించారు. నాక్ కమిటీలో ఎంత మంది వర్సిటీ అధికారులను నియమించుకున్నారు? ఎంత మంది బయట వారిని నియమించుకున్నారు? వంటి వివరాలు తేల్చాలని కోరారు. వర్సిటీలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా ఖర్చులను వృథా చేశారన్నారు. రూసా నిధులను పూర్తి స్థాయిలో నాక్ కమిటీ అభివృద్ధి పనులకు ఖర్చు చేయడం దారుమని, వర్సిటీలో రాజారెడ్డి అడ్డగోలు పాలనకు ఇది తార్కాణమన్నారు. అప్పటి నాక్ డైరెక్టర్ అవినీతి, అక్రమాలపై సైతం పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని, ఆయన సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఉన్న కాలంలో సైన్స్ కళాశాలలోనూ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిం చారు. నాక్ కమిటీ ఇచ్చిన గ్రేడు ప్రకారం వర్సిటీ బోధనా రంగంలోనూ, పరిశోధన రంగంలోనూ అట్టడుగు స్థాయికి పడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి పాలనలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో పరిపాలన పూర్తి స్థాయిలో వెనుక బడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూసా నిధులను అడ్డ గోలుగా నాక్‌కు ఉపయోగించడం దారుణమన్నారు. వెంటనే నాక్ కమిటీ డైరెక్టర్‌పై కమిటీ వేసి అందులో అవినీతి, అక్రమాలను బయటికి తీసి కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. లేని పక్షంలో రాష్ట్ర స్థాయిలో ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చ రించారు.


టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మైలారీ అశోక్

యువత సత్ప్రవర్తన కలిగి ఉండాలి: ఎస్ఐ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

ప్రజాశక్తి-సోమల: కళాశాలలో చదివే విద్యార్థులు, సమాజంలోని యువతి, యువకులు సత్ప్రవర్తన కలిగి చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థితికి చేరితేనే సమాజం ఆరోగ్యకరంగా, అభివృద్ధి పరంగా ముందుకు పోతుందని సోమల ఎస్ఐ శివశంకర్ అన్నారు. శుక్రవారం సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలు డ్రగ్స్ ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అలాంటివారు సమాజంలో గర్వంగా తలెత్తుకు తిరుగలేక ఆత్మహత్యలకు పాల్పడుతూ తమ జీవితాన్ని అర్ధాంతంగా ముగిస్తున్నారని చెప్పారు. తల్లిదండ్రులకు శోకాన్ని మిగిలిస్తున్నారని అలాకాకుండా చదువు పైనే దృష్టి సారించి తల్లిదండ్రులు కంటున్న కలలను నిజం చేసేందుకు విద్యార్థులు సత్ప్రవర్తనతో ఎదగాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గౌతమ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పూతలపట్టుకు క్రీడల్లో ద్వితీయ స్థానం



అవార్డులు అందిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు

ప్రజాశక్తి-పూతలపట్టు: గత రెండేళ్లుగా వివిధ స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన పలు పాఠశాలలను జిల్లా స్థాయిలో గుర్తించారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం డిఎస్ఏ స్టేడియంలో ప్రతిభ అవార్డులను అందజేశారు. ఇందులో పూతలపట్టు జడ్పీ ఉన్నత పాఠశాల రెండవ స్థానంలో నిలవడం గమనార్హం. ఇందులో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు చేతుల మీదుగా పాఠశాల పిడి కృష్ణయ్య, పిఈటి ఢిల్లీ రాణి జ్ఞాపికలను అందుకున్నారు. జిల్లా స్థాయిలో పాఠశాల విశిష్టతను తెలియజేయడానికి కారకులైన వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాల అధ్యాపక సిబ్బంది అభినందించారు.

పాఠశాల స్థలదాత పేరుతో బోర్డు ఏర్పాటు



పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన బోర్డు

ప్రజాశక్తి-పూతలపట్టు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సంబంధించి సుమారు రెండు ఎకరాల క్రీడా మైదానాన్ని గత 50 సంవత్సరాల క్రితం దాత అన్నపూర్ణమ్మ ఉచితంగా పాఠశాలకు రాసిచ్చారు. కోట్లు విలువచేసే ఖరీదైన స్థలాన్ని పాఠశాలకు రాసిచ్చిన దాత అన్నపూర్ణమ్మ పేరు ఎక్కడా కనిపించకపోవడంతో లక్ష్మణ మూర్తి రెడ్డి స్పందించి సుమారు రూ.20వేలు తన సొంత నిధులను ఖర్చు చేసి దాత పేరు కనిపించే విధంగా శుక్రవారం పాఠశాల ముందు పెద్ద ఎత్తున బోర్డు ఏర్పాటు చేశారు.

మోటారు ఏర్పాటు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఆవులపల్లి పంచాయతీ ఎగువ హరిజనవాడలో పాత బోరు మోటారు తొలగించి నూతన బోరు మోటారును శుక్రవారం ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి మణికుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు తాగునీటి సరఫరా చేసేందుకు పాత మోటారు అప్పుడప్పుడు మరమ్మతులకు గురవుతూ ఉండడంతో నూతన బోరు మోటారు కేబుల్ ఏర్పాటు చేసి సరఫరాకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు.

అటవీ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి: చిత్తూరు ఎంపి



మొక్కలు నాటుతున్న ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: భూమిపై ప్రతి జీవి ప్రత్యక్షంగా లేక పరోక్షంగా వృక్ష సంపదపై ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని, అడవులను సంరక్షించుకోవాలని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు అన్నారు. వన మహోత్సవం సందర్భంగా శుక్రవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో చిత్తూరు రిజర్వ్ ఫారెస్ట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపి ముఖ్య అథితిగా విచ్చేచి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ విద్యార్థులు అటవీ పరిరక్షణ ప్రాముఖ్యతను తెలుసుకోవాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వృక్ష సంపద కూడా పెరగాలని తెలిపారు. వృక్ష సంపదను పెంపొందించుకోవడం ద్వారా వాతావరణాన్ని కాపాడుకోవచ్చునని, చిన్న క్రిమి నుండి మానవ జాతి వరకు అందరూ వృక్ష సంపద పై ఆధారపడి ఉన్నారన్నారు. కార్యక్రమానికి నగర మేయర్ అముద, సోషల్ ఫారెస్ట్ డిఎఫ్ఓ సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సోమల: మిషన్ హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 15పంచాయతీలలో ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీ ఉన్నత పాఠశాల పెద్ద ఉప్పరపల్లిలో అటవీ సిబ్బంది,



సోమలలో

విద్యార్థులచే మొక్కలు నాటి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీవో దినకర్ బాబు, సీసీ గంగోజి, ఉపాధి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

కార్వేటినగరం: దేశీయ మొక్కల పచ్చదనంతో నియోజకవర్గం కళకళలాడాలని నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జ్ డాక్టర్ పొన్న యుగంధర్ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుప్పానిగుంట సమీపంలో నగరవనం పద్ద అటవీశాఖ అధికారి వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి కరణసింగ్, ఎఫ్ఎస్ రవిరావు బీట్ అధికారులు గంగులయ్య, దొరస్వామి. వినోదకుమార్, అరుణ, రెహన్, నాయకులు చెంగల్ రాయులు యాదవ్, రవియాదవ్, సందని పలువురు పాల్గొన్నారు.

గంగవరం: మదర్ థెరిసా విద్యా సంస్థలలో ఇంజనీరింగ్ చదువుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుక్రవారం రహదారి ఇరువైపులా మొక్కలు నాటే



గంగవరంలో



కార్వేటినగరంలో

కార్యక్రమాన్ని చేపట్టి నట్టు కరస్పాండెంట్ రవీంద్రబాబు తెలిపారు. కీలపట్ల పంచాయతీలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

బంగారుపాళ్యం: ప్రతి ఒక్కరూ చెట్టు నాటకం వలన ఊరు ఒక వనంగా తయారవుతుందని డ్వామా పీడీ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద చెట్లు నాటే కార్యక్రమం ఏపీవో కిరణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పీడీ రాజశేఖర్ మాట్లాడుతూ మనిషి మనుగడ సాధించాలంటే ఆక్సిజన్ అవసరం, ఆక్సిజన్ చెట్ల వల్ల లభిస్తుందని ప్రతి ఒక్కరు చెట్టు నాటి గ్రామాలను వనంగా తయారు చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉమాదేవి, ఏపిడి రవి, ఎంపీడీవో శివ శంకర్, జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్‌రాజా పంచాయతీ కార్యదర్శి అవంతి, ఉప సర్పంచ్ కామరాజు, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, నాయకులు జనార్ధన్ గౌడ్, రాధాకృష్ణ, సూరి నాయుడు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



బంగారుపాళ్యంలో

వాహనం ఇలా.. చెత్త సేకరణ ఎలా..?

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని గ్రామ పంచాయతీలలో ప్రజలు పడేసిన చెత్త సేకరించి సంపద ఉత్పత్తి కేంద్రాలకు తరలించేందుకు గత ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి ఈ ఆటోలు అందించింది పొడి, తడి చెత్త వేరువేరుగా వేసేందుకు ఆటోలో విభాగాలు ఏర్పాటు చేశారు. కొద్ది రోజులు చెత్త సేకరణ జరిగిన తరువాత కొద్ది రోజులకే మరమ్మతులకు గురై మూలనపడ్డాయి. దీంతో రూ.లక్షలు వెచ్చించిన ఆటోలు శిథిలావస్థకు చేరింది అధికారులు స్పందించి బాగు చేస్తే లక్ష్యం నెరవేవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



కొత్త వెంకటాపురం వద్దనున్న చెత్త సేకరణ ఆటో

ఉత్తమ సేవకు గౌరవ డాక్టరేట్ మరింత స్ఫూర్తి

- డాక్టర్ భాస్కర్ నాయుడు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సామాజిక సేవతో పాటు మంచి ఉత్తమ విద్యను అందిస్తున్న చిత్తూరు హర్వాడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ నాయుడు గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. బెంగళూరుకు భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఆఫ్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ గౌరవ డాక్టరేట్‌ను ఈనెల 18వ తేదీన హార్వర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ నాయుడుకు ప్రధానం చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం చిత్తూరు హార్వర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ బెంగళూరు భారత్ యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కమాండర్ ఇన్ చీఫ్ ఆర్మీ కల్నల్ కౌశిక్ విశాల్, యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ ఎంఎం హమీద్, డీన్ టిఎన్ స్వామినాథన్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్‌ను



అందుకున్నట్లు చెప్పారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా వారికి తాను విద్యార్థులకు ఫీజులో రాయితీ, ఉచిత విద్యతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నానని పేర్కొన్నారు. అదే విధంగా మెడికల్ క్యాంపుల ద్వారా పేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నానని చెప్పారు. అదే విధంగా ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులకు తమ పాఠశాలలో కాకుండా ఉన్నత చదువులకు సైతం ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఇలా తాను చేసిన సేవలను భారత్ వర్చువల్ యూనివర్సిటీ గుర్తించి తనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇకపై తన సామాజిక కార్యక్రమాల్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయుడు కుటుంబ సభ్యులు, స్నేహితులు, పలువురు ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదు

- ప్రధానోపాధ్యాయులు హేమాద్రి నాయుడు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని ప్రధానోపాధ్యాయులు హేమాద్రి నాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని పుల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రమేష్ పిళ్ళై ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ ఉద్యోగంలో చేరినప్పుడే నిర్ణయిస్తారని ఉద్యోగంలో నడవడికల ద్వారా ఉత్తమ గురువుగా తయారవుతారని వారి సేవలను విద్యార్థులు గుర్తించి వారికి కీర్తి ప్రతిష్టలు చేకూర్చాలని అన్నారు. ఆయనకు దుశ్శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-సోమల: సామాజిక పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎంపీడీవో నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 7321 మందికి పంపిణీ చేయనున్నట్టు వివరించారు.

నేడు కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-రామకుప్పం: రామకుప్పంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శనివారం కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు ఆనంద్‌రెడ్డి, కార్యదర్శి నర్సింహులు తెలిపారు. శుక్రవారం ఆయన రామకుప్పంలో మాట్లాడుతూ శనివారం 10గంటలకు మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాల ఆవరణలో శిబిరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. టిడిపి యువత ఈ కార్యక్రమంలో పాల్గొని వాలంటీర్లుగా సేవలందించాలని కోరారు. మండలంలోని కంటి రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యువత చేస్తున్న చిలిపి పనులతో నిరుపేద కుటుంబాలు చిందరవందరగా మారుతున్నాయి. కూలి నాలి చేసుకుని జీవనం సాగిస్తున్న కుటుంబాలు ఆన్లైన్లో తమ పిల్లలు చేసినప్పులను కట్టలేక కుమిలిపోతున్నారు. పిల్లలపై ఒత్తిడి చేస్తే ఏమవుతారో నన్న భయంతో మరోచోట అప్పులు చేసి చెల్లిస్తున్నారు. దీంతో ఆ పిల్లలు విషయాన్ని గమనించి ఊరుకుంటారా అంటే.. అదీ లేదు. తిరిగి విలాసాల కోసం అప్పులు చేయడం తల్లిదండ్రులు బాకీలను చెల్లించడం.. ఇలా కొన్ని కుటుంబాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. -ప్రజాశక్తి-పూతలపట్టు

దారుణాలు



- అప్పుల యాప్‌ల ఉచ్చులో యువత
- కుటుంబాలకు తెస్తున్న చిక్కులు
- అవసరాలకు కొందరు.. బెట్టింగులకు మరికొందరు

అప్రమత్తంగా ఉండాలి..



యువకులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా అప్రమత్తంగా ఉండాలి. యాప్ ఉచ్చులో చిక్కుకోకుండా జాగ్రత్తగా ఉండడం చాలా మంచిది. రుణ యాపుల జోలికి వెళ్లి యువత అప్పులు పాలు కావద్దు. ఉద్యోగులు సైతం ప్రభుత్వం అనుమతి ఇచ్చిన బ్యాంకులు ఎస్బిఐ, ఇతర ప్రభుత్వ బ్యాంకుల్లో రుణాలు తీసుకోవడం ఉత్తమం. యాపుల ఉచ్చులో పడి నలిగిపోతున్న యువతకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపుతున్నాం.

- కృష్ణమోహన్, పూతలపట్టు సీఐ

క్రికెట్ పందాలకు అలవాటు పడి పూతల పట్టుకు చెందిన నిఖిల్ ఆన్లైన్ యాప్ ద్వారా రూ.50 వేలు అప్పు తీసుకున్నాడు. ప్రాసెసింగ్ రుసుము, జిఎస్టి ఇతరత్రా మినహా రూ.40 వేలు అతని ఖాతాలో పడింది. వడ్డీతో కలిపి నెలకు రూ.15 చొప్పున 16నెలలు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నాడు. నగదు కట్టినా చెల్లించాలని తీవ్రస్థాయిలో ఒత్తిడి రావడంతో.. ఒత్తిడి తట్టుకోలేక మద్యానికి బానిసైయ్యాడు. కుమారుని పరిస్థితి గమనించిన తల్లిదండ్రులు తన స్నేహితుల ద్వారా విషయాన్ని గుర్తించి అక్షరాల లక్ష రూపాయలు అప్పుచేసి ఒక్కసారిగా బకాయిలను తీర్చాడు. అప్పు తీరడంతో విలాసాలకు బానిసైన ఆ యువకుడు తిరిగి ఆన్లైన్లో అప్పు చేశాడు. తిరిగి అదే ఒత్తిడి పునరావృతం కావడంతో మరోమారు కూలి పని చేసుకునే తండ్రి కుమారుడు చేసినప్పును తీర్చడానికి ఇంటిని తాకట్టు పెట్టాల్సి వచ్చింది.

అప్పుల ఊబిలో యువత

పై విధంగా అనేకమంది యువత ఆన్లైన్లో అప్పులు చేసి కుటుంబాలను కోలుకోలేని దెబ్బతీస్తున్నారు. ఆన్లైన్లో అప్పులు చేయడం వారు విధించిన షరతులతో అధిక మొత్తంలో రుణాలను చెల్లించలేక కుటుంబాలకు భారమవుతున్నారు. ఒక్క పూతలపట్టు మండలంలోనే వందల సంఖ్యలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కుటుంబాలకు తమ పరిస్థితిని చెప్పుకోలేని యువత అడ్డదారుల్లో డబ్బులు సంపాదించడానికి ప్రయత్నిస్తున్నారు. కొందరైతే ఏకంగా పోలీసులను ఆశ్రయిస్తున్నారు. పోలీసులు వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపుతున్నారు.

ఫోన్, పాన్ నెంబర్లు ఉంటే చాలు..

యాప్ ఓపెన్ చేసి ఫోన్ పాన్ నెంబరు ఎంటర్ చేస్తే చాలు రుణం తీసుకునేందుకు అర్హతతో పాటు ఒక నిమిషంలో యాప్ నిర్వాహకులు సమాచారం ఇస్తున్నారు. అర్హత ఉంటే రుణం తీసుకునే వరకు నిత్యం పదుల సార్లు కాల్ చేసి వేధిస్తున్నారు. బిటెక్, డిగ్రీ చదువుతున్న యువత క్రికెట్ బెట్టింగ్లకు అలవాటు పడి డబ్బులు కట్టాల్సి వచ్చిన సమయంలో యాప్‌లను ఆశ్రయిస్తున్నారు. డబ్బులు కట్టకపోతే స్నేహితులు, బంధువుల నెంబర్లకు ఫోన్ చేసి వేధింపులకు గురి చేస్తున్నడంతో యువత తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు.

తేలిగ్గా దొరుకుతోంది..

జిల్లాలోని యువత అప్పుల ఊబిలో కూరుకుపోతుంది. సాఫ్ట్వేర్ నుంచి చిరు ఉద్యోగుల వరకు ఆన్లైన్ యాప్‌ల బారినపడి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఫేస్బుక్ వాట్సాప్‌లలో అతి తక్కువ వడ్డీకే ఎలాంటి హామీ లేకుండా రుణాలు ఇస్తామని ప్రకటనలు గుప్పిస్తున్నాడంతో వాటికి ఆకర్షితులవుతున్నారు. అవసరమైన వారు తేలికగా రుణం దొరుకుతుందన కారణంతో యాప్లను ఆశ్రయిస్తున్నారు. ఆ తరువాత నుంచి నిర్వాహకులు రోజువారి వడ్డీలు విధిస్తూ కట్టకుంటే బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటనలు నిత్యం వెలుగుచూస్తున్నాయి.

తక్కువ వేతనం వారు..

జిల్లాలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది యువత హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, చెన్నై, తదితర ప్రాంతాల్లో సాఫ్ట్వేర్, మెడికల్ సంబంధిత కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. వీరిలో తక్కువ వేతనం పొందుతూ వ్యసనాలకు బానిసైన వారు ఖర్చులకోసం యాప్లను ఆచరిస్తున్నట్లు జిల్లా పోలీసులు గుర్తించారు.

దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యల్లో భాగంగా దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. జనావాసాల మధ్య దోమల నియంత్రణకు ఫాగింగ్, స్ప్రేయింగ్, ఆయిల్ బాల్స్ వేయడం వంటి పనులు జరుగుతున్నాయి. మనుషులు వెళ్లలేని నీటి కుంటలు, కాలువలు, నీటి నిల్వ ప్రాంతాల్లో డ్రోన్ సాయంతో దోమల మందు పిచికారి చేస్తున్నారు. నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఆదేశాలతో ప్రజారోగ్య విభాగం అధికారులు నగరంలో విస్తృతంగా దోమల నియంత్రణ చర్యలు చేపడుతున్నారు. శుక్రవారం 34వ వార్డు పరిధిలోని నీవానది ప్రాంతంలో, 5వ వార్డు కామేశ్వర్ నగర్ ప్రాంతాల్లో మనుషులు వెళ్ళలేని నీటి కుంటలపై, కాలువలపై దోమల నియంత్రణకు వెక్టోబాక్ బయోలాజికల్ ఇన్సెక్టిసైడ్ మందును పిచికారి చేశారు. ఈ మందు నిల్వ నీటిలోని లార్వాలను నాశనం చేస్తుంది. తద్వారా దోమల వృద్ధి తగ్గుతుంది. నగరంలో అన్ని వార్డుల పరిధిలో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా డ్రోన్ సాయంతో నిల్వ నీటి ప్రాంతాల్లో దోమల వృద్ధి నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నారు. కార్యక్రమంలో ఎంహెచ్‌వో డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, ఇన్‌ఛార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్లు అమర్నాథ్ రెడ్డి, నరసింహ, మలేరియా అసిస్టెంట్ మురళి, వార్డు కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

బొమ్మనపల్లిలో నీటి కష్టాలు

ప్రజాశక్తి-గంగవరం: మండలం లోని గుండిగల్లు పంచాయతీ బొమ్మలపల్లి గ్రామంలో గత కొన్ని నెలలుగా తాగునీటి సమస్య అధికంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. కనీస అవసరాలకు కూడా నీటి కోసం ఇబ్బంది పడాల్సివస్తోందని ఆ గ్రామస్తులు చెబుతున్నారు. పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజన తినడానికి తాగునీటి కోసం గ్రామాలలోని ఇళ్ల దగ్గరకు వెళ్లి అడగాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఈ సమస్యపై స్థానిక ఎంపీడీవోకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. త్వరలో నూతన బోరు మంజూరు చేసి సమస్య పరిష్కరిస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు అన్నారు.



మండల సమాఖ్య నూతన అధ్యక్షురాలుగా భార్గవి

ప్రజాశక్తి-సోమల: మండల మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలుగా భార్గవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సోమల ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశపు మందిరంలో మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని 41 గ్రామ సంఘాల నుంచి ఓబీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శివ మాట్లాడుతూ గతంలో మండల సమైక్య అన్ని రంగాలలో ముందుండి జిల్లాలో మంచి స్థాయిలో ఉండేదని అలాంటిది ఇటీవల కాలంలో జరుగుతున్న కొన్ని పరిణామాల వల్ల అధమ స్థాయికి పడిపోయిందని కావున సంఘమిత్రలు సంఘ సభ్యులు సమైక్యంగా కృషిచేసి జిల్లాలో టాప్ స్థాయికి చేరే విధంగా కృషి చేయాలని కోరారు. ఎంపీడీవో నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకం ద్వారా ప్రతి చేతివృత్తి దారులు దరఖాస్తు చేసుకొని రుణాలు పొంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉత్తమ వివోలకు తమ పనితీరును బట్టి బహుమతులు అందజేస్తామని ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా ఎదిగేందుకు విరివిగా రుణాలు పొంది సకాలంలో బ్యాంకులకు రుణాలు చెల్లించి అభివృద్ధి చెందాలని మండల స్థాయి కూటమి నేతలు పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యదర్శిగా కావ్య, కోశాధికారిగా మణి కుమారి ఎంపిక అయ్యారు. కార్యక్రమంలో ఏపీవో దినకర్ బాబు, సీసీ గంగోజి, నరసింహులు, నేతలు మదన్మోహన్, నాగభూషణం, శ్రీనివాసులు నాయుడు, ఉమాపతి నాయుడు, రమేష్ నాయుడు, సంఘమిత్రలు, మహిళలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం శివ

వంతెన నిర్మించరూ..



అరగొండకు వెళ్లే మార్గంలోని వంతెన

ప్రజాశక్తి-తవణంపల్లి: మండలంలోని అరగొండ – గాజులపల్లికి మధ్యలో వాగుపై ఉన్న బ్రిడ్జి ఐదేళ్ల కిందట కూలిపోయింది. అప్పట్లో రెండు నెలల పాటు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అప్పటి అధికారులు తత్కాలికంగా పైపులు ఏర్పాటు చేసి మరమ్మతులు చేపట్టారు. దీంతో వాగు ప్రవహించిన ప్రతీ సారీ తత్కాలికంగా ఏర్పాటు చేసిన వంతెన కుంగిపోయి ప్రజలకు ఇబ్బందిగా మారుతోంది. ఇక్కనైనా పాలకులు, అధికారులు శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

వైభవంగా వేణుగోపాల స్వామి పవిత్రోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాస్వామి ఆలయంలో శుక్రవారం పవిత్రోత్సవేడుకలను టీటీడీ అధికారులు వైభవంగా నిర్వహించారు. వేకుజామున స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి నిత్యకైంకార్యలను నిర్వహించారు. పవిత్రోత్సవాలు సందర్భంగా టీటీడీ వేదపండితుడు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక హోమాలు చేపట్టారు. అనంతరం రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వారికి పాలు, తేనె, పెరుగు, పసుపు, చందనం, నారికేళి జలాలు వంటి సుగంధ ద్రవ్యాలతో అర్చకులు వేద మంత్రాల నడుమ మేళాతాలతో అంగరంగ వైభవంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం ఏర్పాటు చేశారు. మద్యాహ్నం పవిత్ర సమర్పణ అత్యంత రమణీయంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అగ్నిహోమం, ప్రతిష్ట నవకలశ స్థాపన, పవిత్ర ప్రతిష్టహోమం వంటి కార్యక్రమాలను చేపట్టారు. అలాగే ఉత్సవ మూర్తులను పట్టువస్త్ర సుగందభరిత పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

- పురవీధులలో ఊరేగిన వేణుగోపాలుడు..

కార్వేటినగరం శ్రీవేణు గోపాలస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా జరుగుతున్న వార్షిక శుక్రవారం ఉభయనాంచారులతో పాటు శ్రీవేణుగోపాలుడుని ప్రత్యేక వాహనంపై ప్రతిష్టించి నగర వీధుల్లో చెక్కభజనలు.



కోలాటాలు, మేళతాళాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. కార్యక్రమంలో ఏఈవో పార్థసారధి, సూపరెంటెండెంట్ సోమశేఖర్, అలయ అధికారి సురేష్‌కుమార్, షరాబ్ రమేష్బాబు, ఆలయ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి క్రీడాకారులకు కలెక్టర్ అభినందనలు



క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జాతీయ స్థాయి క్రీడల్లో రాణించిన క్రీడాకారులను కలెక్టర్ సుమిత్‌కుమార్ అభినందించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో వారికి కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, జిల్లా స్పోర్ట్స్ అధికారి బాలాజీ క్రీడాకారులు పాల్గొన్నారు.

నేటి నుంచి పింఛన్ పంపిణీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఎన్‌టీఆర్ భరోసా ద్వారా ప్రభుత్వం అందించే సెప్టెంబర్ నెల పింఛన్లను ఈ నెల 31న పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయ సిబ్బంది ద్వారా జిల్లాలో 2,70,543 మంది లబ్ధిదారులకు సుమారు రూ.114.12 కోట్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పింఛన్ పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉదయం 6గం.ల నుంచి పంపిణీ ప్రారంభించాలని అధికారులకు ఆదేశించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

'నైపుణ్యాన్ని పెంపొందించుకోండి..'



ఫ్రెషర్స్‌డే వేడుకల్లో ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పోటీ ప్రపంచంలో విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని, నైపుణ్యాన్ని పెంపొందించుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచించారు. చిత్తూరులోని సావిత్రమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపి జ్యోతి ప్రజ్వలన చేసి ఆ కళాశాల ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్‌ను ప్రారంభించారు. అంతకు ముందు కళాశాలకు చేరుకున్న ఎంపీకి కళాశాల ఫౌడర్ ఎన్‌పియస్ వెంకటేశ్వర చౌదరితో కలిసి ఆ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపి వారితో కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న విద్యాబోధనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రసాదరావుకి కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్ కళాశాల అభివృద్ధిని ఎంపీకి తెలిపారు. అలాగే బుందేల్ ఖండ్ తరహాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వృద్ధి చేసేందుకు చొరవ చూపాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థినులకు సంబంధించి బీసీ హాస్టల్‌ను కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చిత్తూరు కేంద్రంగా సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి, చిత్తూరు పార్లమెంటును విద్యా హబ్‌గా తీర్చిదిద్దాలని, విద్యార్థుల ఉన్నతికి బాటలు వేయాలని విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపి దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. సీఎం కూడా తన విన్నపాన్ని ఆలకించి యూనివర్సిటీ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.

ఏనుగుల దాడులు, కదలికలు తెలుసుకొనేలా..

'గజ ప్రజ' మొబైల్ యాప్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలోని పడమటి మండలాల్లో ఏనుగుల దాడుల్లో పంట, ప్రాణ నష్టం ఏటా చోటు చేసుకుంటోంది. ఏనుగుల దాడుల తరువాత అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి సంఘటనా స్థలానికి చేరుకోవడానికి సమయం పడుతోంది. ఏనుగుల కదలికలు తెలుసుకోవడం అటవీశాఖ అధికారులకు కష్టంగా మారుతోంది. అటవీ ప్రాంతాల నుంచి ఏనుగులు పంట పొలాలపై ఎప్పుడు దాడులు చేస్తాయోనని అటవీ ప్రాంత సమీపంలోని రైతులు కంటి మీద కునుకులేకుండా కాపలాకాయాల్సి వస్తోంది.

జిల్లాలో ఏనుగుల దాడులు పరిపాటిగా మారడంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు ఉమ్మడిగా ఏనుగుల దాడులను కట్టడి చేసేందుకు ఇటీవల బెంగుళూరులో నిర్వహించిన సమావేశంలో పరస్పర సహకారంతో ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏనుగుల కదలికలు ఎప్పటికప్పుడు తెలుసుకొనేలా ప్రయోగాత్మకంగా గజ ప్రజ మొబైల్ యాప్‌ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులు వారం రోజుల్లోనే నష్టపరిహారం పొందవచ్చు. ఏనుగుల దాడిలో రైతు ఒక ఎకరం పంట నష్టపోయి రైతు 10 నుంచి 15రోజుల పాటు అధికార్ల చుట్టూ తిరగాలి రెవిన్యూ, అధికారులు ధృవీకరించాల్సి ఉంటుంది. సమీపంలోని రైతులు సాక్ష్యం చెప్పాలి. అలాగే అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో



పరిశీలించి ధృవీకరించాలి. ఈ మూడు నివేదికలతో ఒక దరఖాస్తు నింపి సంబంధిత క్షేత్రస్థాయి అధికారికి అందించాలి. అక్కడి నుంచి డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయికి వెళ్లి ఆమోదం పొందిన తరువాత పరిహారం అందుతుంది. ఇలా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు నిబంధనలు అడ్డువస్తున్నాయి. పరిహారం కోసం నెలల తరబడి రైతులు ఎదురు చూడాల్సి వస్తోంది. ఖరీఫ్ సీజన్‌లో పంట నష్టపోయిన రైతులు రబీసీజన్ వరకు ఎదురు చూడాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏడు రోజుల్లో ఉపశమన చర్యలు

ఏనుగుల దాడుల్లో పంట నష్టపోతున్న రైతులకు త్వరగా పరిహారం అందించాలనే రైతుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం, అటవీశాఖ ఉన్నతాధికారులు చర్చించి వారం రోజుల్లో పరిహారం అందేలా పంటపొలాలపై ఏనుగుల దాడులు, నష్టపోయిన పంట వివరాలు, విస్తీర్ణం ఫోటోలతో సహా యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇలా అప్‌లోడ్ చేసిన వారం రోజుల్లో అటవీశాఖ, రెవిన్యూ అధికారులు ధృవీకరించి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తారు. ఏనుగుల దాడుల్లో పంట నష్టపోయిన రైతులు గజ ప్రజ మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇందు కోసం రైతులు నేరుగా తమ మొబైల్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇలా డన్‌లోడ్ చేసుకున్న యాప్‌లో పంట రకం, సాగు విస్తీర్ణం, నష్ట విస్తీర్ణం, నష్ట తీవ్రత తెలిపే చిత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి. రైతు ఒక క్లిక్ నొక్కగానే ఆ సమాచారం బిట్ అధికారి నుంచి ఎపిఎఫ్, వరకు చేరుతుంది. అలాగే ఈ యాప్ వల్ల ఏనుగుల సమగ్ర సమాచారం, వందలు, ఒంటరి ఏనుగుల కదలికలు, ట్రాప్ కెమెరాలతో చిత్రాలు, మైదానాల్లో వస్తుంటే ఆప్రాంతాల్లో రైతులను అప్రమత్తం చేసేందుకు ఉపయోగపడుతుంది.

ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నాం..

గజ ప్రజా యాప్‌ను ప్రయోగాత్మకంగా పరిశీలించడం జరుగుతోంది. ముందుగా అటవీశాఖ సిబ్బంది యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పరిశీలిస్తున్నారు. యాప్ వాడకంపై రైతులు, అటవీశాఖ సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉంది. త్వరలో జిల్లాలోని రైతులందరికీ అందుబాటులోకి తీసురానున్నాం. ఇప్పటి వరకు అంటే 2024లో ఏనుగుల దాడిలో చనిపోయిన చిత్తూరు, కుప్పం ప్రాంతానికి చెందిన ఇద్దరికి రూ.10లక్షలు నష్టపరిహారం అందించాం. అలాగే పంట నష్టపోయిన రైతులకు రూ.10లక్షలు అందించడం జరిగింది.

- సి.చైతన్య కుమార్ రెడ్డి, జిల్లా అటవీశాఖాధికారి

డిజిటల్ లెసెన్స్‌పై విద్యార్థులకు శిక్షణ



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథితులు

ప్రజాశక్తి-గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో అగస్త్య ఇంటర్‌నేషనల్ ఫౌండేషన్ డిజిటల్ లెసెన్స్, వలంటీర్ ప్రోగ్రాంపై విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కిరణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. పాఠ్యాంశాలను కృత్యాధార పద్ధతిలో అభ్యసన సాధ్యం కావడానికి పాఠ్య విషయాలను టెక్నాలజీతో అనుసంధానం చేసి డిజిటల్ లెసెన్స్ ప్రిపరేషన్‌లో కృషి చేసిందని దానిని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకొని విశ్వవిద్యాలయ దత్తత గ్రామాలలోనూ, వారి నేటివ్ గ్రామాలలోనూ ఈ జ్ఞానాన్ని అందించాలని తద్వారా సమాజ సేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ యశోద మాట్లాడుతూ దేశ అభివృద్ధి మానవ వనరుల అభివృద్ధి, విద్యపై ఆధారపడి ఉంటుందని, నాణ్యత కలిగిన విద్యను అందించటానికి ఈ కార్యక్రమం చక్కగా దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో అగస్త్య ఫౌండేషన్ సిబ్బంది ఉషా కృష్ణ, దయానంద రాథోడ్, చరణతయ్య, డాక్టర్ ఉదయ్ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు.

కాణిపాక బ్రహ్మోత్సవాల గోడ పత్రికల ఆవిష్కరణ



గోడ పత్రిక ఆవిష్కరిస్తున్న మంత్రి

ప్రజాశక్తి-ఐరాల: కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రికలు(వాల్ పోస్టర్లు), గణేష్ దీక్ష పత్రికలు విజయవాడలోని సెక్రటేరియట్లో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కార్యాలయంలో శుక్రవారం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం మంత్రికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం పలికి స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు చిత్రపటం అందించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ఆలయ ఈవో కె.వాణి, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
44వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక
ఎడివిటి ఫీచర్ - తిరుపతి
24 పేజీలు ఆగస్టు 2024





ప్రమాదాల నివారణకు... ప్రణాళికాబద్ధంగా..



'ప్రజాశక్తి'తో డిటిఓ ఆదినారాయణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తాను అనుకున్న మంచి పనులను సాధించేందుకు ప్రత్యేక ప్రణాళికలను తయారు చేసుకుని పనిచేయడం ఆయన నైజం. వ్యవసాయ కుటుంబం నుండి నేడు జిల్లా రవాణాశాఖ అధికారి వరకు ఎన్నో వ్యయప్రయాసాలను ఎదుర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ప్రణాళికాబద్ధంగా పనిచేయడంలో సక్సెస్ అయ్యారు. వృత్తిలో ఉన్నపుడే కాకుండా రిటైర్ అయిన తరువాత సైతం ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించడమే తన లక్ష్యమని 'ప్రజాశక్తి'కి చెప్పారు. 'ప్రజాశక్తి' 44వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆయన జీవిత విశేషాలను, వృత్తి అవరోధాలను వివరించారు. ఆయనే మన తిరుపతి జిల్లా రవాణాశాఖ అధికారి ఆదినారాయణ.

ఆదినారాయణ స్వస్థలం కష్ణాజిల్లా చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామం. 1963వ సంవత్సరంలో రాఘవయ్య, పెదనాంచారమ్మలకు జన్మించారు. ఆదినారాయణ చిన్ననాటి నుండి ఎంతో చురుగ్గా ఉంటూ తల్లిదండ్రులకు పొలం పనులలో సాయంగా ఉండేవారు. పాఠశాల విద్యాభ్యాసం సొంత గ్రామం మంగళాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాగుతూ 8, 9వ తరగతి విద్య తాడికొండలోని ఏపి రెసిడెన్షియల్ స్కూల్లో సాగింది. చదువు పట్ల మక్కువతో ఆదినారాయణ చిన్ననాటి నుండే అందరి మన్ననలు అందుకున్నారు. కళాశాల విద్యను కాకినాడలో, గుంటూరులోని జేసి కాలేజ్ ఆఫ్ లా లో బిఏ, బిఎల్, గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎంబిఏను దూరవిద్య ద్వారా పూర్తి చేశారు. హైదరాబాద్లోని పొట్టి శ్రీరాములు యూనివర్శిటీలో తెలుగు ఎంఏటిఎం, డిఎఫ్ డబ్ల్యూ, ఆంధ్రా యూనివర్శిటీలో ఎంఏ ఫిలాసఫీ, అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో ఎంఎస్ఈ సైకాలజీ వంటి కోర్సులను ఆదినారాయణ పూర్తి చేశారు. కొన్ని కోర్సులను తాను ప్రభుత్వ రవాణాశాఖ విధుల్లో 1994, మార్చి 17న చేరిన తరువాత విధులను నిర్వర్తిస్తూనే చేశారు.

మొదటగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్గా గుంటూరులో బాధ్యతలను చేపట్టారు రవాణాశాఖ విభాగంలో చేరిన నాలుగేళ్ళకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్గా ఉద్యోగోన్నతి పొందారు. ప్రస్తుతం తిరుపతి జిల్లా రవాణాశాఖ అదికారిగా విధులు నిర్వహస్తున్న ఆదినారాయణకు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్గా ఉద్యోగోన్నతి లభించింది.

రోడ్డు ప్రమాదాల నివారణకు...

ఉద్యోగ ధర్మంలో అంచెలంచెలుగా నైపుణ్యాన్ని సంపాదించుకున్న ఆదినారాయణ రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్న వారిని చూసి చలించిపోయారు. రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తాను ఎక్కడికి వెళ్ళినా ఎంతో ఓపికతో అక్కడి వారికి వివరించేవారు. లైసెన్సులు జారి చేసే సమయంలో ఎవరైతే దరఖాస్తుదారుడు ఉన్నారో వారికి రోడ్డుపై వాహనాన్ని నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తనదైన శైలిలో ఉదహరించి వివరిస్తుంటారు. కాలానుగుణంగా వాహనాలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను చిన్నపాటి కరపత్రాన్ని ముద్రించి వాహనదారులకు అందిస్తున్నారు. ఇంతే కాకుండా తాను ఏ కార్యక్రమానికైనా అతిథిగా వెళితే అక్కడి వారికి రోడ్డు ప్రమాదాల నివారణ జాగ్రత్తలను తూచా తప్పకుండా చెబుతుంటారు. తాను పదవీ విరమణ పొందిన తర్వాత కూడా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రైవింగ్ స్కూల్స్, లారీ యూనియన్లు, టాక్సీ యూనియన్ల నాయకులతో రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తానని ఆదినారాయణ ప్రజాశక్తితో అన్నారు.



మంత్రి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందుకుంటూ..

నిత్య విద్యార్థిగా.....

ఆదినారాయణ చిన్ననాటి నుండి ఎంతో చురుగ్గా చదువులో రాణిస్తూ ఇప్పటికీ చదువు పట్ల తనకున్న మక్కువతో వివిద విశ్వవిద్యాయాల నుండి డిగ్రీలు పొందారు. నాగార్జున విశ్వవిద్యాలయం నుండి రోడ్ సేఫ్టీపై పీజి చేస్తున్న ఆయన త్వరలో తమ అధ్యయన పత్రాలను వర్శిటీ అధికారులకు సమర్పించి పీజి పట్టాను పొందనున్నారు.

నిత్య పరిశోధకులు...అంశాల విశ్లేషకులు..!



విక్రమ్ సింహపురి వర్సిటీ ఇన్ఛార్జి వీసీ విజయభాస్కర్రావు

ప్రజాశక్తి - క్యాంపస్

పుట్టింది వ్యవసాయ కుటుంబం.. చిన్నపుడే తండ్రి చనిపోవడంతో అమ్మ కష్టంతో అంచెలంచెలుగా ఎదిగారు.. చదువే సర్వస్వంగా భావించి అన్నల ప్రోత్సాహంతో ఎస్వీయూలో పిహెచ్డి చేశారు.. చదివిన చోటే అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్గా, ప్రొఫెసర్గా భౌతికశాస్త్రంలో అపారమైన విజ్ఞానాన్ని ఆర్జించారు.. ఇప్పటివరకు 48 మంది పరిశోధకులకు పీహెచ్డీలో విజయవంతంగా మార్గనిర్దేశం చేశారు.. తాజాగా సీనియర్ అధ్యాపకుని జాబితాలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం భౌతికశాస్త్ర విభాగానికి చెందిన ఆచార్య ఎస్.విజయభాస్కర్రావుకు నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వ విద్యాలయానికి ఇన్ఛార్జి విసీగా నియమితులయ్యారు.

'వాతావరణ మార్పులపై పరిశోధించడం, అధ్యాపకునిగా విభిన్న కోణాల్లో విశ్లేషించడం'లో రాణించారు విక్రమ్ సింహపురి వర్సిటీ ఇన్ఛార్జి వీసీ విజయభాస్కర్రావు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇన్ఛార్జి ఉపకులపతుల నియామకంలో సీనియర్ అధ్యాపకుని జాబితాలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం భౌతికశాస్త్ర విభాగానికి చెందిన ఆచార్య ఎస్.విజయభాస్కర్రావు నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వ విద్యాలయానికి ఇన్ఛార్జిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా 'ప్రజాశక్తి' ఆయనను పలకరించింది. భౌతిక శాస్త్రంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రావీణ్యం కలిగి అనేక రంగాల్లో పరిశోధనలు చేసి అనేక అవార్డులను, రివార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. అమ్మ, అన్నల ప్రోత్సాహంతో అంచెలంచెలుగా ఆయన ఎదిగిన తీరు పరిశోధక విద్యార్థులకు ఆదర్శనీయం.

కర్నూలు జిల్లా ఆత్మకూరు గ్రామం. ఎస్.కృష్ణమూర్తి, ఎస్.శకుంతలమ్మ అమ్మానాన్న. 1963లో జన్మించారు. ఇంటర్ వరకూ ఆత్మకూరులోనే విద్యాభ్యాసం సాగింది. డిగ్రీ ఉస్మానియా కాలేజ్, పీజీ ఫిజిక్స్ ఎలక్ట్రానిక్స్ స్పెషలైజేషన్తో కర్నూల్ పీజీ సెంటర్లో పూర్తి చేశారు. ఎమ్ఫిల్ను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 1988లో పూర్తి చేశారు. భౌతిక శాస్త్రంలో 1991లో ఎస్వీ యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ అవార్డును అట్మాస్ఫిరిక్ సైన్స్లో పూర్తి చేశారు. పరిశోధన పూర్తి అయిన వెంటనే 1992లో అసిస్టెంట్ ప్రొఫెసర్గా నియమితులయ్యారు. ఆ తర్వాత 2001లో అసోసియేట్ ప్రొఫెసర్గా, 2009 నుంచి ప్రొఫెసర్గా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పని చేస్తున్నారు. తన 33 ఏళ్ల అపారమైన బోధనా, పరిశోధనా అనుభవం ఆధారంగా 176 పరిశోధనా వ్యాసాలను ప్రచురించారు. జాతీయస్థాయిలోని జర్నల్స్లో మొత్తం 23 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఆయన ఆధ్వర్యంలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సదస్సులను, వర్క్ షాపులను, కాన్ఫరెన్స్ లను సమర్ధవంతంగా, విజయవంతంగా నిర్వహించారు. భౌతిక శాస్త్ర రంగంలో అకడమిక్ అసైన్మెంట్లు, వివిధ పరిశోధనల నిమిత్తం దక్షిణ కొరియా, మలేషియా, నెదర్లాండ్స్, బెల్జియం, జర్మనీ, స్వీడన్, నార్వే, డెన్మార్క్, బ్రిటన్, థాయిలాండ్, నేపాల్, అమెరికాలను సందర్శించారు. ఇప్పటివరకు ఆయన 48 మంది పరిశోధకులకు పీహెచ్డీ లో విజయవంతంగా మార్గనిర్దేశం చేశారు. శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలోని భౌతిక శాస్త్ర విభాగానికి చైర్మన్ బోర్డు ఆఫ్ స్టడీస్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా, డీఎస్ టి పర్స్ సెంటర్ కు డైరెక్టర్ గా, ఎస్వీయూలో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ గా అనేక సంవత్సరాలుగా విద్యార్థులకు పరిశోధన రంగంలో నాణ్యమైన పరిశోధనలు తీసుకొచ్చేందుకు కషి చేస్తున్నారు. యుజిసి ఎస్వీయు సెంటర్ ఎంఎస్ టి రాడార్ అప్లికేషన్స్ కు డైరెక్టర్ గా, అడ్వాన్స్ సెంటర్ ఫర్ అట్మాస్ఫిరిక్ సైన్స్ కు కోఆర్డినేటర్ గా, ఎంటెక్ స్పేస్ టెక్నాలజీ ప్రోగ్రాంకు కోఆర్డినేటర్ గా, సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ స్టడీ కి డిప్యూటీ కోఆర్డినేటర్గా పదవులకే వన్నె తెచ్చారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా 2017 జనవరిలో నిర్వహించిన 104వ ఇండియన్ సైన్స్ కాంగ్రెసులో ఆర్గనైజింగ్ సెక్రటరీగా తన సేవలను పూర్తిస్థాయిలో అందించి వర్సిటీకి నాక్ ఏ ప్లేస్ గ్రేడ్ తీసుకురావడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైంది. ఆయన నిరంతర, నిత్య పరిశోధకుడు అని చెప్పడానికి ఇప్పటివరకు అయాన పూర్తి చేసిన 10 పరిశోధన ప్రాజెక్టులను 2026.58 లక్షల రూపాయల ప్రాజెక్టులను సమర్ధవంతంగా పూర్తి చేశారు. కొలాబరేట్ ప్రాజెక్టులు రెండు మొత్తం 453.4 లక్షల రూపాయలను సమర్థవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం 4 పరిశోధన ప్రాజెక్టులు 110 కోట్ల రూపాయల ప్రాజెక్టులు పరిశోధన చేస్తూ ఉన్నారు. ఆయన బోధన, పరిశోధనలకు మెచ్చి 2009 సంవత్సరంలో బెస్ట్ టీచర్ అవార్డును ఎస్వీ యూనివర్సిటీ నుంచి గ్రహించారు. ఫెలో ఆఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ న్యూఢిల్లీకి ఎంపికయ్యారు. ఇండియన్ సైంటిఫిక్ ఎక్స్పెడిషన్ టు అంటార్కిటీకా లో పాల్గొన్నారు. ఆచార్య విజయభాస్కరరావు చేసిన పరిశోధనలకు కషి ఫలితంగా ఐఈటిఈ ఆచార్య కే. శ్రీనివాసన్ మెమోరియల్ అవార్డును 2012లో, ఆంధ్రప్రదేశ్ సైంటిస్ట్ అవార్డును 2012లో ఆయనను వరించాయి. దేశంలోనూ, రాష్ట్రంలోనూ వివిధ అకాడమీ ఆఫ్ సైన్స్ లకు, ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్ సంస్థలకు, మెటీరియాలజీ అండ్ ఓషియాగ్రఫీ సంస్థలకు, వివిధ విశ్వ విద్యాలయాలకు కౌన్సిల్ మెంబర్ గా, ఫెలో గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్పర్సన్ గా, అడ్వైజరీ కమిటీలకు సభ్యునిగా, చైర్పర్సన్ గా అన్ని విధాలుగా ఆయన ఉత్తమ సేవలు అందించారు.


కుటుంబ సభ్యులతో...



పాఠశాలల్లో తోటల పెంపకం

పచ్చని చెట్ల నీడలో విద్యా వికాసం



చెట్లను నరికితే వినాశనమే..



పాఠశాలల్లో మొక్కలు నాటుతున్న చిన్నారులు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రపంచం నేడు వేగంగా వద్ధి చెందుతున్న దశలో పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, యాంత్రీకరణ, పల్లెల నుండి పట్టణాలకు వలసలు ప్రభావం సహజ వనరులకు విఘాతం కలిగిస్తున్నాయి. గాలి, నేల నీరు, మొక్కలు జగతిలో జీవకోటికి జీవనాధారం అని మర్చిపోతున్న తరుణంలో వాతావరణంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం, కరువు పరిస్థితులు అకాల వర్షాలతో వ్యవసాయం కుంటుపడుతోంది. దీంతో విద్య, ఉపాధి కోసం గ్రామీణ యువత పట్టణాలకు వలస వెళుతుండడంతో గ్రామాల్లో వ్యవసాయం చేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. ఆధునీకరణ, నాగరికత పేరుతో అనారోగ్య ఆహార అలవాట్లు పెరుగుతున్నాయి. దీంతో అనేక జీవనశైలి వ్యాధులు ప్రబలుతూ ప్రజలను అవస్థలకు గురిచేస్తున్నాయి. వీటికి తోడు, నేటి యువతలో పర్యావరణం, ఆహారం, ఆరోగ్యం పట్ల అవగాహన లోపం స్పష్టంగా కనిపిస్తున్నది. ఇదే పరిస్థితితో ముందుకెళితే మున్ముందు అనేక ముప్పులు చవిచూడాల్సి వస్తుంది. ఇలాంటి విషమ పరిస్థితి నుండి భావితరాలను కాపాడడానికి పాఠశాలల స్థాయి నుండే పిల్లలను సన్నద్ధం చేయాలి. పర్యావరణం, ఆహారం, ఆరోగ్యానికి గల సంబంధాన్ని పిల్లలకు అర్థమయ్యేలా నేర్పించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది. పాఠశాలల్లో తోటల పెంపకాన్ని పాఠ్యాంశంగా చేయడం ద్వారా ఈ బహత్తర కార్యాన్ని నెరవేర్చవచ్చు. పాఠశాలలో తోటల పెంపకం 'సమాజానికి ఉపయోగకర పని" (యస్పిడబ్ల్యు) అనే పాఠ్యాంశంగా కొన్ని కేంద్రపాఠశాలల్లో అమలుచేస్తున్నారు. కానీ ఈ కార్యక్రమాన్ని అన్ని ఉన్నత పాఠశాలల్లో అమలుచేయాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

పాఠశాల తోటల పెంపకం చేయదగ్గ పనులు

విద్యార్థులను క్లాసుల వారీగా లేదా బందాల వారీగా విభజించడం. తరగతి గదులకు దూరంగా ఒక చోట గుంతను తీసి పాఠశాల ఆవరణను శుభ్రపరచగా వచ్చిన చెత్త, వ్యర్థ పదార్థాలను పోగుచేసి ఈ గుంతల్లో వేసి కంపోస్టు ఎరువు తయారుచేయడం. పాఠశాల ఆవరణలో పెంపకానికి అనువైన చెట్లను తయారు చేసుకొనుటకు నీటి ఆధారం ఉన్నచోట నర్సరీ ఏర్పాటు చేయడం. నర్సరీలో పెంచిన మొక్కలను పాఠశాల ఆవరణలో అనువుగా నాటడం. ఉదాహరణకు నీడనిచ్చే చెట్లు, అలంకరణ చెట్లు, కూరగాయలు, పండ్లు, పూల చెట్లు మొదలైనవి. ఈ చెట్లకు కంపోస్టు గుంతలో తయారుచేసిన ఎరువు వాడుకోవడం. చెట్లకు అవసరం మేరకు నీరు పెట్టడం, సంరక్షణ చెట్లు పెరిగే వివిధ దశల గురించి విద్యార్థులకు విశదీకరించడం ఉదాహరణకు నేల తయారీ, విత్తనం, ప్రవర్ధనం, నారు పెంపకం, నాటడం పూత, కోత మొదలైనవి. పర్యావరణ పరిరక్షణ -కాలుష్య నివారణ, ఆహారం, ఆరోగ్యంలో మొక్కల పాత్రను విద్యార్థులకు వివరించడం.

తోటల పెంపకంతో ప్రయోజనాలు



విద్యార్థులకు తోటపని చేయడం ద్వారా పనిపై గౌరవం (డిగ్నిటీ ఆఫ్ లేబర్) అలవడుతుంది. పరస్పర సహకారంతో సంఘటితంగా పనిచేయడం విద్యార్థులకు అలవాటవుతుంది. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి దేనినైనా చేయగలమనే సామర్థ్యం సమకూరుతుంది. సహనం నిశిత పరిశీలన అలవాటవుతుంది. పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యంపై అవగాహన పెరుగుతుంది. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణపై అధ్యయనానికి వీలు కలుగుతుంది. జీవశాస్త్రంలో వివిధ అంశాలను నేరుగా పరిశీలించేందుకు సహజ ప్రయోగశాలగా తోటలు ఉపయోగపడతాయి. ఆరోగ్యం, సమతులిత ఆహారం పట్ల అవగాహన పెరుగుతుంది. విద్యార్థుల్లో మొక్కల పెంపకం, పంటల సాగుపై ఆసక్తి పెరుగుతుంది. పాఠశాల ఆవరణలు కాలుష్యరహితంగా పరిశుభ్రంగా ఉండి విద్యాభివద్ధికి దోహదపడుతుంది. విద్యార్థుల సంపూర్ణ వికాసానికి ఉపయోగకరంగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లోని ఉన్నత పాఠశాలలన్నింటిలోనూ ఈ కార్యక్రమాన్ని చేపట్టవచ్చు. ఈ కార్యక్రమం అమలుకు అవసరమైన సాంకేతిక సూచనలను మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన, అటవీశాఖ అధికారుల సహాయ సహకారాలు పొందవచ్చు. క్లుప్తంగా చెప్పాలంటే పాఠశాలల్లో తోటల పెంపకం ద్వారా విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ఆహారం, ఆరోగ్యం ప్రాముఖ్యత గురించి తెలియజెప్పడంతో పాటు వారి మానసిన వికాసాన్ని పెంపొందించవచ్చు.

మెరుగు భాస్కరయ్య,
ఎడిఎ వ్యవసాయశాఖ జిల్లా వనరుల కేంద్రం, తిరుపతి

చంద్రబాబుతోనే సంక్షేమ పథకాలు

మైనార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహబూబ్ బాషా

ప్రజాశక్తి -తిరుపతి టౌన్



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం సాధ్యమవుతుందని టిడిపి మైనార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా తెలిపారు. 'ప్రజాశక్తి' 44వ వార్షికోత్సవం సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందలేదన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే అవ్వ తాతలకు పింఛన్లు వేయి రూపాయలు పెంచారన్నారు. వికలాంగులకు, వితంతువులకు అదనంగా పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు పక్కాగా అమలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రజలు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. డీఎస్సీ 16 వేల పోస్టులను గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు నాయుడు భర్తీ చేయడం వల్ల నిరుద్యోగుల సమస్య తగ్గుతుందన్నారు. దీంతోపాటు యువతి యువకులకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు చంద్రబాబు తనయుడు మంత్రి నారా లోకేష్ పెద్ద ఎత్తున ఐటీ కంపెనీలను ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి రాష్ట్రానికి తీసుకువస్తున్నారని గుర్తు చేశారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో తిరిగేందుకు త్వరలో ఈ పథకం ప్రారంభించనున్నారని చెప్పారు. రైతులకు రుణమాఫీ తో పాటు పేదలకు ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు టిడిపి ప్రభుత్వం పూనుకుందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో పేద ప్రజలు పండగ పూట పస్తులు ఉండకుండా ఉండేందుకు సంక్రాంతి కానుక తో పాటు రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకలు అమలు చేయడం వల్ల ఎంతోమంది పేదలు పండుగలు చేసుకునే అవకాశం దక్కిందన్నారు. పేద ముస్లింలు పెళ్లిళ్లు చేసుకోవడానికి, డబ్బులు లేనివారికి ప్రభుత్వం లక్ష రూపాయలు పెళ్లి కానుక ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అలాగే నిరుపేద ముస్లింల దుకాణ్ మకాన్ పథకంలో అమలు చేయనున్నారని, ఇది ఎంతోమంది ముస్లింలకు ఉపయోగపడుతుందన్నారు. తిరుపతిలో షాదీ మహల్ నిర్మించిన ఘనత టిడిపికే దక్కుతుందని చెప్పారు. ఎంతోమంది పేదలు ఈ షాది మహల్ లో పెళ్లిళ్లు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.

తిరుపతి నియోజకవర్గంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళి కష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు, ముఖ్యంగా తిరుపతిలో ముస్లింలకు రంజాన్, బక్రీద్ పండుగలకు ఎస్వీ యూనివర్సిటీ వద్ద షామియానాలు ఏర్పాటుచేసి తాగునీటి సౌకర్యం కల్పించి నమాజులు చదువుకోవడానికి సౌకర్యాలు కల్పించారని గుర్తు చేశారు. తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం తిరుపతిలో ముస్లిం మైనార్టీలు పెద్ద సంఖ్యలో ఓటు శాతం వినియోగించుకుని ఆరణి శ్రీనివాసులును అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నామన్నారు. తిరుపతిలో టిడిపి జనసేన కూటమి పార్టీ నేతల ఐక్యతతోనే సాధ్యమైందన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కషి చేస్తారని చెప్పారు. ముస్లింలకు ఏ సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని చెప్పారు.





కూటమి నేతలతో మైనార్టీ నాయకులు

రవిమనోహరాచారికి ఏఎస్‌పిగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి సిఐడి డిఎస్‌పిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రవిమనోహరాచారికి ఏఎస్‌పిగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ప్రిన్సిపాల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 మంది డిఎస్‌పిలకు ఏఎస్‌పిలుగా ఉద్యోగోన్నతి కల్పించారు. అందులో భాగంగా తిరుపతి సిఐడిలో పని చేస్తున్న రవిమనోహరాచారికి పదోన్నతి ఇస్తూ తిరుపతి లా అండ్ ఆర్డర్ ఏఎస్‌పిగా బదిలీ చేశారు. ప్రస్తుతం తిరుపతి లా అండ్ ఆర్డర్ ఏఎస్‌పిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నాగభూషణంను క్రైమ్ ఏఎస్‌పిగా బదిలీ చేశారు. ఈ మేరకు ఒకటి, రెండు రోజుల్లో ఆయన బాధ్యతులు స్వీకరించనున్నట్లు సమాచారం.

పలువురు ఎస్‌ఐలు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి, తిరుచానూరు పోలీసు స్టేషన్‌లో పలువురు ఎస్‌ఐలు శుక్రవారం బాధ్యతులు స్వీకరించారు. తిరుచానూరు ఎస్‌ఐలుగా సాయినాథ్ చౌదరి, అరుణ, అలిపిరి ఎస్‌ఐగా సుమతి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు వారిని అభినందించారు.



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సాయినాథ్ చౌదరి, అరుణ, సుమతి

కలెక్టర్‌ను కలిసిన పిసి రాయల్


ప్రజాశక్తి-తిరుపతి సిటి

గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహిత, కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్, ఎయిర్‌ఫోర్టు ఆథారిటి ఆఫ్ ఇండియా సభ్యులు పిసి రాయల్ తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కస్తూర్బా గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను వివరించారు. తిరుపతి ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేయాలని, ఇక్కడికి డిల్లీ, ముంబాయి నుంచి డైరెక్టుగా విమానాలు ప్రవేశపెట్టాలని, విజయవాడ నుంచి తిరుపతికి మరెన్ని విమానాలు ప్రవేశపెట్టేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ను పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.

















సూళ్లూరుపేటలో ఇసుక మాఫియా

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

సూళ్లూరుపేటలో ఇసుక మాఫియా కొనసాఉగూనే ఉంది. పట్టణ శివారులోని ఓ లేఔట్‌లో అక్రమ మార్గంలో దాదాపు 70 ట్రాక్టర్ల ఇసుక డంపింగ్ ఉండటం గమనార్హం. అక్రమ ఇసుక రవాణాకు ప్రభుత్వం కొరఢా ఝులిపిస్తోందని అధికారులు ఓ వైపు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో విరుద్ధంగా ఉంది. కొంతమంది అధికారుల అండతో అక్రమార్కులు వనరులను కొల్లగొడుతున్నారన్న విమర్శలున్నాయి. టిడిపి చోటా నాయకుల కనుసన్నల్లో ఈ ఇసుక దందా నడుస్తోందని సమాచారం. ఉన్నతాధికారులు స్పందించి విచారించి, ఇసుక మాఫియాను అరికట్టి, సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూడాల్సి ఉంది.

ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులకు ప్రత్యామ్నాయం

బికాం, బిబిఎ, బిసిఎ



ప్రజాశక్తి - క్యాంపస్

ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ తర్వాత దశ చాలా ముఖ్యమైనది. ఈ దశలో ఉత్తమమైన డిగ్రీ కోర్సులను ఎంచుకోవడంలో తన కెరియర్ దాగి ఉంది. దీన్ని దష్టిలో ఉంచుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఆర్థికపరంగా, వత్తిపరంగా విజయ తీరాలకు చేరుకోవడం కోసం సరైన నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు చేస్తున్న తరుణంలో ఇంటర్ తర్వాత తీసుకోవాల్సిన వివిధ కోర్సుల గురించి విద్యార్థులకు సరైన అవగాహన కల్పించేందుకు ఆర్ సి ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ వి. రవికుమార్ చౌదరి 'ప్రజాశక్తి'తో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి అయిన తర్వాత విద్యార్థులు ఏ కోర్సులో చేరాలో తెలియక సందిగ్ధం లో ఉంటారని, ఇటువంటి పరిస్థితుల్లో ఇటు తల్లిదండ్రులు, అటు అధ్యాపకులు సరైన కోర్సు ఎంచుకోవాలని సూచించకపోవడంతో ఎంతోమంది విద్యార్థులు తమ కెరియర్‌ను నాశనం చేసుకుంటున్నారని , ఈ దశలో ప్రతి విద్యార్థి ఎలాంటి కోర్సు ఎంపిక చేసుకోవాలి... ఏకోర్సును ఎంపిక చేసుకుంటే తమ భవిష్యత్తు మంచిగా ఉంటుందో !అన్నవిషయం తెలియక ఆందోళన చెందుతున్నారు అనడం వాస్తవం. చాలా మంది విద్యార్థులు మంచి మార్కులతో ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత సాధించినా... సరైన అవగాహన, పరిజ్ఞానం లేకపోవడం వలన, ఉన్నత విద్య లో ఉన్నటువంటి కోర్సుల గురించి తెలియక ఎవరో చెప్పిన కోర్సులనే గుడ్డిగా అనుసరిస్తున్నారని, విద్యార్థులు ఇంటర్మీడియట్లో సాధించిన మార్కులు, వివిధ సబ్జెక్టుల్లో వాళ్లకున్న అభిరుచి, పరిజ్ఞానం, నైపుణ్యాన్ని దష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఏ కోర్సు తీసుకుంటే రాణించేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయో ఆ కోర్సులను సూచించారు. ఇంటర్మీడియట్ తర్వాత చేరిన కోర్సులు ప్రతి విద్యార్థి జీవితంలో ఎంతో కీలకమని ఆర్ సి ఆర్ బిజినెస్ స్కూల్ డైరెక్టర్ వి. రవికుమార్ చౌదరి వెల్లడించారు. ఇంటర్ తర్వాత ఇంజనీరింగ్, మెడిసిన్ చేసే సామర్థ్యం, స్థోమత, అవకాశం లేని వారికి ప్రత్యామ్నాయమైన డిగ్రీ కోర్సుల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

విద్యార్థులు తమ ఆసక్తి, అభిరుచి, నైపుణ్యాలతో పాటు భవిష్యత్తు లక్ష్యాలు, తమ బలం, బలహీనతలను, ఉపాధి, పరిశోధనా వంటి అంశాలను బేరీజు వేసుకొని కోర్సును ఎంపిక చేసుకోవాలని ఆర్సిఆర్ మేనేజ్మెంట్ కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రవికుమార్ చౌదరి అన్నారు. సరైన కెరీర్ మార్గాన్ని ఎంచుకునే ఈ దశలో డిగ్రీ ని తమకు నచ్చిన మెచ్చుకున్న కోర్సులను ఎంచుకోవడం ఎంతో ముఖ్యం, కీలకమన్నారు. మీ సామర్థ్యాలు, ఆసక్తి, అభిరుచి కి అనుగుణంగా కోర్సు ఎంపిక చేసుకోవాలని సూచించారు. కోర్సు యొక్క పరిధిని చూడండి ఎందుకంటే ఇది మీ విద్యా ప్రమాణంలో మంచి కెరియర్ మార్గాన్ని అందిస్తుందన్నారు. ఇతరుల సలహాలను వినండి, ఆలోచించండి, ఒకసారి సరిపోల్చుకోండి. మీ సామర్థ్యం, సొంత ఇష్టానికి అనుగుణంగా కోర్సులు నిర్ణయించుకోండి అన్నారు. మీరు ఎంచుకున్న కోర్సు ఏదైనా దాని పట్ల మక్కువ కలిగి ఉండండి, అదేవిధంగా దానిలో రాణించేందుకు మీ సమయాన్ని కేటాయించడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు.

కోర్సుల వివరాలు, ఉద్యోగ అవకాశాలు

బీకామ్: ప్రస్తుత కాలంలో ప్రతి రంగంలో వాణిజ్య శాస్త్ర పట్ట భద్రుల సేవ ఎంతో ముఖ్యం కావడంతో విద్యార్థుల్లో బీకాం డిగ్రీపై ఆసక్తి పెరుగుతుంది. చిన్న పరిశ్రమ నుంచి కార్పొరేషన్ వరకు అకౌంట్స్ డిపార్ట్మెంట్ తప్పనిసరిగా ఉందని, ప్రతి ప్రైవేటు, ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలు లావాదేవీల్లో పద్దుల కోసం ప్రత్యేకమైన సెక్షన్లు ఉంటాయని, వీటిలో బీకాం చదివిన విద్యార్థులు మాత్రమే సమర్థవంతంగా విధులు నిర్వహించగలరని అన్నారు. బీకాం చదువుతూ గొప్ప అవకాశాలను సొంతం చేసుకోవడానికి అదనంగా అసోసియేషన్ ఆఫ్ చార్టెడ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్, సర్టిఫైడ్ మేనేజ్మెంట్ అకౌంటెంట్, చార్టెడ్ ఫైనాన్షియల్ అనలిస్ట్, సర్టిఫైడ్ ఫైనాన్షియల్ ప్లానర్, ఫైనాన్సియల్ మోడలింగ్, ఇన్వెస్ట్మెంట్ బ్యాంకింగ్, డిప్లమా ఇన్ డిజిటల్ మార్కెటింగ్, ఈ కామర్స్ లాంటి సర్టిఫికెట్ కోసం పూర్తి చేస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

బిబిఎ: బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సులు దేశ విదేశాల్లో అత్యంత ప్రజాదరణ పొంది నేటి తరంలోని విద్యార్థులకు వ్యవస్థాపకుడు కావాలనే కోరికతో ఉన్నతమైన అవకాశాలను చేజిక్కించుకోవడంలో ఈ కోర్సు ఎల్లప్పుడూ ఉపయోగకరమైనది. విద్యార్థులు కంపెనీ నిర్వహణకు అవసరమైన మానవ వనరులను అందించడంలో ఈ కోర్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కార్పొరేట్ రంగంలో తన ప్రతిభను ప్రదర్శించడానికి అతి తక్కువ సమయంలో గొప్ప స్థాయిని చేరడానికి ఈ కోర్సు ఎంతో ఉపయోగకరం. బీబీఏ కోర్సు పూర్తయిన అభ్యర్థి కార్పొరేట్ రంగంలో, వివిధ మల్టీనేషనల్ కంపెనీలలో మేనేజ్మెంట్ సంస్థలలో, వ్యాపార సంస్థలలో, ఐటీ పరిశ్రమల్లో తయారీ రంగం యూనిట్లలో, వివిధ కార్పొరేషన్లలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

బిసిఎ: ఇటీవల కాలంలో సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగ అవకాశాలు మెరుగవుతున్న తరుణంలో బీసీఏ డిగ్రీ కోర్సుకు విపరీతమైన క్రేజీ పెరిగింది. బీసీఏ డిగ్రీ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు కాగ్నిజెంట్, టిసిఎస్, సెండెల్, ఆసంచూర్, ఐబీఎం, ఒరాకిల్, ఇన్ఫోసిస్, హెచ్ సి ఎల్, డెల్, విప్రో, టెక్ మహేంద్ర, గూగుల్, యాహు వంటి కంపెనీలలో సిస్టం ఇంజనీర్ గా, ప్రోగ్రామర్లుగా, డెవలపర్ లేదా సాఫ్ట్వేర్ డెవలపర్లుగా, సిస్టం అడ్మిన్లుగా, గ్రాఫిక్ డిజైనర్ గా అనేక కొలువులు దక్కించుకునే అవకాశం ఉంది. తగిన నైపుణ్యాలు ఉంటే బహుళ జాతి కంపెనీలలో లక్షల, కోట్లలో జీతాలు ఇచ్చేందుకు వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి.

ఉన్నత విద్య అవకాశాలు

బీకాం పూర్తయిన విద్యార్థులు ఎం కామ్, ఎంబీఏ కోర్సులు చేయవచ్చు. బీబీఏ పూర్తి అయిన విద్యార్థులు ఎంబీఏ చేసేందుకు ఎన్నో అవకాశాలు ఉంటాయి. బీసీఏ చేసిన విద్యార్థులు ఎంసీఏ, ఎంబీఏ ఏదో ఒక డిగ్రీ పూర్తి చేసి కెరీర్లో ఉన్నత విద్య అవకాశాల్లో, ఉన్నత రంగాలలో రాణించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

ఆరణి శ్రీనివాసులుతోనే తిరుపతి అభివృద్ధి

జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్



ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి అసెంబ్లీ జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతోనే తిరుపతి అభివృద్ధి సాధ్యమని, గత వైసిపి ప్రభుత్వం అవినీతి దౌర్జన్యాలు, భూ కబ్జాలతో ప్రజలు విసిగిపోయారని, ఎమ్మెల్యేగా ఆరణి శ్రీనివాసులు గెలుపొందిన తర్వాత తిరుపతి అభివృద్ధి వేగంగా జరుగుతోందని జనసేన నాయకులు ఆర్కాట్ కష్ణ ప్రసాద్ తెలిపారు. 'ప్రజాశక్తి' 44వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరణి శ్రీనివాసులు గెలుపొందిన వెంటనే తిరుపతి అభివృద్ధిపై దృష్టి పెట్టారన్నారు. ముఖ్యంగా శాంతిభద్రతలు కాపాడేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గంజాయి పై ఉక్కు పాదం మోపారన్నారు. తిరుపతి నగరంలో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాల జోరు వైసిపి ప్రభుత్వం లో మొదలైందని,ఆరణి శ్రీనివాసులు గెలిచిన వెంటనే గంజాయి అమ్మకాలపై దండయాత్ర చేపట్టారన్నారు. గంజాయి పెంచడం అమ్మకాలు చేయడం నేరమని పేర్కొన్నారు. యువత గంజాయికి బానిస కావడం వల్ల నగరంలో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. ప్రస్తుతం శాంతి భద్రతలు అదుపులోకి వస్తున్నాయని చెప్పారు. నగరంలో పార్కులు, రోడ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేస్తున్నారని చెప్పారు. వాకర్స్ అసోసియేషన్ తో ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ప్రతిరోజు ఉదయం ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నారన్నారు. నగరంలో భూకబ్జాలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో చాలామంది ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారన్నారు. తిరుపతి నగరంలో గుండాయిజాన్ని అదుపు చేయడంలో ఎమ్మెల్యే కృషి అభినందనీయమన్నారు. వేసవికాలంలో తిరుపతి నగరానికి తాగునీటి సమస్య వస్తే వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నీటి సమస్య నివారణకు చర్యలు తీసుకోవడం వల్ల తిరుపతి ప్రజలు ప్రతిరోజు తాగునీటిని అందించడంలో ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు పాత్ర అమోఘమని అన్నారు. నగరంలో ట్రాఫిక్ నివారణకు ఎమ్మెల్యే ఉన్నత స్థాయి అధికారులతో చర్చలు జరిపి ఓ కొలిక్కి తీసుకువచ్చారన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో భూములు కోల్పోయి నాయకుల స్వార్థంతో వేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లు టిడిఆర్ బాండ్లు రాక ఇబ్బందులు పడుతున్న వారికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అర్హులైన వారికి టిడిఆర్ బాండ్లు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దష్టికి తీసుకెళ్లి ఓ కొలిక్కి తీసుకు వస్తున్నారని చెప్పారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న శెట్టిపల్లి భూ సమస్యను ఎమ్మెల్యే కృషితో పరిష్కారం అవుతుందని చెప్పారు. అలాగే టీటీడీ ప్రక్షాళన చేయడంలో ఎమ్మెల్యే తన వంతు పాత్ర పోషించడం భక్తులకు ఆనందం కలిగిస్తుంది అన్నారు. జనసేన పార్టీతోనే తిరుపతి అభివృద్ధి సాధ్యమన్నారు.







సాయుధ దళం పోలీసు శాఖకు ఆయువుపట్టు : ఎస్‌పి



ప్రజాశక్తి - తిరుపతి సిటి

సాయుధ దళం పోలీసు శాఖకు ఆయువుపట్టు అని ఎస్‌పి సుబ్బరాయుడు అన్నారు. స్థానిక పెరేడ్ మైదానంలో శుక్రవారం సెరిమోనియల్ పెరేడ్‌ను ఎస్‌పి తనిఖీ చేశారు. ఏఆర్ పోలీస్, హోమ్ గార్డ్స్, బ్యాండ్ పార్టీ చాలా చక్కగా ప్రదర్శించారని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ శాఖ ఒక క్రమశిక్షణతో కూడుకున్న వ్యవస్థని, ఆ క్రమశిక్షణను కాపాడుకుంటూ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రజలతో మర్యాదగా సోదరభావంతో సహద్భావంతో మెలగాలన్నారు. మన యూనిఫారం ఎంత చక్కగా ధరిస్తామో, అదేవిధంగా చక్కటి సేవలను ప్రజలకు అందించి సమాజంలో పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రమని, పండుగలు, ఉత్సవాలు నిత్యం జరుగుతూ ఉంటాయని, విఐపిలు వరదలా వచ్చి వెళుతుంటారని, ఇక్కడ ఉద్యోగం చేయడం లనేది కష్టంతో కూడుకున్న పని అని అన్నారు. అయినా శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలలో ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించ్చాలన్నారు. పోలీస్ ఉద్యోగం అనేది చాలా కఠినమైన కచ్చితత్వంతో కూడుకున్న ఉద్యోగమని, ఇతర శాఖలతో పోల్చుకోలేమన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ సాయుధ దళ పోలీసు సిబ్బంది యొక్క పరిపాలన సంబంధిత సమస్యలు, శాఖపరమైన సమస్యల పరిష్కరణ కొరకు పోలీసుల ప్రత్యేక గ్రీవెన్స్ (దర్బార్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసరావు సాయుధ దళం, ఏఆర్ డీఎస్పీలు రవీంద్రారెడ్డి, రమణయ్య చిరంజీవి పాల్గొన్నారు.

ప్రశ్నే..ప్రగతికి దిక్సూచి..!

యుగంధర్ బాబు,
జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

ప్రజాశక్తి -గంగవరం

అది 9వ తరగతి గది. సైన్స్ మాస్టారు గ్రహణాల గురించి పాఠం చెబుతున్నాడు. "సూర్యునికి భూమికి మధ్య చంద్రుడు అడ్డం వచ్చినప్పుడు, సూర్యకాంతిని చంద్రుడు అడ్డుకోవడం వల్ల సూర్యగ్రహణం ఏర్పడుతుంది.. అలా కాకుండా చంద్రునికి ,సూర్యునికి మధ్య భూమి వచ్చినప్పుడు భూమి నీడ చంద్రుని పై పడడం వల్ల చంద్రగ్రహణం ఏర్పడుతుంది" అని చెప్పాడు. తరగతి గదిలోని రాము ఈ పాఠాన్ని బాగా అర్థం చేసుకున్నాడు. రాము ఎప్పుడూ పాఠాల్ని చాలా బాగా శ్రద్ధగా విని అర్థం చేసుకుంటూ ఉంటాడు.



రాము పాఠశాల నుంచి ఉత్సాహంగా ఇంటికి వెళ్ళాడు. యాదచ్ఛికంగా ఆరోజు చంద్రగ్రహణం. రాము వాళ్ళమ్మ నీళ్లన్నీ పారపోస్తూ, పాత్రలు ఖాళీ చేస్తూ హడావిడి చేస్తుంటుంది. రాము "ఏంటమ్మా ఎందుకు ఇంత హడావిడి చేస్తున్నావు" అని అడిగాడు .'ఈరోజు చంద్రగ్రహణం కదరా' అందువల్ల ఇవన్నీ చేస్తున్నాను. చంద్రున్ని కేతువు మింగుతాడు కదా, అది అరిష్టం. అందుకే ఇల్లంతా శుభ్రం చేస్తున్నాను". అనింది. రాము" అమ్మ అదంతా వట్టిది. మా సార్ చెప్పాడు. భూమి నీడ చంద్రుని పై పడి చంద్రగ్రహణం ఏర్పడుతుంది. అంతేగాని కేతువు మింగడు" అని చెప్పాడు.

రాము వాళ్ళమ్మ రాముని చెంపపై ఫట్టుమని కొట్టి "రేయ్ అదంతా తప్పు . చంద్రున్ని కేతువు మిగతాడు కాబట్టే గ్రహణం ఏర్పడుతుంది "అని చెప్పింది. తర్వాత రోజు తరగతిలో సైన్స్ టీచరు, రివిజన్ చేస్తూ చంద్రగ్రహణం ఎలా ఏర్పడుతుంది అని రామూని అడిగాడు. రాము వాళ్ళ అమ్మ చెప్పింది గుర్తు చేసుకుంటూ "చంద్రున్ని కేతువు మింగుతాడు సార్ .అందుకే గ్రహణం ఏర్పడుతుంది" అన్నాడు. మాస్టారు ఇంకో చెంపపై కొట్టి ,"అది తప్పురా భూమి నీడ పడుతుంది అప్పుడే చంద్రగ్రహణం ఏర్పడుతుంది" అని చెప్పాడు. రాము రెండు చెంపలు తడుముకుంటూ ఆలోచనలో పడ్డాడు.

వారం తర్వాత ఎంఈఓ ఇన్స్పెక్షన్ కి వచ్చినప్పుడు తరగతిలో ఇదే ప్రశ్న అడిగారు. రాము పైకిలేచి రెండు బుగ్గలు తడుముకుంటూ " సార్ ఇంట్లో అయితే చంద్రున్ని కేతువు మింగుతాడు సార్ .. అదే స్కూల్లో అయితే చంద్రుడి పై భూమి నీడ పడుతుంది సార్. అప్పుడు చంద్రగ్రహణం ఏర్పడుతుంది" అని చెప్పాడు. ఎంఈఓ తెల్లబోయాడు.

ఇప్పుడు చెప్పండి ఏది నిజం? ఏది మూఢనమ్మకం?. భూమి చంద్రునికి అడ్డొస్తుందని ఎన్నో ప్రయోగాలు చేసి, టెలిస్కోప్ నుండి చూసి గెలీలియోనుండి అందరూ కూడా చెప్పి దాన్ని రుజువు పరిచారు. మీరు కూడా సోలార్ ఫిల్టర్ తో గ్రహణం రోజున చూసే ఉంటారు. అదే కేతువు మింగుతుంది అని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు,
రుజువులు లేవు. ఊహించి రాసిన పురాణాల్లో, కథల్లో ఉన్నవి నిజం కాదు.దేనికి ఆధారాలు, రుజువులు ఉన్నాయో అదే నిజము. ఆధారాలు, రుజువులు లేకపోతే అది మూడు నమ్మకం అన్నమాట.

దాదాపు 2500 సంవత్సరాల క్రితమే గౌతమ బుద్ధుడు ఈ కింది విషయాల్ని తెలియజేశారు.

- ఏదైనా విషయాన్ని నీవు విన్న వెంటనే నమ్మొద్దు .
- ఏదైనా విషయాన్ని చాలామంది మాట్లాడారు, ప్రచారం చేశారు, కనుక నీవు నమ్మాలని అనుకోవద్దు.
- ఏ విషయం అయినా పెద్దవాళ్ళు చెప్పారు, గురువుగారు చెప్పారు కదా, అని నువ్వు నమ్మవలసిన పనిలేదు.
- ఏ విషయం అయినా తరతరాలుగా, సంప్రదాయంగా వస్తుంది కనుక దాన్ని నమ్మాలి అని అనుకోవద్దు.

ఏ విషయం అయినా సరే పరిశీలించి, వివరాలు తెలుసుకుని, విచక్షణతో నీవు తర్కించుకుని "నిజానికి దగ్గరగా ఉంది .ఆ నిజం చాలా మందికి మంచి చేకూరుస్తుంది, అని భావిస్తే ఆ విషయాన్ని నమ్మొచ్చు" అని బుద్ధుడు పేర్కొన్నాడు.

ఇలా తర్కించాలంటే మొట్టమొదట ప్రశ్నించడం నేర్చుకోవాలి. ఎప్పుడు? ఏమిటి? ఎందుకు? ఎలా? అని ప్రశ్నించాలి .అప్పుడే మనం ఏది నమ్మకమో, ఏది మూఢనమ్మకమో తెలుసుకోవచ్చు.

తెలియని విషయాన్ని తెలుసుకోవాలన్న తపన మనిషి యొక్క సర్వోత్తమమైన ఆశ. ఓ పిల్లవాడు మాటలు నేర్చుకుంటూనే ..ఇది ఏమిటి? అదేమిటి ? అని ప్రశ్నించడం మొదలుపెడతాడు. పెరిగే కొద్దీ ఈ ప్రశ్నలు కూడా పెరుగుతూ పోతాయి. ఆ ప్రశ్నలు.. పాఠశాలల్లో ,కాలేజీలో, పని ప్రదేశంలో... ఇది ఇలా ఎందుకు ఉంది? అది అలా ఎందుకు ఉంది ?అని ప్రతి అంశాన్ని ప్రశ్నిస్తూ తరచి తరచి చూస్తూ పయనిస్తాడు. ఇలా ఈ ప్రశ్నల పరంపర ...వాటి జవాబులే ఈనాటి అనంతమైన ఆధునిక సైన్సు అభివద్ధికి మూలం.

భూమి బల్లపరుపుగా ఉందని, చాపలాగా ఉందని ఎన్నో పురాణాల్లో , ఎన్నో దేశాలలో అమలులో ఉంది. భూమి చుట్టూ సూర్యుడు తిరగడం లేదని ,అది తప్పని , సూర్యుని చుట్టూ భూమి తిరుగుతోందని చెప్పిందానికి బ్రూనోని సజీవ దహనం చేసింది ఈ సమాజం. కానీ ఇప్పుడు మనకు తెలుసు భూమి గోళాకారంగా ఉందని, సూర్యుడు చుట్టూ భూమి తిరుగుతోందని . ఎన్నో రుజువులు కూడా ఉన్నాయి.

కుటుంబాలలో చిన్ననాటి నుండి పురాణాలు, అశాస్త్రీయ భావనలు తమకు తెలియకుండానే పెంచి పోషిస్తూ ఒక తరం నుండి మరో తరానికి నోటి మాట ద్వారా బట్వాడా అవుతూ ఉంది. వర్షము రావాలంటే అడవులు, చెట్లెంత అవసరమో మీకు తెలుసు. కానీ వర్షం ఇంకెవరి వలనో పడుతుంది అని చెప్తే అది మూఢనమ్మకమే కదా. మెరుపు ఎలా ఏర్పడుతుంది మేఘాలలో విద్యుత్తు ఉద్గారం జరిగినప్పుడు ఏర్పడుతుంది. మరి అలాకాకుండా ఇంకేదో కారణం చెబితే అది మూఢ నమ్మకమే కదా. మీకు ఇప్పటికే తెలిసే ఉంటుంది.. ఏవి నమ్మకాలో ఏవి మూఢనమ్మకాలో.

శాస్త్రీయ భావనతో విషయాలను అర్థం చేసుకోవడాన్ని "శాస్త్రీయ దక్పథం" అంటారు. ఈ పదాన్ని నెహ్రూ గారు తన "డిస్కవరీ ఆఫ్ ఇండియా" అన్న పుస్తకంలో వాడారు. ఇదే విషయాన్ని మన రాజ్యాంగంలో ఆర్టికల్ 51లో పొందుపరిచారు." ప్రజలలో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించి, తద్వారా మానవతా వాదాన్ని ,నూతన విషయాల పట్ల జిజ్ఞాసను, సంస్కరణల పట్ల ఆసక్తిని అభివద్ధి చేయాలి" అని పేర్కొన్నారు.

పిల్లలు అందుకే ప్రశ్నించడానికి వెనుకాడకండి. "ప్రశ్నే ప్రగతికి మూలం". ప్రశ్న లేనిదే అభివద్ధి లేదు .ప్రశ్నించకుండా పోతే మనుగడ ముందుకు సాగదు .అందుకే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లలలో ప్రశ్నించే గుణాన్ని అభివద్ధి చేయాలి .ప్రశ్నించే వాళ్ళని ఉత్సాహపరచాలి. మరిన్ని ప్రశ్నలు వేసేటట్టుగా తయారు చేయాలి. ప్రశ్నించే వాళ్ళని ఎగతాళి చేయకూడదు, కించపరచకూడదు. వాళ్ళని చిన్నచూపు చూసి వాళ్ళ తప్షను చిదిమి వేయకూడదు.

ప్రశ్నలు అడగమని ప్రోత్సహించాలి. సొంత సమాధానాలను వెతకమని ఉత్సాహపరచాలి. టీవీలను, వీడియో గేమ్లను పక్కనపెట్టి శాస్త్రీయ కార్యక్రమాల పట్ల ప్రోత్సాహం, ప్రాధాన్యత ఇవ్వాలి. పిల్లలు పెరిగి పెద్దయిన తర్వాత సైన్స్ ను ముఖ్య అంశంగా తీసుకుని ఉన్నత చదువులు చదువుకోవడం ప్రోత్సహించాలి . సైన్స్ లో ఉన్నత చదువులు చదివితే సమాజం పట్ల అవగాహన పెంచడానికి ఆస్కారం ఏర్పడుతుంది. మూఢనమ్మకాలు తగ్గడానికి అవకాశం ఉంటుంది.

సైన్సు ఎంతో అభివద్ధి చెందిన ఈ రోజులలో సైన్స్ ప్రసార సాధనాలను వాడుకుంటూ అశాస్త్రీయ భావనలను, మూఢనమ్మకాలను.. టీవీలలో, సోషల్ మీడియాలో ,వాట్సాప్ లో, యూట్యూబ్ లో ప్రచారాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మీరు జాగ్రత్తగా ఆ అంశాలను గమనించి గుడ్డిగా నమ్మకండి కరోనా వల్ల ప్రపంచమంతా అతలాకుతలమైనప్పుడు, ఎలాంటి నమ్మకాలు, మూఢనమ్మకాలు ప్రజల్ని కాపాడలేదు ,సైన్స్ వల్ల కనిపెట్టిన టీకాలు మాత్రమే ప్రజల్ని కాపాడాయి.

ఆధునిక సైన్స్ సమాజాన్ని నిర్మించడంలో మీరు మాత్రమే ముఖ్యమైన పాత్ర నిర్వహించగలరు. ఎందుకంటే మీరు మాత్రమే ఆలోచించగలరు ,మీరు మాత్రమే ప్రశ్నించగలరు, మీరు మాత్రమే ఎలాంటి ముద్రలు, అపోహలు లేకుండా అందరిని సమానంగా చూడగలరు. మీ ప్రశ్నల ద్వారా... భవిష్యత్తులో మూఢనమ్మకాల రహిత సమాజంలో ఈ దేశం మేల్కొనాలని.. అందుకు మీరందరూ ప్రయత్నించాలని కోరుకుంటున్నాను.

శ్రీవారిమెట్టు చిరువ్యాపారుల వంటావార్పు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

శ్రీవారి మెట్టు మార్గంలో ఉండే చిరు వ్యాపారస్తుల న్యాయమైన కోర్కెలను తీర్చాలని డిమాండ్ చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన భవనం ఎదుట గత పది రోజుల నుండి ఆందోళన కొనసాగుతోంది. శుక్రవారం వంటావార్పుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర, నాయకులు ఆర్.లక్ష్మి మాట్లాడుతూ చిరువ్యాపారుల గోడు పట్టనట్లుగా టిటిడి యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు బాధాకరమన్నారు. కుటుంబాలతో సహా ఆందోళన చేస్తున్నా పట్టించుకోకపోవడం టిటిడి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. 31 కుటుంబాలు శ్రీవారి మెట్టు మార్గాన్నే నమ్ముకుని బతుకు జీవనం సాగిస్తున్నాయని, పులులు వచ్చినా, స్మగ్లర్లు వచ్చినా, అగ్ని ప్రమాదాలు జరిగినా టిటిడికి అండగా ఉంటున్న వీరిని విస్మరించడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యుగంధర్, చిట్టిబాబు, మల్లికార్జున, లోకనాథం, చిరంజీవి, నరసింహ, రాంబాబు, గణేష్, ప్రకాష్ పాల్గొన్నారు.





రేపు యుపిఎస్‌సి నేషనల్ డిఫెన్స్ అకాడమీ పరీక్ష

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

సెప్టెంబర్ 1 వ తేదీన నిర్వహించనున్న యుపిఎస్సి నేషనల్ డిఫెన్స్ అకాడమి, నావెల్ అకాడమి పరీక్ష, కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్ష -2024 పరీక్షా కేంద్రాలలోని ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. గణితం పేపర్ ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ జనరల్ ఎబిలిటీ పేపర్ 2 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. అలాగే కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్ 2024 పరీక్షలకు సంబంధించి ఇంగ్లీష్ పేపర్ ఉదయం 9గంటల నుండి 11 గంటల వరకు, జనరల్ నాలెడ్జ్ పేపర్ మధ్యాహ్నం 12 నుండి 2 గంటల వరకు ఉంటుందని, ఎలిమెంటరీ గణితం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు.తిరుపతిలో మూడు పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. 821 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కో ఆర్డినేటర్ సతీష్, లోకల్ ఇన్స్పెక్టింగ్ అధికారులు తహశీల్దార్ భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.



వ్యవసాయ పొలంలో చేతికి అందుతున్న విద్యుత్ తీగలు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం ఉగ్గుముడి గ్రామ పంచాయతీ లోని వ్యవసాయ పొలాల్లో త్రీ ఫేస్ కరెంటు తీగలు గత కొన్నేళ్లుగా చేతికి అందే ఎత్తులో ఉండి, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అనేకమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా ఫలితం లేదని రైతులు వాపోయారు. ఎటువంటి ప్రమాదం జరగకముందే కరెంట్ తీగలను ఎత్తుగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సూళ్లూరుపేట


జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రికొణిదల పవన్ కళ్యాణ్ సెప్టెంబర్ 2వ తేదీ జన్మదిన వేడుకల్లో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం సూళ్లూరుపేట ఆర్ అండ్ బి బంగ్లాలో రక్తదాన శిబిరాన్ని జనసేన నాయకులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ రక్తదాన శిబిరం, అన్నదానం, కేక్ కటింగ్‌లకు సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే విజయశ్రీని సూళ్లూరుపేట జనసేన పార్టీ నాయకులు ఆహ్వానించారు.



ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం 44వ వార్షికోత్సవం

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి. నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల పక్షాన నిలిచి నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బందికి, విద్యార్థినీ, విద్యార్థులకు, పరిశోధకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు



ఆచార్య ఎస్. విజయ భాస్కర్ రావు,
Vice - Chancellor
Vikrama Simhapuri University, Nellore.

ది తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., తిరుపతి

106 సం.లు పూర్తి చేసుకున్న అగ్రగామి సంస్థ

నెం.23, జి.కార్ స్ట్రీట్, తిరుపతి



శ్రీ కేతం జయచంద్రారెడ్డి
చైర్మన్

ఫిక్సడ్ / టర్మ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు: 01.07.2024 నుండి

	సాధారణ డిపాజిట్	సీనియర్ సిటిజన్ డిపాజిట్
15 రోజుల నుంచి 90 రోజు వరకు	5.00%	5.00%
91 రోజుల నుంచి 180 వరకు	5.50%	5.50%
181 రోజుల నుంచి 364 వరకు	6.50%	6.75%
1 సం. నుంచి 2 సం.ల వరకు	7.75%	8.00%
2 సం. పైన 3 సం.ల వరకు	8.25%	8.50%
3 సం.ల పైన	7.75%	8.00%

ఇంటి అడుమానము అప్పు	రూ.15,00,000 వరకు
వ్యాపారం కోసం అప్పు	రూ.10,00,000 వరకు
ఉద్యోగుల అప్పు	రూ.5,00,000 వరకు
బంగారంపై అప్పు	రూ. 30,00,000 వరకు
ష్యూరిటీ లోన్స్	రూ.50,000 వరకు

బ్యాంకు నందు లాకర్ సౌకర్యం వుంది ATM, RTGS/NEFT సౌకర్యాలు వున్నాయి. * షరతులు వర్తిస్తాయి



శ్రీ వై.వాసుదేవ యాదవ్
వైస్ చైర్మన్



శ్రీ ఎ.శివకుమార్‌రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్



శ్రీ యం.నాథమునిరెడ్డి
డైరెక్టర్



శ్రీ ఎ.సురేష్‌కుమార్‌రెడ్డి
డైరెక్టర్



శ్రీ పి.నాగిరెడ్డి
డైరెక్టర్



శ్రీ జి.వెంకటేష్
డైరెక్టర్



శ్రీ ఎన్.అనిల్‌కుమార్
డైరెక్టర్



శ్రీ ఆర్.బ్రహ్మానందరెడ్డి
డైరెక్టర్



శ్రీ కె.అమరనాథ్‌రెడ్డి
డైరెక్టర్



శ్రీ ఖాసీమ్ మహ్మమద్
డైరెక్టర్



శ్రీ యం.చంద్రయ్య
డైరెక్టర్



శ్రీ వి.జ్యోతిప్రకాష్
డైరెక్టర్



శ్రీ టి.వెంకటేష్‌రెడ్డి
ప్రొఫెషనల్ డైరెక్టర్



శ్రీ మునిబాల సుబ్రమణ్యం
ప్రొఫెషనల్ డైరెక్టర్



శ్రీ ఆర్.బాలాజి
BOM మెంబర్



శ్రీ చింత రమేష్
BOM మెంబర్



శ్రీ టి.దాస్
BOM మెంబర్

ఉద్యమంలా వన మహోత్సవం

పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని పిలుపు

'అమ్మ' పేరుతో చెట్లు నాటుదాం




ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

'ఏక్ పేడ్.. మా కే నామ్' నినాదంతో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జేసీ శుభం బన్సల్ పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటానికి మొక్కలను విరివిగా పెంచాలని జూపార్కు క్యూరేటర్ సెల్వం అన్నారు. పర్యావరణ హిత మొక్కలు స్థానిక వాతావరణానికి విరివిగా పెరిగే మొక్కలను పెంచాలని స్టేట్ సిల్వి కల్చరిస్ట్ యశోదాబాయ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో శుక్రవారం జరిగింది. నవంబర్ మాసం వరకూ ఈ మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ తెలిపారు.

శుక్రవారం ఉదయం శ్రీ వెంకటేశ్వర దివ్యారామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం కలెక్టర్, జేసీలు సంబంధిత అటవీ శాఖ ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నగరాలు పెరిగే కొద్దీ భవన ఆవాసాలు పెరిగే కొద్దీ అడవులు, చెట్ల విస్తీర్ణం తగ్గిపోతుందన్నారు. అటవీ విస్తీర్ణం పెంచడానికి మొక్కలను విరివిగా నాటి చెట్ల శాతం పెంచాలన్నారు. మొక్కలను నాటడం మాత్రమే కాదని, వాటిని బాధ్యతగా తీసుకుని పెంచాలన్నారు. పిల్లలు వారి పాఠశాలల్లో మొక్కలు నాటే బాధ్యతను తీసుకోవాలన్నారు. కపిలతీర్థం వద్ద ఉన్న నగర వనంలో సంపంగి, నాగలింగం, ఉసిరి, మర్రి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అటవీ అధికారి తిరుపతి ధర్మరాజు, శివ కుమార్, డిఎంహెచ్ఓ శ్రీహరి పాల్గొన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కలెక్టర్ ప్రారంభించారు.

వెంకటగిరి అటవీ శాఖ రేంజర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపిపి తనుజారెడ్డి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకృతి కుమార్ పాల్గొన్నారు. పుత్తూరు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన మహోత్సవం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ పి.ఏకాంబరాచారి, ఫారెస్టు రేంజి అధికారులు మాధవి, మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎం రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఎ.హరి ఆధ్వర్యంలో జరిగింది. నాయుడుపేటలో సూళ్లూరుపేట ఎంఎల్ఎ నెలవల విజయశ్రీ ప్రారంభించారు. బిఎంఆర్‌నగర్‌లో నూతనంగా నిర్మించనున్న మున్సిపల్ పార్కు ఆవరణలో చెట్లు నాటారు. టిడిపి ఇన్‌ఛార్జి నెలవల సుబ్రమణ్యం, నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, మైలారి శోభారాణి పాల్గొన్నారు. కోట ఎన్‌సిఆర్ జడ్‌పిపి హైస్కూల్లో నాయుడుపేట సోషల్ ఫారెస్టు ఎన్.భాగ్యమ్మ, డిప్యూటీ రేంజి అధికారి కెసి సునీల్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



టిటిడి ఆధ్వర్యంలో..

తిరుమలలో పచ్చదనాన్ని పెంపొందించాలి : ఈవో

తిరుమలలో భక్తులకు మరింత ఆహ్లాదకర ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలని టీటీడీ ఈవో జె.శ్యామల రావు పిలుపునిచ్చారు. టీటీడీ అటవీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన వన మహొత్సవంలో ఈవో, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం తిరుమల శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం ప్రాంగణంలో మాను సంపంగి "స్థల వక్షం" నాటారు. ఈవో మీడియాతో మాట్లాడుతూ, టీటీడీ అటవీ విభాగం పరిధిలో రెండు వేలు, రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో 12 వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. తిరుమలలో "సీడ్ బౌల్ కాన్సెప్ట్" ద్వారా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని శాశ్వతంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవోలు భాస్కర్, ఆశాజ్యోతి, హెల్త్ ఆఫీసర్ మధుసూధన్ ప్రసాద్ పాల్గొన్నారు.



తిరుపతిలో..



పుత్తూరులో...



టీటీడీకి 16 ద్విచక్ర వాహనాలు విరాళం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారికి చెన్నైకి చెందిన టివిఎస్ మోటార్స్ ఎండి వేణు సుదర్శన్ శుక్రవారం 16 ద్విచక్ర వాహనాలను విరాళంగా అందించారు. ముందుగా ఆలయం వద్ద ఈ వాహనాలకు జరిగిన పూజలో టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. అనంతరం దాత వారికి వాహనాల తాళాలను అందజేశారు. 16 ద్విచక్ర వాహనాలలో 15 ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాల ధర దాదాపు రూ.22 లక్షలు అని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఐ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.




ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతీక ప్రజాశక్తి



రేణిగుంట ఎస్టేట్‌లో తిరుపతి ఎడిషన్

తెలుగు నేలపై చైతన్య కిరణం ప్రజాశక్తి... 'ప్రతి అక్షరం - ప్రజల పక్షం'గా సాగుతూ ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి అసలుసిసలైన ప్రతీక.. ఇది అక్షర తూటాలతో అవినీతి, అక్రమాలను చీల్చి చెండాడుతుంది. ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడుతుంది. ధనస్వామ్యంపై ధ్వజ మెత్తుతుంది. నిస్సహాయుల తరుపున నికరంగా నిలబడుతుంది. సమాజ మార్పుకు విశేష కృషి చేస్తుంది. అందుకే అది ప్రజల పత్రికగాను, కార్మిక, కష్టజీవుల పత్రికగాను గుర్తింపు పొందింది. ఈ పత్రికకు అడుగడుగునా జన సహాయం అందుతూనే ఉంది. ప్రజలే దీనికి అండాదండ. అన్ని రంగాలకు చెందిన వార్తలు ప్రచురిస్తూ ప్రజాశక్తి ప్రజల ఆదరణ పొందుతోంది. వార పత్రిక నుంచి దిన పత్రికగా, ఆ తరువాత టాబ్లాయిడ్, అనంతరం కలర్ పత్రికగా ఆవిర్భవించింది. ప్రత్యేక అంశాలతో ప్రజలను ఆకట్టుకుంటూ దినదినాభివృద్ధి చెందుతోంది. దీనిలో భాగంగానే పత్రిక అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు 44వ వార్షికోత్సవం నిర్వహించుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రజాశక్తి ప్రస్థానాన్ని గుర్తు చేసుకుందాం.


విజయవాడలో ప్రజాశక్తి దినపత్రిక ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న సుందరయ్య, వేదికపై నంబూద్రిపాద్, మోటూరు హనుమంతరావు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

1980 సంవత్సరపు ఆఖరి రోజులు. అఖిలపక్ష రైతు ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉర్రూతలూపింది. మూడు నెలలపాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న 'ప్రజాశక్తి' ఉద్యమావసరాలకు సరిపోవడం లేదనే ఆవేదన పెరుగుతోంది. మరో వైపున పత్రికల విస్తరణ ఊపందుకుంది. అలాంటి తరుణంలో సిపిఎం పశ్చిమ బెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. అరవయ్యవ దశకంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చుయంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దానిపైనే అప్పటి వరకూ బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు. రాష్ట్ర కమిటీ ఆ మేరకు ప్రకటన చేసింది. ఆ ప్రకారం 1981 ఆగస్టులో వారపత్రిక ప్రచురణ ఆగింది. 'వారపత్రికగా సెలవు-దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలయ్యాయి.

నిజానికి ప్రజాశక్తికి 80 ఏళ్ల చరిత్ర ఉంది. నలభయ్యవ దశకంలో అది ప్రజల పత్రికగా, శ్రమజీవుల వాణిగా పేరొందింది. భాషా సంస్కృతి తదితర అంశాల్లో కూడా ప్రజాప్రయోజనాలకు పట్టం కట్టింది. ఇది సహించలేని వాళ్లు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్ – ప్రజాశక్తి పాస్' అంటూ అక్కసు వెలిబుచ్చేవారు. చదువురాని వాళ్లను కూడా చైతన్యపరిచేలా పదునైన భాషలో పత్రిక రావడమే వారి ఆగ్రహానికి కారణం. ప్రభుత్వ నిర్బంధానికి గురైన తర్వాత మళ్లీ సాధారణ పరిస్థితులు ఏర్పడి పత్రికను పునరుద్ధరించినా ఆ పేరుతోగాక విశాలాంధ్ర పేరుతో వచ్చింది. మళ్లీ రాజకీయావసరాలరీత్యా 1968 నుంచి దాదాపు పదమూడేళ్ల పాటు ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రిక ప్రచురించడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. దీంతో మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. పుచ్చలపల్లి సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీలవాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఇఎంఎస్.నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య.. కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటి పేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున:ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ జయంతి ఉత్సవాలు వచ్చాయి. ఆ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

కొత్త యంత్రం.. నూతన భవనం

అప్పటికే తెలుగు దినపత్రికల్లో కొత్త పోకడలు ఊపందుకున్నాయి. ఆంధ్రప్రభ స్థానంలో ఈనాడు అగ్రశ్రేణి దినపత్రికగా అవతరించింది. జర్నలిజంలో కొత్త ధోరణులు తీసుకొస్తున్నది. పార్టీ సంబంధమైన వార్తలను కూడా ప్రజాశక్తిని మరపించేలా ఇవ్వాలన్నది దాని వ్యూహం. ఆ విధంగా 1982లో మహాసభ సందర్భంగా నాయకుల ఇంటర్వ్యూలు వగైరాలు ఎంతో విస్తృతంగా ఇచ్చింది. వనరులు, నిపుణులు ఎక్కువ. ఇలాంటి తరుణంలో ప్రజాశక్తి పాఠకుల్లో కూడా మరింత కొత్తదనం కావాలనే ఆకాంక్ష పెరిగింది. ఈలోగా ఎన్‌టిఆర్ రంగప్రవేశం, విజయం ఇవన్నీ రాజకీయాలను, మీడియాను అమితంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో బెంగాల్ నుంచి తెచ్చుకున్న పాతమిషన్‌పై పత్రికను ప్రచురించడం ఆచరణ సాధ్యం కాని విషయంగా మారింది. అందుకే ఆఫ్‌సెట్ యంత్రాన్ని తెప్పించాలని నిర్ణయమైంది. అప్పటివరకూ మార్క్సిస్టు కార్యాలయంలో ఒక భాగంగా తీసుకుని నడుస్తున్న ప్రజాశక్తికి నూతన భవనం కూడా అవసరమని భావించారు. అలాంటి సమయంలో ఉద్యమ శ్రేయోభిలాషి కాట్రగడ్డ శ్రీనివాసరావు.. నవరంగ్ టాకీస్ పక్కన ఉన్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1న, ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్య జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బిటి.రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రధానోపన్యాసం చేశారు.

ఆఫ్‌సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో మెచ్చుకున్నారు. అప్పటినుంచి సాంకేతికంగానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలయ్యాయి. మిగిలిన వారికున్న హంగులు లేకున్నా పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికలవారు కూడా హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా ఉంటుందనే వాదన బలపడింది.

ప్రత్యేకతలు - ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రికస్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్టు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్‌ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ఉండటం వంటి అంశాలపై ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. పేజీల తగ్గింపు పత్రిక సర్క్యులేషన్‌ను తీవ్ర ప్రభావితం చేయకపోవడం ఆశ్చర్యకరమైన వాస్తవం. ఒక ప్రధాన దినపత్రిక నాలుగు పేజీలతో వెలువడి నిలదొక్కుకున్న ఉదాహరణ ఆధునిక తెలుగు జర్నలిజంలో మరి కనిపించదు. అయితే అది కోరుకున్న పరిస్థితి ఏమీ కాదు. వీలు చిక్కగానే ప్రజాశక్తి తిరిగి ఆరు పేజీలకు పెరిగింది. ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జతచేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేషకృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతలలో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు హనుమంతరావు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలతో ధీటుగా అది ముందుకు సాగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వామపక్ష లౌకిక శక్తుల ఐక్యతను పెంచడం దాని ప్రధాన నినాదమైంది. అప్పట్లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి మద్దతునిస్తూనే విధానపరమైన అంశాల్లో నిక్కచ్చిగా విమర్శలు చేసేది.

1990

ప్రజాశక్తికి మరోమలుపు

కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే వివిధ దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకున్నది.. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకు కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది. 1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు. దశమ వార్షికోత్సవం వాస్తవానికి రాజకీయంగా, పత్రికాపరంగా కొత్త దశకు సూచన. తర్వాతకాలంలో పత్రిక అభివృద్ధి వేగం పుంజుకుంది. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం వంటి సందర్భాల్లో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన 'దిక్సూచి' యూనివర్సిటీ విద్యార్థులను విపరీతంగా ఆకట్టుకుంది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1997లో విశాఖపట్నంలో మూడో ఎడిషన్ మొదలైంది. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది. 2000లో నాటి చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంతో ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో ప్రజాశక్తి పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, ఒంగోలు, రాష్ట్ర విభజన అనంతరం శ్రీకాకుళం, అనంతపురం ఎడిషన్లు వచ్చాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, పునాది, మారిన దృక్పథం ఇవన్నీ ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి.



ఓటీ, ఎన్వోటీలివ్వాలి : ఎన్ఎంయూ



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఆర్టీసీ ఉద్యోగులకు ఓటి, నైట్ అవుట్ అలవెన్సులు ఇవ్వాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కొత్త ట్రెజరీ పాలసీ ప్రకారం ఆర్టీసీ ఉద్యోగుల అలవెన్సులు ఎత్తివేయడాన్ని నిరసిస్తూ స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజ్ ఎన్ఎంయు నాయకులు శుక్రవారం గేట్ ధర్నా నిర్వహించారు. నైట్ హాల్ట్ తో అదనపు పని గంటలు చేసే ఆర్టీసీ ఉద్యోగులకు గతంలో అలవెన్సులు ఎఎన్ఎంయూ జిల్లా అధ్యక్షుడు గుణశేఖర్ అన్నారు. అయితే ట్రెజరీ అధికారుల ఉదాసీన వైఖరి కారణంగా ఆ రెండింటిని కలిపేసి ఉద్యోగుల పొట్ట కొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా లీవ్ ఎన్ క్యాష్మెంట్, ఎఎఎస్ ఇంక్రిమెంట్లు కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ వైడీ కుమార్, డిపో కార్యదర్శి జీ.శివ కుమార్, డిపో సంయుక్త కార్యదర్శులు సీకే.రెడ్డి, పీఎస్. ఖాన్ గ్యారేజ్ కార్యదర్శి పీసీ కృష్ణ పాల్గొన్నారు.



అప్పుస్మా తిరుపతి జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ యునైటెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక నలంద స్కూల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా రాయలసీమ రీజియన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి హాజరైనారు. నియోజకవర్గ అధ్యక్షులుగా ఎస్.భాస్కర రాజు, ఉపాధ్యక్షులుగా ఆర్.శ్రీధర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యక్షులుగా ఓం ప్రకాష్ రెడ్డి, సెక్రటరీగా ఎస్మ్. భాషా, జాయింట్ సెక్రటరీగా రామకృష్ణారెడ్డి, ట్రెజరీగా ఎన్.సుబ్రమణ్యంరెడ్డి, ఈసీ మెంబర్లుగా మదనమోహనరెడ్డి, వెంకటరమణ, డాక్టర్ హర్షిణి, తులసీరాంలు ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. ఈ కార్యక్రమంలో అప్పుస్మా నాయకులు రవీంద్ర రెడ్డి,హరినాథ్ శర్మ,శేష రెడ్డి,ఓబుల వెంకటరమణరెడ్డి, పలు పాఠశాలల అధినేతలు పాల్గొన్నారు.












గృహమే స్వర్గసీమ .. కెకెఆర్ అందుకు చిరునామా..

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: గృహమే స్వర్గసీమ అన్నాడో మహాకవి. దానికి చిరునామాగా నిలుస్తోంది కెకెఆర్ ప్రాపర్టీస్ ప్రయివేట్ లిమిటెడ్. మధ్యతరగతి ప్రజలు సొంతింటి కలను నెరవేర్చేందుకు అన్ని రకాల సదుపాయాలతో సరసమైన ధరలతో సొంతింటిని సాకారం చేసుకునేందుకు కెకెఆర్ ప్రాపర్టీస్ నిత్యం కృషి చేస్తుందని ఆసంస్థ అధినేత ఎ.కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. తిరుపతి- కరకంబాడీ రోడ్డులోని బొమ్మల క్వార్టర్స సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అల్ట్రాక్రిట విలాస్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ప్రజల ప్రతి ఆసక్తి, ప్రాధాన్యతను అందించడం, విశ్రాంతి కార్యకలాపాల హద్దులేని రాజ్యాన్ని ప్రదర్శించడం అవసరమన్నారు. మా విల్లాస్‌లో ఈ సౌకర్యాలు మెండుగా ఉంటాయన్నారు. క్రీడా సౌకర్యాలతో చురుకైన జీవనశైలిని ఆలింగనం చేసుకోండి, ఆరుబయట వినోదం కోసం విశాలమైన పచ్చిక బయళ్ళు, చైతన్యం నింపే స్ట్రోల్స్‌ను ఆహ్వానించే సుందరమైన వాకింగ్ ట్రాక్‌లు, ఇండోర్ ఎంటర్‌టైన్‌మెంట్ కోసం, టేబుల్ టెన్నిస్ నుండి బిలియర్డ్స్ వరకు వివిధ రకాల ఆటలలో మునిగి తేలడం, విశ్రాంతి ఆనందానికి అంతులేని అవకాశాలను అందించేలా కృషి చేస్తున్నామన్నారు. విశ్వాసం, అచంచలమైన నిబద్ధత. ఒక దశాబ్దం లోతైన డొమైన్ నైపుణ్యం, మీ జీవితానికి బలమైన పునాదిని నిర్మించడం తిరుపతి రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో విజనరీ అప్రోచ్ వారి నైపుణ్యం, ఉత్సాహం రెండింటినీ ప్రతిబింబించేలా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ప్రాపర్టీస్ నమ్మకం, కస్టమర్ సంతృప్తి ఆధారంగా ఆశించదగిన ఖ్యాతిని పొందాయి. నమ్మశక్యం కాని నివాస స్థలాల నుంచి కమర్షియల్ కాంప్లెక్స్‌ల వరకు, అసాధారణమైన నాణ్యతను అందించడానికి మా అంకితభావం అనేక మంది వినియోగదారుల విశ్వాసాన్ని పొందింది, ఇదే వినియోగదారుల సంఖ్యను పెంచుతోంది. హోలిసిటీ, రిలాక్స్, సంతోషించు, విశ్రాంతి పొందండి, ప్రశాంతత, విశ్రాంతి సారాంశాన్ని వినియోగదారులు అనుభవించాలని సూచించారు. అద్భుతమైన ల్యాండ్‌స్కేపింగ్‌తో సజావుగా మిళితమై ఉన్న నిష్కళంకమైన ఆర్కిటెక్చర్ అద్భుతమైన ఫ్రంట్ వ్యూతో మంత్రముగ్ధులయ్యేలా సిద్ధం చేసుకోండి. గ్రాండ్ ఎంట్రన్స్ నుంచి కళ్లకు విజువల్ ఫీస్ట్‌ను రూపొందించడం ద్వారా నిశితంగా రూపొందించబడిన ముఖభాగం వరకు, ప్రతి వివరాలు ఆనందాన్ని కలిగించడానికి, స్ఫూర్తినిచ్చేలా రూపొందించబడ్డాయని తెలిపారు. సొంతింటి అభిరుచిగల ప్రతి ఒకరి అంచనాలకు తగ్గట్టుగా విలాస్‌లు నిర్మిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 8019858577, 7331177877 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.





న్యూ విలాస్ ప్రత్యేకతలు

- 24/7 సెక్యూరిటీ.
- గేటెడ్ కమ్యూనిటీ.
- 67 యూనిట్స్.
- 5 ఎకరాస్ 16 సెంట్స్.
- లగ్జరీ క్లబ్ హౌస్
- అవుట్ డోర్ అమెనిటీస్
- ఇండోర్ డోర్ అమెనిటీస్
- లగ్జరీ స్విమ్మింగ్ పూల్
- ప్రీమియం స్పెసిఫికేషన్

ప్రాజెక్ట్ లక్షణాలు

- 100శాతం వాస్తు
- సురక్షిత గేటెడ్ కమ్యూనిటీ
- భూగర్భ విద్యుత్తు
- పవర్ బ్యాకప్ ప్రొవిజన్
- ఎలక్ట్రిసిటీ పోల్స్ డిజైనర్
- సిసి కెమెరా సర్వైలెన్స్ సిస్టమ్
- అధునాతన భద్రతా వ్యవస్థ
- ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ పాయింట్లు
- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సోలార్ సెక్యూరిటీ సిస్టమ్
- రెయిన్వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్
- చెట్లతో కప్పబడిన అవెన్యూ ప్లాంటేషన్
- శుద్ధి చేసిన నీటి సరఫరా
- ప్రెజర్ పంపులు
- 24 గంటలు అంతరాయం లేని నీటి సరఫరా

విష్ణుశ్రీలో అధునాతన వైద్యం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

పేదరోగులకు పెన్నిధిగా, ఆత్మస్థైర్యంతో అతి తక్కువ ఫీజుతో అత్యాధునిక వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామని విష్ణుశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కె.వెంకటముని తెలిపారు. స్థానిక లీలామహాల్- కరకంబాడీ రోడ్డులోని మద్దిమాన్ల వద్దనున్న శ్రీరామనగర్లోని ఆ ఆసుపత్రి వద్ద ఆయన ప్రజాశక్తి'తో మాట్లాడుతూ విష్ణుశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్యాత్మిక నగరంలో అత్యుత్తమ వైద్య ప్రమాణాలు కలిగి, అతి తక్కువ కాలంలో ప్రజామన్ననలతో పేరు గడించిందన్నారు. విష్ణుశ్రీ హాస్పిటల్లో ముందు జాగ్రత్తతో గుండెపోటు నివారణకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నామన్నారు. గుండెపోటుని ముందస్తు జాగ్రత్తలతో నివారించవచ్చని పేర్కొన్నారు. గుండెజబ్బులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలను వివరించారు. గుండె మన శరీరంలోనే కణాలు అన్నింటికీ రక్తాన్ని పంపింగ్ చేస్తుందన్నారు. అన్నింటికి రక్తం ద్వారా ఆక్సిజన్ ఇతర పోషకాలు సరఫరా అవుతున్నాయని అన్నారు. గుండె కండరాలకు రక్తం సరఫరా ఆగిపోవడాన్ని గుండెపోటు (హార్ట్ ఎటాక్) అంటారని వివరించారు. గుండెకు సంబంధించి సంపూర్ణ వివరాలకు పరీక్షలు చేయించిన తర్వాత, డాక్టర్ సలహా మేరకు నడుచుకుంటే ఏ సమస్యా ఉండదన్నారు.

గుండెపోటు లక్షణాలు..

ఛాతి మధ్యలో అసౌకర్యంగా




కూడిన ఒత్తిడి బరువు ఉన్నట్లుగాని, మెలి పెట్టినట్లుగాని నొప్పి ఉండవచ్చు, ఇలా కొన్ని నిమిషాల పాటే ఉంటుంది. ఛాతినొప్పి, వీపు నొప్పి, కడుపుపై భాగంలో నొప్పి, లోపలివైపు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. తల తిరగడంతో పాటు చెమటలు పట్టడం లాంటి లక్షణాలు ఉంటే గుండెపోటుకు దారితీస్తుంది. ఈ లక్షణాలు ఉన్న వ్యక్తి వెంటనే దగ్గరలో ఉన్న హృద్రోగనిపుణులను సంప్రదించి చికిత్స పొందాలి. తప్పకుండా మందులు వాడడం, రక్తంలో కొలెస్ట్రాల్ శాతం తగ్గించుకోవడం, వ్యాయామం చేయడం మొదలైనవి పాటించాలన్నారు.

డయాబెటిక్, బిపి..

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజలు అధిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. దీని వల్ల డయాబెటిక్ (షుగర్), బిపి, థైరాయిడ్ సమస్యలు అధికంగా వస్తున్నాయని అన్నారు. ఇలాంటి వ్యాధులకు సైతం మా ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో, నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. అన్ని రకాల వైద్యం అత్యాధునిక సౌకర్యాలతో చేస్తున్నామని తెలిపారు. సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టరు మీనాక్షిజైన్ ద్వారా స్త్రీల సమస్యలు, గర్భవతులుకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పల్లెల్లో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు వివరాలకు 95028 55357 నెంబరును సంప్రదించాలని కోరారు..

ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1. సాధ్యమైనంత వరకు ఉప్పు తగ్గించాలి.
2. రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి పండ్లు, కూరగాయలు, కొవ్వు తక్కువగా ఉన్న పాల పదార్థాలు, పప్పుగింజలు, చేపలు బాగా తీసుకోవాలి.
3. పండ్లు పీచు ఉన్నవి ఎక్కువగా తీసుకోవాలి.



మా ప్రత్యేకతలు

1. బయోథీసియో మీటర్ (కాళ్ళలో స్పర్శను కనుగొనడానికి)
2. పెరిఫెరల్ వాస్కులర్ డాప్లర్ (కాళ్ళలో రక్త ప్రసరణను కనుగొనడానికి)
3. నైకో కార్డ్ రీడర్
4. ఆటో అనలైజర్ (అన్ని రకాల రక్త పరీక్షలకై కంప్యూటరైజడ్ ల్యాబ్
5. 12 లీడ్ 6 ఛానల్డ్ ఇసిజి, బెడ్డు సౌకర్యం కలదు.
6. డయాబెటిక్ ఫుట్‌కేర్ (కాలికి అయిన పుండ్లు, గాయాలు, తిమ్మర్లు, మంటలు, మేనేజ్‌మెంట్)
7. ఒబిసిటి అధిక బరువు, లైంగిక సమస్యలకు శస్త్ర చికిత్సలు చేయబడును.

ప్రత్యేకతలు...

- జనరల్ మెడిసన్ వైద్యసేవలు.
- ఎమర్జెన్సీ మెడిసిన్.
- క్రిటికల్ కేర్.
- గైనకాలజీ.
- ఆర్థోపెడిక్,
- డెంటల్, పిడియాట్రిక్
- ఇఎన్‌టి
- ల్యాపరోస్కోపి సర్జరి,
- యూరాలజి.
- న్యూరాలజి
- క్లినికల్ కార్డియాలజీ,
- జనరల్ సర్జరీ.
- న్యూరో సర్జరీ.
- ప్లాస్టర్ సర్జరీ.
- ఫల్మనాలజీ.
- ల్యాపరోస్కోపిక్ సర్జరీ.
- గ్యాస్ట్రో ఎంట్రాలజీ
- ఫిజియోథెరపీ.
- అనస్థీషియాలజి.

అకడమిక్ హైట్స్‌తో.. విద్యార్థుల కలలు సాకారం



ప్రజాశక్తి-తిరుపతి సిటి

విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం కంటున్న కలలను అకడమిక్ హైట్స్ ద్వారా సాకారం చేసుకోవచ్చని ఆ స్కూల్ డైరెక్టర్ ఎం, హిమసాగర్ కృష్ణ తెలిపారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఎంఆర్.పల్లి సర్కిల్ వద్దనున్న నీలిగిరి సూపర్ మార్కెట్ సమీపంలోని ఆ స్కూల్ ప్రాంగాణంలో 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ బాచ్‌పన్ ప్లేస్కూల్ పేరుతో విద్యా పరిశ్రమలో స్థాపించామన్నారు. ప్రసిద్ధి చెందిన బ్రాండ్‌తో కూడినది అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్. బాచ్‌పన్ పరిధులను మరింతగా విస్తరింపచేశామన్నారు. దేశ వ్యాప్తంగా సుమారు 1200పైగా బచ్‌పన్ పాఠశాలలో పిల్లల జీవితానికి సబంధించిన విద్యను అందించడానికి విద్యావ్యవస్థలో విప్లవాన్ని తీసుకొస్తామన్నారు. సమగ్ర అబివృద్ధికి అసరమైన ప్రతిభ, జీవన నైపుణ్యాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. వెజన్, విజన్ మా విద్యార్థులను, వారి కలలను సాకారం చేసుకోవాలని, వారు ఎంచుకున్న రంగంలో క్రమశిక్షణలో అద్భుతంగా ప్రకావించాలని వారిని ప్రోత్సహిస్తామన్నారు. బచ్‌పన్ బోధన పద్దతుల్లో అనేక కార్యక్రమాలను రూపొందించాము. పిల్లలను వ్యక్తిగతంగా, వృత్తిపరంగా వికసించే అవకాశం ఉన్న ప్రపంచంలోకి వారిని నడిపించాలనే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా పోల్చదగిన పాఠ్యప్రణాళిక, లోతైన, సమగ్ర పరిశోధన తర్వాత అసాధారణమైన ఆకర్షనీయమైన పాఠ్యపుస్తకాలతో పాటు, పుస్తకాలు సిబిఎస్‌ఈ పాఠ్యాంశాలకు అనుగుణంగా ఏర్పాటు చేశారన్నారు. స్టేషనరీ కిట్‌లు కూడా ప్రతి తరగతికి అనుకూలమైనవేనని తెలిపారు. బోధనా, అబ్యాస ప్రక్రియ విప్లవాత్మక మార్పుకు గురైంది. నేడు విద్యార్థుల అకడమిక్ సాదనలకు శక్తినిచ్చే సాంకేతికతతో కూడిన అబ్యాసం అవసరమన్నారు. ఆ దిశగా తమ విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన విలవలను నేర్పుతూ, ఉత్సాహభరితమైన వాతావరణంలో సాంకేతికతో కూడిన విద్యాను అందిస్తున్నాము. ప్రతి ఏడాది పరీక్షా ఫలితాల్లో మా విద్యార్థులు చూపుతున్న అత్యుత్తమ ప్రతిభే ఇందుకు నిదర్శనం. ప్రస్తుతం అడ్మిషన్లు జరుగుతున్నాయని, వివరాలకు 7893171278, 9000867321 ఫోన్ నెంబర్లను సంప్రదించండి..

ప్రత్యేకతలు....

- పోటీతత్వానికి తగ్గట్టు విద్యావిధానం.
- స్కిల్డ్ బేసెడ్ అసీస్‌మెంట్ ఫ్యాటర్న్.
- టీచింగ్, లెర్నింగ్, అసిస్‌మెంట్ యాజ్ పీర్ ఎన్‌ఈపి 2020.
- ఎన్‌సిఈఆర్‌టి, ఎన్‌సిఎఫ్ కరికులమ్.
- ఇన్ హౌస్ అకడమిక్ మెటిరియల్స్,
- నేషనల్ స్పోర్ట్స్, అకడమిక్ ఈవెంట్స్.
- ఇంగ్లీష్ ల్యాంగ్వేజ్ ల్యాబ్, థింకింగ్ ఎగ్జామ్.
- స్టూడెంట్ ఎక్సేంజ్ ప్రోగ్రామ్.
- బుక్ బేసిడ్ టాబ్లెట్.
- రోబోటిక్ ల్యాబ్. ఇంట్రాక్టీవ్ క్లాసరూమ్స్.
- ఎహెచ్‌పిఎస్ మెగా కాంపీటేషన్స్, ఒలంపియడ్స్.



శశిగణేష్‌లో సరికొత్త స్కానింగ్ యంత్రాలు

ప్రజాశక్తి- తిరుపతి సిటి

సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కానింగ్ పరికరాలతో శశిగణేష్ స్కానింగ్ సెంటర్‌లో నాణ్యమైన స్కానింగ్‌లు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ రేడియాలజిస్టు డాక్టరు శశికళ తెలిపారు. గర్భిణులు తప్పనిసరిగా స్కానింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని శశిగణేష్ స్కానింగ్ సెంటర్‌లో ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ స్కానింగ్ తీసుకోవడం ద్వారా శిశువు ఎదుగుదల, అంగవైకల్యం, గర్భాశయ, అండాశయంలోని లోపాలను గుర్తించవచ్చని పేర్కొన్నారు.గర్భాశయం, రొమ్ములోని గడ్డలను గుర్తించడం, వయస్సుపైబడ్డ మగవారిలో ప్రొటెస్టేట్ గ్రంధి వాపును గుర్తించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. మూత్రపిండం (కిడ్నీ), పిత్తాశయం (గాల్‌బ్లాడర్)లో రాళ్లను, ఉదరానికి సంబంధించిన సమస్యలను స్కానింగ్ ద్వారా కనుగొనవచ్చున్నారు. ప్రతి గర్భిణీ మూడుసార్లు తప్పకుండా స్కానింగ్ చేయించుకోవాలని అన్నారు. మొదటి నెలలో గర్భసంచి ఎదుగుదలను పరిశీలించేందుకు, ఐదో నెలలో చిన్నారి ఎదుగుదలను అవయవాలను గుర్తించేందుకు, తొమ్మిదో నెలలో తల్లి రక్షణ ఉమ్మనీరు తదితరాలను పరిశీలించేందుకు స్కానింగ్ చేయించుకోవాలన్నారు. నగరంలోనే ఏకైక, అత్యాధునిక 4డి డిజిటల్ అల్ట్రాసౌండ్, కలర్ డాప్లర్ స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. తమ స్కానింగ్ సెంటర్ నందు థైరాయిడ్ గ్రంధికి సంబంధించిన రక్తనాళాలు, కిడ్నీకి సంబంధించిన రక్తనాళాలు, కాళ్లు, చేతులకు రక్తం సరఫరా అయ్యే తేడాలను గుర్తించేందుకు కలర్‌డాప్లర్ స్కానింగ్ పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు. నిరుపేదలకు రాయితీ సౌకర్యం తమ స్కానింగ్ సెంటర్ నందు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు స్కానింగ్ సెంటర్ అందుబాటులో ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 0877 2223626 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.







ఆరోగ్యమే మహా భాగ్యం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రజల ఆరోగ్యమే ప్రధానమని, ఆదాయం ఆ తర్వాతేనని ప్రముఖ మందుల పంపిణీ సంస్థ నవ్యాస్ హీలింగ్ హ్యాండ్స్ హెల్త్ సర్వీసెస్ సంస్థ అధినేత, స్విమ్స్ సీనియర్ అనస్థీషియా టెక్నాలజీ పి.విజయభాస్కర్ తెలిపారు. స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని ఐసిఐసిఐ బ్యాంకు పక్క సందులో ఉన్న ఆ సంస్థ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని సామెత సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు అందరికీ వర్తిస్తుందని చెప్పారు విద్యార్థి కావచ్చు, చిన్న ఉద్యోగికావచ్చు, ఏ వృత్తిలో ఉన్నాసరే ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అందుకు కావాల్సింది మంచి ఆరోగ్యమని తెలిపారు. ఆరోగ్యం లేకుండలా ఏ వృత్తిలోనూ రాణించేరని పేర్కొన్నారు. ఏదైనా వ్యాధి వచ్చాక చికిత్స పొందే కంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఆరోగ్యంపై ఎలాంటి సందేహాలున్నా ఆలస్యం చేయకుండా దగ్గరిలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. వారి విలువైన సలహాలతో ఆరోగ్యమైన జీవనం గడపాని ఆకాంక్షించారు. గత 8 సంవత్సరాలుగా వైద్యుల సలహాలు, సూచనల మేరకు మా సంస్థ నుంచి ఆసుపత్రులకు అవసరమైన వైద్యపరికరాలను సరఫరా చేస్తున్నామన్నారు. యుఎస్‌ఏలో పని చేసి, తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో పిజి పూర్తి చేసి, అక్కడ కొంత కాలం పని చేశానని, ఆ అనుభవంతో నవ్యాస్‌ను స్థాపించి, నాణ్యమైన పరికరాలను తక్కువ ధరలకు అందిస్తూ అందరి మన్నలను పొందామన్నారు. మా సంస్థలో ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, స్టెతస్కోప్‌లు, బిపి మీటర్లు, వీల్‌చైర్లు, వాకర్లు, షుగర్ పరీక్ష యంత్రాలు, ల్యాబ్‌లకు అవసరమైన వివిధ రకాల పరికరాలు, ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలను అందిస్తున్నామన్నారు. యుఎస్‌ఏలో ఎంఎస్‌సి సైకాలజీ చేసిన పి.శ్రీవిద్య పర్యవేక్షణలో నర్సింగ్ సేవలను సైతం రోగులు వారి ఇళ్ల వద్దనే అందించే సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. దీన్ని ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 850020615 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.





ఫియోనా రిఫైన్డ్ ఆయిల్‌ను విడుదల చేసిన లావణ్య త్రిపాఠి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్, ఫియోనాను సినీనటీ లావణ్యా త్రిపాఠి శుక్రవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌ల్లో పౌష్టికాహారానికి కీలకమైన విటమిన్ ఎ,డి,ఇలు ఉన్నాయన్నారు. బంగే ఇండియా, కొత్త ఓప్రటియో పార్ములాతో సియోనాను వంట చేయడానికి ఒక అత్యుత్తమ ఎంపికగా ప్రారంభించిందని, మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇతర సన్‌ఫ్లవర్ ఆయిల్స్‌లో వంటచేయడం ద్వారా ఆహారంలోకి చేరుకునే విటమిన్లలో పోలిస్తే, ఫియోనా ప్రత్యేకమైన కాన్సెప్ట్ ద్వారా విటమిన్లు 50శాతం అధికారికంగా మీ ఆహారానికి చేరుతాయని తెలిపారు. ఈ సంవత్సరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు మార్కెట్లలో పోషకమైన వంట నూనెను ప్రారంభించడంతో బ్రాండ్ తన పరిధిని మరింత విస్తరించిందని తెలిపారు. ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ వంటి సంస్థలో భాగం అవ్వడం చాలా ఆనందంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి ఇంట్లో పియోనా ప్రధాన ఎంపికగా మారుతుందని అన్నారు.











మంచినీళ్ల కుంట పరిరక్షణకు చర్యలు



ప్రజాశక్తి తిరుపతి టౌన్: పురాతన ప్రాశస్త్యం కలిగిన మంచినీళ్ల కుంటను పరిరక్షించేందుకు తగిన చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ పరిధిలోని 23, 24, 25 వార్డులకు సంబంధించిన మస్టర్ వద్ద ఉద్యోగుల హాజరు నమోదును కమిషనర్ పరిశీలించారు. అందరూ సరైన సమయానికి విధులకు హాజరై చక్కగా పనిచేయాలన్నారు. అనంతరం వార్డు పరిధిలోని నేతాజీ రోడ్డు, రైల్వే స్టేషన్, కస్తూరిబాయ్ సందు, భేరివీధి, కోర్టు ప్రాంగణం, వేశాలమ్మ గుడి వీధి ప్రాంతాల్లో కార్పొరేటర్ నరసింహాచారి, ఇంజినీరింగ్, హెల్త్ అధికారులతో కలసి పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని, రోడ్లపైన, కాలువల్లో చెత్త వేయనివ్వకుండా చూడాలన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం మంచినీళ్ళ కుంటను పరిశీలించారు. అధికారులు కుంట ప్రాశస్త్యంను కమిషనర్‌కు వివరించారు. గొప్ప చరిత్ర కలిగిన ఈ మంచినీళ్ళ కుంటను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముందుగా కుంట పరిసరాల్లో ఉన్న మొక్కలు తొలగించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డీఈ రాజు, తేజస్విని, డిసిపి శ్రీనివాసులు రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య, ప్లానింగ్ సీక్రెటరీలు ఉన్నారు.

గృహమే స్వర్గసీమ..

సుమంత్ హోమ్స్ అందుకు చిరునామా

ప్రజాశక్తి- తిరుపతి సిటి

గృహమే స్వర్గసీమ అన్నాడో మహాకవి. దానికి చిరునామాగా నిలుస్తోంది సుమంత్ హోమ్స్. మధ్య తరగతి ప్రజలు సొంతింటి కలను నెరవేర్చేందుకు అన్ని రకాల సదుపాయాలతో, సరసమైన ధరలతో సొంతింటిని సాకారం చేసుకునేందుకు సుమంత్ హోమ్స్ నిత్యం కృషి చేస్తుందని ఆ సంస్థ అధినేత కట్టా మనోహర్ తెలిపారు. తిరుపతి- రేణిగుంట రోడ్డులోని ఆటోనగర్ సమీపంలో, బ్యాంక్ ఆఫ్ బరోడాకు ఎదురుగా, నూతనంగా నిర్మిస్తున్న సిరినే విలాస్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ ప్రజల ప్రతి ఆసక్తి, ప్రాధాన్యతను అందించడం, విశ్రాంతి కార్యకలాపాల హద్దులేని రాజ్యాన్ని ప్రదర్శించడం అవసరమన్నారు. మా విల్లాస్‌లో ఈ సౌకర్యాలు మెండుగా ఉంటాయన్నారు. క్రీడా సౌకర్యాలతో చురుకైన జీవనశైలిని ఆలింగనం చేసుకోండి, ఆరుబయట వినోదం కోసం విశాలమైన పచ్చిక బయళ్ళు, చైతన్యం నింపే స్ట్రోల్స్‌ను ఆహ్వానించే సుందరమైన వాకింగ్ ట్రాక్‌లు. ఇండోర్ ఎంటర్‌టైన్‌మెంట్ కోసం, టేబుల్ టెన్నిస్ నుండి





బిలియర్డ్స్ వరకు వివిధ రకాల ఆటలలో మునిగి తేలడం, విశ్రాంతి ఆనందానికి అంతులేని అవకాశాలను అందించేలా కృషి చేస్తున్నామన్నారు. విశ్వాసం, అచంచలమైన నిబద్ధత. ఒక దశాబ్దం లోతైన డొమైన్ నైపుణ్యం, మీ జీవితానికి బలమైన పునాదిని నిర్మించడం తిరుపతి రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో విజనరీ అప్రోచ్ వారి నైపుణ్యం, ఉత్సాహం రెండింటినీ ప్రతిబింబించేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రాపర్టీస్ నమ్మకం, కస్టమర్ సంతృప్తి ఆధారంగా ఆశించదగిన ఖ్యాతిని పొందాయి. నమ్మశక్యం కాని నివాస స్థలాల నుండి కమర్షియల్ కాంప్లెక్స్‌ల వరకు, అసాధారణమైన నాణ్యతను అందించడానికి మా అంకితభావం అనేక మంది వినియోగదారుల విశ్వాసాన్ని పొందింది, ఇదే వినియోగదారుల సంఖ్యను పెంచుతోంది. హోలిసిటీ, రిలాక్స్, విశ్రాంతి పొందండి, ప్రశాంతత, విశ్రాంతి సారాంశాన్ని వినియోగదారులు అనుభవించాలని సూచించారు. అద్భుతమైన ల్యాండ్‌స్కేపింగ్‌తో సజావుగా మిళితమై ఉన్న నిష్కళంకమైన ఆర్కిటెక్చర్ అద్భుతమైన ఫ్రంట్ వ్యూతో మంత్రముగ్ధులయ్యేలా సిద్ధం చేసుకోండి. గ్రాండ్ ఎంట్రన్స్ నుండి కళ్లకు విజువల్ ఫీస్ట్‌ను రూపొందించడం ద్వారా నిశితంగా రూపొందించబడిన ముఖభాగం వరకు, ప్రతి వివరాలు ఆనందాన్ని కలిగించడానికి, స్ఫూర్తినిచ్చేలా రూపొందించబడ్డాయి అని తెలిపారు. సొంతింటి అభిరుచిగల ప్రతి ఒకరి అంచనాలకు తగ్గట్టుగా విలాస్‌లు నిర్మిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 8220637727, 7680999899 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రాజెక్ట్ లక్షణాలు

- 100శాతం వాస్తు
- సురక్షిత గేటెడ్ కమ్యూనిటీ
- భూగర్భ విద్యుత్తు
- పవర్ బ్యాకప్ ప్రొవిజన్
- ఎలక్ట్రిసిటీ పోల్స్ డిజైనర్
- సిసి కెమెరా సర్వైలెన్స్ సిస్టమ్
- అధునాతన భద్రతా వ్యవస్థ
- ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ పాయింట్లు
- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సోలార్ సెక్యూరిటీ సిస్టమ్
- రెయిన్వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్
- చెట్లతో కప్పబడిన అవెన్యూ ప్లాంటేషన్
- శుద్ధి చేసిన నీటి సరఫరా
- ప్రెజర్ పంపులు
- 24 గంటలు అంతరాయం లేని నీటి సరఫరా

న్యూ విలాస్ ప్రత్యేకతలు...

- 24/7 సెక్యూరిటీ.
- గేటెడ్ కమ్యూనిటీ.
- 90 ప్లాట్స్
- లగ్జరీ క్లబ్ హౌస్
- అవుట్ డోర్ అమేనిటీస్
- ఇండోర్ డోర్ అమెనిటీస్
- లగ్జరీ స్విమ్మింగ్ పూల్
- ప్రీమియం స్పెసిఫికేషన్
- సోలార్ పవర్‌తో కూడిన పెన్సింగ్.
- చిన్నపిల్లలకు ప్రత్యేకంగా క్రీడాప్రాంతం.
- వాకింగ్ ట్రాక్.
- ఆకర్షణీయమైన మొక్కలతో కూడిన బృందావనం.

వ్యవసాయ కుటుంబంలో పుట్టి .. చదువుల డాక్టరుగా ఎదిగి..

పిల్లల మేధోశక్తిని పెంచడంలో ఆయనకు ఆయనే సాటి

సంగరాజు భాస్కర్‌రాజు

ప్రజాశక్తి- తిరుపతి సిటి



ఆయన ఓ సాధారణ రైతు కుటుంబంలో పుట్టాడు. మారుమూల గ్రామీణ ప్రాంతంలో పెరిగారు. కుటుంబంలో కొన్ని విషాద ఘటనలు. జీవితంలో అనేక ఓడిదుడుకులు. ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడి ఇవేమి ఆయన సంకల్ప బలం ముందు నిలబడలేదు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తన లక్ష్యన్ని విడవలేదు. చదవడం రాదు అనే వారు ఎవ్వరు ఉండకుడదనే లక్ష్యం. ఆదిశగా ఆహర్నిశలు కృషి చేసి విజయం వైపు అడుగులేస్తూ, చదువుపైనే రీసెర్చ్ చేశారు. అతిసులభంగా, అర్ధవంతంగా చదువును ప్రతి ఒకరికి దగ్గర చేస్తున్నారు చదువులు డాక్టరుగా అందరికి సుపరిచితుడైన సంగరాజు భాస్కర్‌రాజు. విద్యను వ్యాపారంగా మార్చుతున్న వారికి, పిల్లలను ర్యాంకుల యంత్రాలుగా భావిస్తూ, పేరు ప్రతిష్టలకు పాకులాడే ఎంతో మందికి ఈయన ఓ ఆదర్శనీయం. న్యూ బాలాజీకాలనీలోని మేక్‌మై బేబీ జీనియస్ స్కూల్‌లో తనను కలిసిన 'ప్రజాశక్తి'తో ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. అది ఆయన మాటల్లో..

తిరుపతికి సమీపంలోని వడమాలపేటకు కూతవేటు దూరంలో ఉన్న ఓబులరాజు కండ్రిగ అనే గ్రామంలో ఎస్.వెంకటరమణ రాజు, మంగమ్మ దంపతులకు రెండో సంతానంగా సంగరాజు భాస్కర్‌రాజు జన్మించారు. వారిది పూర్తిగా వ్యవసాయ ఆధారిత కుటుంబం. భాస్కర్ రాజుకు 5 సంవత్సరాల వయస్సులో వాళ్ల తల్లి మంగమ్మ మరణించింది. అప్పటి నుంచి ఆయనకు, వాళ్ల అక్కకు అన్ని తండ్రే. తోబుట్టువు సహాకారంతో పిల్లలను పెంచి పెద్దచేశారు వెంకటరమణరాజు. 1 నుంచి 5 తరగతి వరకు వారి గ్రామానికి అనుకుని ఉన్న ఎస్‌వి పురం ప్రాథమిక పాఠశాల, 6,7 తరగతులు తిరుమణ్యం యుపి స్కూల్, 8,9,10 తరగతులు వడమాలపేట జడ్‌పి హైస్కూల్‌లో చదివారు. పదో తరగతి అనంతరం గూడూరు పాలిటెక్నిక్ కళాశాలలో డిసిఈ (డిప్లొమా) పూర్తి చేశారు. 1991 సంవత్సరం ఎస్‌వియులో బిటెక్‌లో చేరి, మొదటి సంవత్సరంలోనే కొన్ని అనివార్యకారణలతో చదువు ఆపేశారు. మొదటి నుంచి సమాజం నాకేమిచ్చింది అనేదాని కంటే సమాజానికి తాము ఏమి చేశామనే దోరణితో ఉండేవాడు. అదే ఏడాది వడమాల పేట వద్ద పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల (సప్లిమెంటరీ రాసేవారు) కోసం ప్రత్యేకంగా ట్యూషన్ ఏర్పాటు చేశారు. ఆ చుట్టుపక్కల గ్రామాల్లోని పిల్లలకు చదువుపై పెద్దగా ఆశక్తి ఉండేది కాదు. పదో తరగతి పాస్ అయితే చాలనుకునేవారు. అలాంటిది పదో తరగతి ఫెయిలైన వారికి శిక్షణ ఇచ్చి, సప్లమెంటరీ పరీక్షల్లో తన వద్ద చదువుకున్న పిల్లలు ప్రథమశ్రేణిలో పాస్ అయ్యేలా కృషి చేశారు.

హ్యాండ్‌రైటింగ్‌పై ప్రత్యేక శిక్షణ

పిల్లలు ఎంత చదువుకున్నా, ఎంత నేర్చుకున్నా... చక్కన చేతిరాత లేకపోవడంతో వారి చదుకున్నదంతా బూడిదలో పోసిన పన్నీరుగా మారుతుంది. దీన్ని గమనించిన ఆయన హ్యాండ్ రైటింగ్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. తను తెలుసుకున్న వాటిని పదిమందికి దగ్గర చేయాలనే ఆలోచన ఆయన మకాం తిరుపతికి మార్చింది. 2000 సంవత్సరంలో తిరుపతిలోని పెద్దకాపువీధి లేఅవుట్‌లోని ఓ ఇంటిలో అద్దెకు ఉంటూ, పిల్లలకు హ్యాండ్‌రైటింగ్‌పై శిక్షణ ఇచ్చేవారు. 2005లో మైకెలాజిలెవోరీ రచించిన హోల్ బ్రెయిన్ పవర్ అనే పుస్తకాన్ని చదవడం ద్వారా 10 రకాల స్లేట్ ఫ్యాటర్న్లు రూపొందించారు. తను కనిపెట్టిన స్లేట్ ఫ్యాటర్న్లు ద్వారా కుమారులు, కూమార్తెకు శిక్షణ ఇచ్చారు. మొదటిగా వారిపై దాన్ని ప్రయోగించారు. అనతికాలంలోనే వారి మేథోశక్తిని పెరగడంతో తాను విజయం సాధించారు. హ్యాండ్‌రైటింగ్‌పై వేసవి శిక్షణ తరగతులు ఇచ్చేవాడు, రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి దీన్నిపై అక్కడక్కడ శిక్షణ ఇచ్చాడు. కానీ దీనికి ఆదరణ కలగలేదు. ఐనా నిరాశ పడలేదు.

పిల్లల ఆలనపాలన ఇబ్బంది కావడంతో, తండ్రి వెంకటరమణరాజు ప్రోద్బలంతో 2009లో లక్ష్మీని వివాహం చేసుకున్నారు. వారికి మంజునాథ్ అనే కుమారుడు ఉన్నాడు. 2009-10 సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు 500 మార్కులు పైన వచ్చేవి. అంతస్థాయిలో మార్కులు రావాలంటే హ్యాండ్‌రైటింగ్ ఖచ్చితంగా ఉండాలని తల్లిదండ్రులు బావించడంతో భాస్కర్‌రాజుకు ఆదరణ పెరిగింది. దీంతో తిరుపతి వరదరాజునగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్‌లో ఆ స్కూల్ అధినేత విశ్వనాథ్‌రెడ్డి సహకారంతో మేక్‌మైబేబి జీనియస్ పేరుతో స్కూల్‌ను స్థాపించి హ్యాండ్ రైటింగ్‌కు ప్రత్యేక శిక్షణ ఇచ్చేవారు. తాను నిత్య విద్యార్థిగా ఉంటూ కుడి నుంచి ఎడమకు, ఎడమ నుంచి కుడికి, కింద నుంచి పైకి, పైనుంచి కిందకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు బాషల్లో ముత్యాలలాంటి అక్షరాలు రాయడంలో తమ పిల్లలు ప్రతిభ చూపారు. అనేక రికార్డులను సొంతం చేసుకున్నారు. తన పెద్ద కుమారుడు యశ్వంత్, కుమార్తె అశ్వినిలకు పదో తరగతి వేసవి సెలవుల్లో హ్యాండ్‌రైటింగ్ శిక్షణ ఇచ్చారు. కుమార్తె అందులో అత్యంత ప్రతిభ చూపడంతో గిన్నీస్‌బుక్, వండర్‌బుక్, లిమ్కాబుక్ ఆఫ్ రికార్డు వంటి అనేక రికార్డులను కైవాసం చేసుకుంది. ఈ దిశగా 32 రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. తన చిన్న కొడుకు మంజునాథ్ సైతం అనేక రికార్డులను సొంతం చేసుకున్నాడు. సుమారు 13 రికార్డులను కైవాసం చేసుకున్నాడు. అప్పటికే చదువుపై సుదీర్ఘ రీసెర్చ్ చేసిన ఆయన చదువుల డాక్టరుగా పేరుగడించారు. అనతీకాలంలోనే ఆదరణ మరింత పెరగడంతో అన్నారావు సర్కిల్ సమీపంలో 2014లో బాస్కర్‌రాజు ఎడ్యుకేషనల్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంబించారు. అందరికి హ్యాండ్‌రైటింగ్‌లో శిక్షణను ప్రారంభించారు. వీళ్లకు చదువు రాదు, వీళ్లు చదువుకు పనిరారు, వీళ్లకు చదువు చెప్పలేము అనే వాళ్లను అక్కను చేర్చుకుని వారిని ప్రతిభవంతులుగా తీర్చిదిద్దడంలో ఆయనకు ఆయనే సాటి. 2009 నుంచి తాను రూపొందించిన ప్యాటర్న్లకు పేటెంట్ హక్కు కావాలని దరఖాస్తు చేసుకుంటే అనేక అడ్డంకులు వచ్చాయి. వాటన్నిటిని ఎదుర్కొని ఎట్టికేలకు 2023 ఏఫ్రిల్ 13వ తేది పేటెంట్ హక్కును సాధించారు. హ్యాండ్‌రైటింగ్ ఎందుకు పనికిరాదు అన్న సమాజంలోనే దాన్ని విలువను భాస్కర్‌రాజు చాటి చెప్పడంతో ప్రస్తుతం ఆయనకు రాష్ట్ర వ్యాప్తంగా ఆహ్వానాలు అందుతున్నాయి. సుదూర ప్రాంతల నుంచి తన వద్దకు శిక్షణ తీసుకునేందుకు పోటీ పడుతున్నారు. తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయరైన భూమన అభినయ్‌రెడ్డి సైతం భాస్కర్‌రాజు గురించి విని, ఆయన వద్ద శిష్యరికం చేసి, మూడు బాషల్లో కుడి, ఎడమ చేతులతో ముత్యాలాంటి అక్షరాలు రాసేలా తర్ఫీదు పొందడం గమనార్హం. రోజు రోజుకు మరింత ఆదరణ పెరగడంతో న్యూ బాలాజీకాలనీలో గత ఏడాది ఎంఎంబిజి రెండోవ బ్రాంచిని ప్రారంబించారు. తనకు తెలిసింది, పది మందికి నేర్పించి, సమాజంలో చదువు పట్ల ఆశక్తి పెంచి, ప్రతి ఒకర్ని మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రస్తుతం వేసవి సెలవుల్లోనూ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఉచితంగా ప్రతి ఆదివారం శిక్షణ ఇస్తున్నారు. దీనికి హజరైన వారికి మెటిరియల్స్, మై ఏఐ టీచ్చర్ యాప్‌ను ఉచితంగా అందిస్తున్నారు.

భవిష్యత్తు కార్యచరణ...

విద్యార్థులు ఏడాది మారేకుంది తరగతులు మారుతున్నా కనీసం 50శాతం మందికి చదవడం, రాయడం రావడం లేదు. చదవడం రాదు అనే వారు ఎవ్వరు ఉండకుడదనే లక్ష్యంతో దీ అలకన్ రీడ్ కల్లబ్‌ను ఏర్పాటు చేసి, ఎవ్వరైనా తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషలోల చదవడం, రాయడం నేర్చుకోవాలనుకునే వారికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో క్లాసులు చెప్పం ద్వారా వారిని ప్రతిభవంతులుగా చేయాలనే లక్ష్యంతో ముందుకు కెళ్లుతున్నారు. విద్య ద్వారా డబ్బును సంపాదించడం కాదు. విద్య ద్వారా విజ్ఞానాన్ని అందించాలనే ధ్యేయంతో ముందుకెళ్లుతున్న ఆయనకు అభినందనలు.


ఎస్వీయూలో అడ్డగోలుగా చెట్లు నరికివేత

తీవ్ర స్థాయిలో మండిపడ్డ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు
పట్టించుకోని వర్సిటీ ఉన్నతాధికారులు


విసి ఛాంబర్ ఎదుట విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత వారం రోజులుగా 2023లో విసిగా ఉన్న ఆచార్య రాజారెడ్డి పేరు మీదుగా చెట్ల నరికివేత ఆర్డర్ తీసుకొని అడ్డగోలుగా వర్సిటీ క్యాంపస్లో చెట్లను అడ్డగోలుగా నరికి వేయడంతో విద్యార్థులు, విద్యార్థులు సంఘాలు భగ్గుమన్నాయి. గురువారం ఉదయం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేసి, వర్సిటీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన తర్వాత కూడా శుక్రవారం రెండవ రోజు ఉదయం వర్సిటీ క్యాంపస్లో చెట్లను అడ్డగోలుగా నరకడంతో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు తీవ్రస్థాయిలో మండిపడి పరిపాలన భవనంలోని విసి, రిజిస్ట్రార్ ఛాంబర్లను ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నేత అక్బర్, ఏఐఎస్ఎఫ్ నేత చిన్నాలు మాట్లాడుతూ వర్సిటీ క్యాంపస్లో పచ్చగా ఉన్నటువంటి చెట్లను నరికి వేయడంపై వర్సిటీ అధికారులు స్పందించుకోవడం తీవ్ర బాధాకరమైన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఆర్డర్ను నేటి ప్రభుత్వంలో ఉన్నతాధికారులు చూసుకోకుండా అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. వర్సిటీ ఇంజనీర్ గత ప్రభుత్వంలో అడ్డగోలుగా నియమింపబడ్డారని, అర్హత లేకుండా వర్సిటీ ఇంజనీర్ గా కొనసాగించడం దారుణం అన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జన్మభూమి, పచ్చదనం- పరిశుభ్రత వంటి కార్యక్రమాలు ప్రతి రెండవ, మూడవ శనివారం నిర్వహిస్తూనే మరొక వైపు క్యాంపస్లో ఉన్నటువంటి చెట్లను నరకడం విడ్డూరంగా ఉందన్నారు. వర్సిటీ క్యాంపస్లో పచ్చదనం పరిశుభ్రత, పర్యావరణాన్ని కాపాడవలసిన ఉన్నతాధికారులు చెట్లను నరికేందుకు ఆర్డర్ ఇవ్వడం గత పాలకుల విచక్షణ రాహిత్యానికి అడ్డగోలు పాలనకు నిదర్శనమని ఆక్రోశించారు. ఒకవైపు వర్సిటీ ఉన్నతాధికారులు సేవ్ ఇండియా, సేవ్ ట్రీస్, పచ్చదనం పరిశుభ్రత వంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే మరొకవైపు చెట్లను నరుకుతుంటే చూస్తూ మిన్న కుండిపోవడం దారుణం అన్నారు. వెంటనే వర్సిటీలో ఈ ఆక్రమం, దారుణాన్ని నివారించకపోతే రాష్ట్రస్థాయిలో అఖిలపక్ష విద్యార్థి సంఘాలతో కలుపుకొని తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు. స్పందించిన రిజిస్ట్రార్ భూపతి నాయుడు మాట్లాడుతూ యూనివర్సిటీలో అక్రమంగా, అన్యాయంగా ఏ పని చేసిన యూనివర్సిటీ సహించలేదని, అలాంటిది చెట్లను అన్యాయంగా నరికి వేస్తే వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యార్థుల సమక్షంలో హామీ ఇచ్చారు. మరోపక్క యూనివర్సిటీ పరిరక్షణ కోసం విద్యార్థి సంఘాలుగా ఎంతటి పోరాటాలకైనా సంసిద్ధంగా ఉంటామని వారు రిజిస్ట్రార్ కు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు, చంద్ర రంజిత్, యువ, వినోద్, నరేంద్ర, వీరేష్ లు, విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.

శెట్టిపల్లి చేపల చెరువు ద్వారా కార్పొరేషన్‌కు
రూ. 25.50 లక్షల ఆదాయం



ప్రజాశక్తి తిరుపతి టౌన్: తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని శెట్టిపల్లి చేపల చెరువు, చక్రాల గుంటకు శుక్రవారం నిర్వహించిన బహిరంగ వేలంపాట ద్వారా 25.50 లక్షల రూపాయలు నగరపాలక సంస్థకు ఆదాయం వచ్చినట్లు కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థలో ఇటీవల విలీనమైన శెట్టిపల్లిలోని చేపల చెరువు, చక్రాలబండ గుంటకు శుక్రవారం వేలం పాట నిర్వహించామని అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో శుక్రవారం ఉదయం జరిగిన బహిరంగ వేలంలో మునిశేఖర్, మహేష్, హరీష్ లు ఒక్కొక్కరు పది లక్షల రూపాయలు డిపాజిట్ మొత్తం చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొన్నారు. ఈ పాటలో హరీష్ 25.40 లక్షల వరకు పాడగా, ఏం మహేష్ యాదవ్ 25.50 లక్షల రూపాయలతో హెచ్చు పాటదారునిగా నిలిచి పాట దక్కించుకున్నారని తెలిపారు. దీంతో నగరపాలక సంస్థకు 25.50 లక్షల రూపాయలు ఆదాయం వచ్చిందని కమిషనర్ తెలిపారు. హెచ్చు పాటపాడిన వారు 15 రోజుల లోపల సగం వేలం మొత్తాన్ని చెల్లించి, మిగిలిన మొత్తాన్ని మరో 15 రోజుల లోపల చెల్లించాలని తెలియజేశారు. కార్పొరేషన్ నిబంధనలు మేరకు మాత్రమే లీజు దారుడు నడుచుకోవాలని నిబంధనలు అతిక్రమించినచో లీజు రద్దు చేయబడునని మరియు వారు కట్టిన డిపాజిట్ తిరిగి చెల్లించబడదని తెలిపారు. శెట్టిపల్లి పంచాయతీ కార్పొరేషన్‌లో విలీనమైన తర్వాత మొట్టమొదటి పర్యాయం ఈవేలంపాట నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వేలంపాటలో ఉప కమిషనర్ అమరయ్య, రెవెన్యూ ఆఫీసర్ కెఎల్.వర్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జ్యోతిష్ రెడ్డి, నవీన్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నిరసన

ప్రజాశక్తి- సత్యవేడు

పేరుకు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కానీ సొంత భవనం లేదు.. ఉన్న భవనం ఉరుస్తోంది.. కనీస స్థలం లేదు.. కానీ దాదాపు 110 మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న దుర్భర స్థితిలో ఉన్నారంటూ శుక్రవారం సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం ఎదుట విద్యార్థి సంఘాలు నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ కార్యదర్శి మురళి, ఏఐవైఎఫ్ జిల్లా ఉప కార్యదర్శి టి.నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం శిథిలావస్థకు చేరిందని, వర్షం పడితే తరగతి గదుల్లో ఉరుస్తోందని తెలిపారు. వెంటనే నూతన భవన నిర్మాణానికి స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టి విద్యార్థుల భద్రతకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మాట్లాడుతూ అప్పుడప్పుడు పెచ్చులు ఊడి తమపై పడుతున్నాయని ఎప్పుడు ఏ ప్రమాదంలో జరుగుతుందోనని భయపడుతూ తరగతి గదుల్లో పాఠాలు వింటున్నామని తెలిపారు. ఇకనైనా మా సమస్యలను పట్టించుకొని కళాశాల నిర్మాణానికి స్థలం కేటాయించి నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు.



లెక్చరర్‌ని ఏర్పాటు చేయండి: ఏఐఎస్ఎఫ్

ప్రజాశక్తి - క్యాంపస్ : స్థానిక తిరుపతిలోని పద్మావతి డిగ్రీ కాలేజ్‌లో బిఏ సోషల్ వర్క్ విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలనీ ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణమ్మకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, బీసీ విద్యార్థి నాయకుడు తిరుమలేష్ మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా బీఏ సోషల్ వర్క్ విద్యార్థులకి ఒక సబ్జెక్ట్‌ని చెప్పడానికి కోకిలకి బాధ్యత ఇచ్చారు, కానీ ఆమె క్లాస్ లకి వెళ్లకుండా, పాఠాలు చేపలేదని విద్యార్థులు కళాశాల ఉన్నత స్థాయి అధికారులకి అనేక సార్లు వినిపించిన పరిష్కారం చేస్తామంటున్నారు, కానీ ఇంత వరకు ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా, ఆమె స్థానంలో మరొకరిని నియమించకుండా విద్యార్థులకి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఆ లెక్చరర్‌ని విద్యార్థులు వెళ్లి మేడం మీరు క్లాస్ కి వచ్చి సిలబస్ పూర్తి చేయండి అని అడిగితే వస్తా వెళ్ళండి, అయినా మీకు చదువు ఎందుకు, మీకు చెప్పినా, గోడకు చెప్పినా ఒకటే అని విద్యార్థులని అసభ్యకరంగా మాట్లాడుతూ దాదాపుగా మూడు నెలలు అవుతున్న కనీసం పది శాతం కూడా సోషల్ వర్క్ సబ్జెక్టు సిలబస్ పూర్తి చేయలేదంటే ఆమె ఏవిధంగా పని చేస్తుందో అర్థమవుతోందని అన్నారు. విద్యార్థులు అనేకసార్లు డిపార్ట్మెంట్ హెడ్ దృష్టికి తీసుకెళ్లినా ఆ అధ్యాపకులకు మద్దతుగా నిలిచి విద్యార్థుల జీవితాలు నాశనం చేస్తున్నారన్నారు. సెప్టెంబర్ 3 వ తేదీ లోపు సమస్యను పరిష్కారం చేసి విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని అదనంగా మరొక లెక్చరర్‌ని సోషల్ వర్క్ సబ్జెక్టు ఏర్పాటు చేయాలనీ కోరారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాల గేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు నవీన్, ప్రవీణ్, వినయ్, విద్యార్థినిలు పాల్గొన్నారు.



వసతి గృహ నిర్మాణాలకు భూమిపూజ



ప్రజాశక్తి - క్యాంపస్ : యోగాదా సత్సంగ్ ధ్యానమండలి ఆధ్వర్యంలో నలందనగర్‌లోని యోగాధా సత్సంగ్ సొసైటీ ఆఫ్ ఇండియా రాంచి నుంచి విచ్చేసిన మాధవానందగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఎస్ ధ్యాన మందిరంకు కావలసిన స్థలంను ఎస్వీ యూనివర్సిటీ టీచర్స్ కో-ఆపరేటివ్ హౌస్ సొసైటీ వారు ఇవ్వడం జరిగిందని సాంఘిక శాస్త్రం విభాగం ఆచార్యులు పుత్తా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ వసతి గృహం దాదాపు 6వేల స్క్వేర్ ఫీట్ నందు ధ్యాన మందిరం, అందులో కావాల్సిన వసతులను, 300 స్క్వేర్ ఫీట్‌లో విశ్రాంత అతిథి గృహాలకు నిర్మించేందుకు భూమిపూజ శంకుస్థాపన చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ ధ్యాన మందిరం, సముదాయ నిర్మాణం కొరకు దాదాపుగా ఒక కోటి 50లక్షలకు పైగా భక్తులు విరాళంగా ఇచ్చారని వివరించారు. శ్రీశ్రీ పరమహంస యోగానంద ఒక యోగి జీవిత ఆత్మ కథ రచయిత గారి ఆశయాలకు అనుగుణంగా ఈ ధ్యాన మందిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. దీనిని వైఎస్ఎస్ భక్తులు, ఇతర ప్రజలు ధ్యాన మందిరంను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పుత్తా రాజశేఖర్ రెడ్డి, ఇతర అధ్యాపకులు, వైఎస్ఎస్ భక్తులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను తనిఖీ చేసిన కలెక్టర్


ప్రజాశక్తి తిరుపతి టౌన్

సెప్టెంబర్ 1 వ తేదీన నిర్వహించనున్న యుపిఎస్సి నేషనల్ డిఫెన్స్ అకాడమి అండ్ నావెల్ అకాడమి పరీక్ష కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్ష 2024 పరీక్షా కేంద్రాలలోని ఏర్పాట్లను అబ్జర్వర్ బ్రజిలాల్ మీనా, అడిషనల్ కమిషనర్, కమిషనర్ ఆఫ్ సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీస్ టాక్సెస్ తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 వ తేదీన యుపిఎస్సి ఆధ్వర్యంలో జరగనున్న నేషనల్ డిఫెన్స్ అకాడమి అండ్ నావెల్ అకాడమి 2024 పరీక్షలు గణితం పేపర్ ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంట వరకు, మధ్యాహ్నం సెషన్ జనరల్ ఎబిలిటీ పేపర్ 2 గంట నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. అలాగే కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్ 2024 పరీక్షలకు సంబంధించి ఇంగ్లీష్ పేపర్ ఉదయం 9 నుండి 11 గంటల వరకు, జనరల్ నాలెడ్జ్ పేపర్ మధ్యాహ్నం 12 నుండి 2 గంటల వరకు ఉంటుందన్నారు. అలాగే ఎలిమెంటరీ గణితం మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంట ల వరకు ఉంటుందని తెలిపారు. తిరుపతిలో మూడు పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తున్నామని, ఈ పరీక్షలను ఉదయం, మధ్యాహ్నం నిర్వహించనున్నారని, 821 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు గదులు, త్రాగు నీరు, లైటింగ్ తదితర వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదని తెలిపారు.

శ్రీకాళహస్తి రూరల్ ఎస్ఐగా నరసింహారావు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి రూరల్ : శ్రీకాళహస్తి రూరల్ ఎస్సైగా నరసింహారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధుల్లో చేరిన ఆయనకి స్టేషన్ సిబ్బంది సాదరంగా ఆహ్వానించి అభినందలు తెలిపారు. సాధారణ బదిలీలలో భాగంగా తడ నుండి రూరల్ పోలీస్ స్టేషన్‌కి వచ్చారు. శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు.


సొంతింటి కల ప్రకృతి అండ్ డెవలపర్స్‌తోనే సాధ్యం





ప్రజాశక్తి- తిరుపతి సిటీ: సొంతింటి కల సహకారం ప్రకృతి బిల్డర్స్ అండ్ డెవలపర్స్‌తోనే సాధ్యమని ఆ సంస్థ డైరెక్టర్, మార్కెటింగ్ కె.శ్రీనివాసులు తెలిపారు. ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో తిరుపతి కార్పొరేషన్ సమీపంలో నలంద, నగర్, విద్యానగర్ కాలనీ, తుమ్మలగుంట దగ్గర ఏర్పాటు చేసిన ప్రకృతి డెవలపర్స్ కార్యాలయంలో ఆయన 'ప్రజాశక్తి' తో మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలతో అన్నిరకాల వసతులతో తిరుపతి సమీపంలో అందరికీ అందుబాటు ధరలో మెజిస్ట్రిక్‌పేరుతో 'షాంగ్రిల' విశాల ప్రదేశంలో అద్భుతమైన ముఖద్వారంతో కొత్త అపార్టుమెంట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. మల్టీపర్పస్ హాల్, చిన్నారులకు ఆకట్టుకునే ఆటస్థలం, సూపర్‌మార్కెట్, క్లబ్‌హౌస్, రిసిప్షన్, సిసి కెమెరాల పర్యవేక్షణ గదులు, ఇండోర్ గేమ్స్, యోగా హాల్, బ్యాంకెట్ ఇండోర్, అవుట్ డోర్ ఏరియా, పార్టీ హాలు, మెయింటెనెన్స్ రూమ్, కారు వాస్ ప్రాంతం, డ్రైవర్లకు ప్రత్యేకమైన గదులు, బాస్కెట్ బాల్, బాడ్మింటన్ కోర్టు, క్రికెట్ నెట్స్, మల్టీ స్లీపింగ్ ఏరియా, స్విమ్మింగ్ పూల్ విత్ డెక్, అవుట్‌డోర్ జిమ్, అబ్బురపరిచే పార్కులతో తీర్చిదిద్దినట్లు తెలిపారు. తిరుపతిలో మెరుగైన జీవన శైలికి అనువుగా కొత్త విధానాలతో రూపొందిస్తామన్నారు. నగరం నడిబొడ్డున ఇటు రైల్వే స్టేషన్ బస్టాండ్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు అతి సమీపంలో ఉండటంతో అందరికీ అందుబాటులో ఉండేవిధంగా అత్యాధునిక సౌకర్యాలతో రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. కార్పొరేట్ తరహాలో అందరూ కోరుకునే ఈ విధంగా అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు 100 శాతం వాస్తు ప్రకారం ప్రశాంత జీవితాన్ని గడపడానికి సువిశాలమైన ప్రదేశాన్ని పెంచుకునే నిర్మించామని తెలిపారు. 6 ఏకరాల్లో 5 బ్లాకులు, 8 ఫ్లోర్లలో 464 ప్లాట్స్ నిర్మించామన్నారు. కొత్త ల్యాండ్ మార్క్ ఇన్ క్లబ్ హౌస్ ఆమ్యూనిటీస్ వరల్డ్ క్లాసు అమ్యూనిటీస్ 2 బెడ్ రూమ్, ఫోర్ బెడ్ రూమ్, డూప్లెక్స్, 3 బెడ్ రూమ్‌కి బుకింగ్ ప్రారంభించామని నగర ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని జీవితాన్ని సుఖమయం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు బుకింగ్ కోసం సెల్ నెంబర్లు 92466 64488 సంప్రదించాలని కోరారు.











ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో యుపి మంత్రి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలోని దామా అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని ఉత్తరప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి సూర్య ప్రతాప్ సాహి పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో రైతు ఆచరిస్తున్న భూమిని తక్కువగా దునడం, పంట వ్యర్థాలతో భూమిని కప్పి ఉంచడం, ఏటీఎం మోడల్, దేశి వర్మీ కంపోస్ట్ తయారీ, పట్టుపురుగుల పెంపకం, దేశి ఆవులు, ప్రకృతి వ్యవసాయంలో చీడపీడల నివారణకు ఉపయోగించే కషాయాలు తయారు గురించి మంత్రి ఆసక్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. దామా అయ్యప్ప నాయుడు ఆచరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పైన వ్యవసాయశాఖ మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులతోపాటు ప్రకృతి వ్యవసాయ డిపిఎం షణ్ముగం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, డబ్ల్యు ఓఆర్‌డి స్వచ్ఛంద సంస్థ డాక్టర్ గంగాధరం, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం ప్రభుత్వ వ్యవస్థల సమిష్టి బాధ్యత: ఎమ్మెల్యే ఆరణి



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ అండ్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ప్రివెంటివ్ అండ్ సోషల్ మెడిసిన్ సంయుక్తంగా ప్రజాఆరోగ్య జాతీయ సదస్సు నిర్వహించాయి. ఎస్వీ మెడికల్ కాలేజీలో రెండో రోజు శుక్రవారం సదస్సును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రజలు మరింత శ్రద్ధ చూపాలని కోరారు. జంతువుల నుంచి సంక్రమించే వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. కోవిడ్ మహమ్మారి సృష్టించిన విషాదాన్ని సమిష్టిగా అధిగమించిన ఆనందం ఎక్కువ సమయం నిలవకుండా ప్రస్తుతం మంకీ పాక్స్ ప్రపంచ దేశాల్లో విస్తరిస్తోందని ఆయన తెలిపారు. తమ వద్దకు వచ్చే రోగుల పట్ల డాక్టర్లు మరింత మనవతా దృక్పథంతో వ్యవహరించాలని ఆయన కోరారు. ప్రజా



ఆరోగ్యం అన్ని వ్యవస్థల సమన్వయంతో సాధ్యమని ఆయన అన్నారు. కాగా 2047 వికసిత భారత్ లక్ష్యంగా వ్యాధి రహిత భారత్‌గా దేశాన్ని నిలిపేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోది లక్ష్యం నిర్ధేశించారని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాధుల నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు తీసుకుంటున్నారని ఆయన చెప్పారు. కోవిడ్ మహమ్మారి నియంత్రణకు అన్ని దేశాలు తమ వ్యవస్థలు సమిష్టిగా పని చేయించి నిలువరించగలిగాయని ఆయన తెలిపారు. ప్రజా ఆరోగాన్ని కాపాడటంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం మరింత కీలకపాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. వ్యాధి వచ్చాక నయం చేయడంపై దృష్టి సారించడం కన్నా రాకుండా ఏమి చేయాలనేదానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం కోరారు. ప్రజలు కూడా వ్యాధుల పట్ల అప్రమత్తతో ఉండాలని ఆయన కోరారు. ఎస్వి ఎంసి హెల్త్ బులిటెన్‌ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రుయా సూపరిండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు, ఎస్వీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పదో రోజు వంటావార్పుతో నిరసన



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: శ్రీవారి మెట్లు మార్గంలో ఉండే చిరువ్యాపారస్తుల న్యాయమైన కోర్కెలను తీర్చాలని కోరుతూ తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన భవనం ఎదుట గత పది రోజుల నుండి ఆందోళన చేస్తున్నారు. శుక్రవారం వంట వార్పుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర, ఆర్.లక్ష్మి మాట్లాడుతూ దీక్షలు చేపట్టి నేటికి పది రోజులు అవుతున్న టిటిడి యాజమాన్యం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబాల్లో పడుతున్న బాధలు వ్యక్తపరచడానికి వాళ్ళ పిల్లలు మహిళలు వచ్చి మద్దతు ప్రకటించి దీక్షలో కూర్చొనా టిటిడికి కనికరం లేకుండా పోయిందన్నారు. వారు అనేక సందర్భాలుగా శ్రీవారి మెట్లు భక్తులకు అనేక సేవాకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఎర్రచందనం దొంగలను పట్టించడంలో, సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో, వీరి పాత్ర మరువలేనిదని అన్నారు. దాదాపు 31 కుటుంబాలు దీని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు. పులి వచ్చిందని పేరుతో టిటిడి యాజమాన్యం వీరందరూ నోట్లో మట్టి కొట్టిందని ఇది చాలా దారుణమన్నారు. తక్షణమే సమస్యను పరిష్కరించి వారందరికీ శాశ్విత మార్గాలను చూపాలని, వారి కుటుంబాలు రోడ్డు పడకుండా చూడాలని టిటిడి యాజమాన్యానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుగంధర్, చిట్టిబాబు, మల్లికార్జున, లోకనాథం, చిరంజీవి, నరసింహ, మళ్లీసోను మొగిలి అప్ప, రాంబాబు, గణేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిసల్వకండి: తహశీల్దార్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లు, వ్యసనాలకు బానిస కాకుండా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తహశీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం పుత్తూరు మునిసిపాలిటీ పరిధిలోని చిన్నారాజు కుప్పం యానాది కాలనీలో తహశీల్దారు వెంకటేశ్వర్లు అధ్యక్షతన పౌరుల హక్కుల గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామసభలో తహశీల్దార్ మాట్లాడుతూ కులవివక్షపై ఏమైన సమస్యలు వెంటనే పరిష్కారం చేస్తారని తెలిపారు. ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టీలు మంచి అవకాశాలును కల్పిస్తున్నందు పిల్లలను బాగా చదివించాలని కోరారు. ఎటువంటి చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని, భవిష్యత్‌లో మంచి ఉద్యోగాలు పొంది మంచిగా జీవించాలని, జీవితంలో స్థిరపడాలని కోరారు. కాలనీ వాసులకు దారి సమస్య ఉందని గ్రామస్తులు తెలిపడంతో దారి సమస్యను కూడా పరిష్కారం చేస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇంచార్జీ ఎంఆర్‌ఐ జి.గురుస్వామి, విఆర్‌ఒ అరుణ, సాంఘిక సంక్షేమశాఖ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ హేమలత, పోలీస్‌శాఖ, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, గ్రామస్తులు హాజరయ్యారు.

ఎస్టీల శ్మశాన వాటిక సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి- కోట: గత ఎన్నో సంవత్సరాల నుంచి స్మశాన వాటిక లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ కటారి జయరావు తక్షణమే స్మశాన వాటిక సమస్యకు పరిష్కారం చేయడం జరిగింది. కోట మండలం చిట్టేడు పంచాయతీలో ఎంతో కాలంగా సమస్యాత్మకంగా మారి పరిష్కారానికి నోచుకోని స్మశాన వాటిక సమస్యకు తహశీల్దార శుక్రవారం తక్షణమే పరిష్కారం చూపారు. స్మశాన వాటిక కొరకు అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ఉపయోగం లేకుండా పోయిందని, ప్రస్తుతం కోట తహసీల్దార్ దృష్టికి రాగా అధికారులు విచారణ చేసి గ్రామస్తులతో చర్చించి శాశ్వతమైన స్మశాన స్థలాన్ని కేటాయించి సమస్య పరిష్కారాన్ని ఏర్పాటు చేశారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



చెత్త తొలగించలేక కుండీలను కూల్చారా?

ఇంటింటి చెత్త సేకరణకు శ్రీకారం చుట్టారా?

ఎవరు తొలగించారో తెలీదు: అధికారులు

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం):

ప్రజారోగ్యం దృష్ట్యా స్థానికంగా ప్రజలు ఉపయోగించే వ్యర్థాలను చెట్టకుండీల ద్వారా సేకరించి చెత్త నుంచి సంపద కేంద్రాలకు తీసుకెళ్లి ప్రయోజన కార్యక్రమాలకు వినియోగించాల్సి ఉంది. అయితే అందుకు భిన్నంగా ప్రజాధనంతో ప్రజా ప్రయోజనార్థం నిర్మించిన చెత్తకుండీలను ఉన్నఫలంగా తొలగించేశారు. ఇదంతా ఎక్కడ అనుకుంటున్నారా... మంగళం పరిధిలోని ఉమ్మడి శెట్టిపల్లె పంచాయతీలో విభజింపబడ్డ పంచాయతీల్లో తంతు.

ఉమ్మడి శెట్టిపల్లె పంచాయతీని 2020లో రాష్ట్ర ప్రభుత్వం ఐదు పంచాయతీలుగా విభజన చేసింది. శెట్టిపల్లి, సప్తగిరికాలనీ, రణధీరపురం, మంగళం క్వార్టర్స్, తిరుమల నగర్ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. అయితే పంచాయతీలు విభజింపబడ్డ స్థానికంగా ఉన్న హాబిడేషన్లో నుండి ఉమ్మడి శెట్టిపల్లె పంచాయతీ ఉండే సమయంలో ఏర్పాటు చేసిన చెత్త కుండీలను స్థానికంగా నివాసం ఉన్న ప్రజలు వినియోగించుకుంటూ వస్తున్నారు. ఈక్రమంలో విభజింపబడ్డ పంచాయతీల్లో పారిశుధ్య సిబ్బంది చెత్త



సేకరించడానికి వ్యయప్రయాసలు పడాల్సి వచ్చేది. పంచాయతీల భూభాగంలో ఏర్పాటు చేసిన చెత్తకుండీలను శుభ్రం చేసే క్రమంలో ఆ కాలనీలో వారు ఈ చెత్తకుండీని వినియోగించకూడదని చిన్నపాటి వాగ్వాదాలు ఇటీవల చోటు చేసుకున్నాయి. ఈ



నేపథ్యంలోనే ప్రజాధనంతో ఏర్పాటు చేసిన చెత్తకుండీలను ఉన్నఫలంగా తొలగించేశారు. చెత్త కుండీలను తొలగించిన ప్రాంతంలో స్థానికంగా నివాసమున్న ప్రజలు చెత్త వేస్తున్నారు.

ఏ ప్రయోజనం ఆశించి తొలగించారో.....

చెత్త కుండీలను తొలగించడానికి ఈ కారణాలను అధికారులు తెలపడం లేదు. ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం గత ప్రభుత్వం నుండి అమలులోకి వచ్చింది. దీనికోసం ప్రత్యేక వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రజాప్రయోజనార్థం ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ఉపయోగపడేలా ఉండాలి కానీ, ప్రజాధనాన్ని దుర్వినియోగపరిచేలా ఉండడం పలు విమర్శలకు తావిస్తోంది.

ఎవరు తొలగించారో విచారిస్తాం.....

మంగళం పరిధిలో చెత్తకుండీల తొలగింపుపై తమకు ఎలాంటి సమాచారం లేదని, ఎవరు తొలగించారన్న దానిపై విచారణ చేస్తాం. ఇంటింటి చెత్త సేకరణ కోసం ప్రతి ఇంటికి చెత్త బుట్టలను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంచాం. కానీ చెత్తకుండీలను తొలగించాలని ఎక్కడ ఆదేశాలు లేవు. దీనిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకుంటాం.


- రమేష్, ఎంపీడీవో, తిరుపతి రూరల్ మండలం

మహనీయుడు మోటూరు

సంపాదకునిగా, రాజకీయ నేతగా మంచి గుర్తింపు

> ఎం.హెచ్ అనే రెండక్షరాలతో నిలిచిపోయిన ఆ మనిషి ఉద్యమాల మార్గదర్శి, అక్షరాల రూపశిల్పి. ఆశయాలనూ ఆచరణనూ మేళవించిన అరుదైన అనుభవం ఆయనది. రాజీ పడని సిద్ధాంతబలం, కట్టు తప్పని పట్టుదల, ప్రమాణాలకు ప్రతిరూపమైన ప్రయాణం మోటూరుది. ప్రచార పటాటోపం లేని ప్రతిభ, ప్రజాసేవ ఆయన స్వంతం. సమాజంలో పదవుల కోసం పాకులాట, సంపదలకై వెంపర్లాట, అసహన దూషణలూ నీతిమాలిన మీడియా ధోరణులు ప్రబలుతున్న ఈ రోజున మోటూరు విలక్షణమైన ఆదర్శంగా గోచరిస్తారు. ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితం, సంపాదక కృషి, పార్లమెంటరీ ప్రస్థానం, నిరాడంబరత్వం, నిబద్ధత మార్గదర్శకమవుతాయి.

తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ మహత్తర పురోగమనానికీ ఆటుపోట్లకూ పునర్నిర్మాణాలకూ సారథ్యం వహించిన పెద్దలలో ప్రముఖ స్థానం వహించిన నేత మోటూరు హనుమంతరావు. ఎం.హెచ్ అనే రెండక్షరాలతో నిలిచిపోయిన ఆ మనిషి ఉద్యమాల మార్గదర్శి, అక్షరాల రూపశిల్పి. ఆశయాలనూ ఆచరణనూ మేళవించిన అరుదైన అనుభవం ఆయనది. రాజీ పడని సిద్ధాంతబలం, కట్టు తప్పని పట్టుదల, ప్రమాణాలకు ప్రతిరూపమైన ప్రయాణం మోటూరుది. ప్రచార పటాటోపం లేని ప్రతిభ, ప్రజాసేవ ఆయన స్వంతం. సమాజంలో పదవుల కోసం పాకులాట, సంపదలకై వెంపర్లాట, అసహన దూషణలూ నీతిమాలిన మీడియా ధోరణులు ప్రబలుతున్న ఈ రోజున మోటూరు విలక్షణమైన ఆదర్శంగా గోచరిస్తారు. ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితం, సంపాదక కృషి, పార్లమెంటరీ ప్రస్థానం, నిరాడంబరత్వం, నిబద్ధత మార్గదర్శకమవుతాయి. దశాబ్దాల పాటు ఆయన నాయకత్వంలో నడచిన నాటి నాయక శ్రేణికీ, తదుపరి తరంలో తనతో సన్నిహితంగా మసలిన మాలాంటివారికీ కూడా ఆయన జ్ఞాపకం ఒక చెరగని ఉత్తేజం. అంత సుదీర్ఘ కాలం కమ్యూనిస్టు ఉద్యమ నాయకత్వంతో పాటు కమ్యూనిస్టు పత్రికల నిర్వహణతోనూ అంతగా పెనవేసుకుపోవడం మోటూరుకే చెల్లింది.



నిర్బంధాలు, నిషేధాల మధ్యనే..

అక్టోబరు విప్లవంతో పుట్టానని సగర్వంగా చెప్పుకునే మోటూరు గుంటూరు ఎ.సి కాలేజీలో చదువుతున్నప్పుడే కమ్యూనిస్టు అయ్యారు. అది బ్రిటిష్ పాలనలో ఆ పార్టీపై నిషేధం వున్న కాలం. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్, బాట్లీవాలా వంటి వారు వచ్చినపుడు ఆయన గది ఆశ్రయమైంది. చిన్న వయసులోనే వున్న కొద్ది పొలం అమ్మి గుంటూరులో 'సిటీ స్టూడెంట్స్ ఎంపోరియం' పేరిట పుస్తకాల షాపు పెడితే దానిపైనా సిఐడిలు దాడిచేశారు. అక్కడి నుంచి ఎలాగో తప్పించుకున్నారు. ఉత్తరోత్తరా మోటూరు ఉదయంగా మహిళా ఉద్యమ పతాకమెగరేసిన ఉదయలక్ష్మిని సంస్కరణ వివాహం చేసుకోవడం, కమ్యూనిస్టు పార్టీలో సభ్యులవడం 1937 లోనే జరిగాయి. లావు బాలగంగాధరరావు వంటి వారు సమకాలీనులైతే సుందరయ్య బయిట నుంచి వచ్చి వెళ్లేవారు. మాకినేని బసవపున్నయ్య నుంచి మోటూరు గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బాధ్యత తీసుకున్నారు. 1942 వరకూ పార్టీపై నిషేధం, నిర్బంధం మధ్యనే ఉద్యమాన్ని పెంపొందించేందుకు కృషిచేశారు. క్షేత్రస్థాయి ఉద్యమ నిర్మాణం, నాయకత్వంతో పాటు పత్రికా రచన, కళా సాహిత్యంలోనూ ఎం.హెచ్ పట్టు పెంచుకున్నారు. అప్పుడే తెలంగాణ సాయుధ పోరాటం మొదలైంది. మొగల్‌రాజపురంలో కాట్రగడ్డ వారి పొగాకు బేరన్లలో నిర్మించుకున్న ప్రజాశక్తి నగర్ అందుకు సహాయ సామగ్రి అందించే ఆశ్రయమైంది. 1947లో వచ్చిన ప్రకాశం ఆర్డినెన్సు కమ్యూనిస్టులపై దారుణమైన వేటగా మారింది. ప్రజాశక్తి నగర్ ధ్వంసం చేయబడింది. అప్పటికే మోటూరు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడుగా ఎన్నికైనారు. 'ప్రజాశక్తి' స్థానంలో మాసపత్రికగా 'జనత' తీసుకుని రావడానికి సన్నాహాలు జరిగాయి. 1977లో ప్రజాశక్తిలో చేరాక నేను పాత పత్రికలు తిరగేస్తుంటే జనత తొలి సంపాదకీయంలో ఎం.హెచ్ భాష కనపడింది. ఆయనను వెళ్లి అడిగితే తనే రాసిన సంగతి గుర్తుకు వచ్చింది. అయితే ఇంతలోనే ఆయను అరెస్టు చేయడంతో గంగినేని వెంకటేశ్వరరావు, బొమ్మారెడ్డి గారు ఆ పత్రికను కొనసాగించారు. మొదటి నుంచి ఈ విధంగా పత్రికలతో ఎం.హెచ్ పాత్ర కనిపిస్తుంది. భయంకరమైన కడలూరు జైలు జీవితం గడిపారు. జైలులోనే పోలీసు కాల్పులు జరిపితే అనుమర్లపూడి సీతారామరావు బలికావడం, ఈయనకు కొద్దిలో గుండు తప్పిపోవడం జరిగాయి. ఇంకా చాలామందికి గాయాలు తగిలాయి. అనంతపురం తొలి పాత్రికేయులలో ఒకరైన రామకృష్ణ కు అప్పుడే ఒక కన్నుపోయింది. ఆయన కూడా చాలాకాలం ప్రజాశక్తి విలేకరిగా పనిచేశారు.

చట్టసభలు..జైలు శిక్షలు ..పత్రికలు..

నిషేధం ఎత్తివేత తర్వాత 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో భాగంగా జరిగిన తొలి ఎన్నికలలో ఎం.హెచ్ రేపల్లె నుంచి మంత్రి చంద్రమౌళిని ఓడించి శాసనసభకు ఎన్నికైనారు. కమ్యూనిస్టుల నాటి విజయపరంపరలో ఈ గెలుపు కూడా ఒక సంచలనం. 1953లో ఎం.హెచ్ విశాలాంధ్ర సంపాదకుడయ్యారు. సైద్ధాంతిక విభేదాల తర్వాత తనుగా ఆ బాధ్యతలకు రాజీనామా చేశారు. 1962, 1966లో ఆయనను రెండుసార్లు అరెస్టు చేసి జైళ్లలో పెట్టారు. 1964లో సిపిఎం రాష్ట్ర తొలి కార్యదర్శిగా ఎన్నికైన ఆయన తీవ్రవాద ఉద్యమ చీలిక కూడా చూశారు. ఎడాపెడా విచ్చిన్నాలనే పదం ఆయన నోట నిరంతరం వినిపించడానికి కారణమదే. ఈ రెండు సందర్భాలలోనూ ఉద్యమ పునర్నిర్మాణానికి కీలక బాధ్యత వహించారు. మొదట జనశక్తి తర్వాత ప్రజాశక్తి వారపత్రిక పున: ప్రారంభంలో సంపాదకుడుగా పేరు లేకపోయినా అన్ని కీలక విషయాలపైనా దిశానిర్దేశం చేసే రచనలందిస్తూనే వచ్చారు. 1974 నుంచి పెరిగిన కాంగ్రెస్ నిర్బంధానికి పరాకాష్టగా 1975 ఎమర్జన్సీ కూడా ఉద్యమానికి తీవ్ర సవాలు విసిరింది. అజ్ఞాతవాసంలో వుంటూనే ఎం.హెచ్ నాయకత్వం అందించారు. ఎమర్జన్సీ సెన్సార్‌షిప్‌లో కూడా సంజయ్ గాంధీ జాతరను అపహాస్యం చేస్తూ 'అంజి' పేరిట ఆయన రాసిన 'రాజు వెడలె' సంచలనం తెచ్చింది. ఎమర్జన్సీ తర్వాత 1977 ఎన్నికలు, 1978లో శాసనసభ ఎన్నికలు అన్నిటా ఎం.హెచ్ ముందుండి పనిచేశారు. 1978లో శాసనమండలికి ఎన్నికైనారు. రాష్ట్రానికి తిరగివచ్చిన సుందరయ్య 1982లో రాష్ట్ర కార్యదర్శి అయ్యేవరకూ ఎం.హెచ్ 18 ఏళ్లపాటు బాధ్యతల్లో వున్నారు. 1953 నుంచి చివరి వరకూ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడుగా వున్న ఆయన 1998లో పొలిట్‌బ్యూరో సభ్యులయ్యారు. ఈ విధంగా ఎం.హెచ్ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో విధాన నిర్ణయంలో ఆద్యంతం ఒక ముఖ్య పాత్రధారి. 1986 నుంచి ఆరేళ్లపాటు రాజ్యసభ సభ్యులుగా వున్నారు. మధ్యలో ఒకటి రెండు సార్లు అనారోగ్యం వెంటాడినా జాగ్రత్తలు తీసుకుని మళ్లీ బాధ్యతల్లోకి రావడం ఆయన దీక్షా దక్షతలకు నిదర్శనం.



మోటూరు హనుమంతరావు

వర్గ చైతన్య ఖడ్గదారి

తెలుగు నుడికారం, కమ్యూనిస్టు భావజాలం, రాజకీయ నైశిత్యం, వ్యంగ్యం మేళవించి కొత్త వరవడి తీసుకొచ్చారు. శ్రీశ్రీ 'మహాప్రస్థానం' కవితాత్మకంగా తెలుగు భాషను పోరాట భాషగా మార్చింది. ఎం.హెచ్ కలం తెలుగు భాషలో రాజకీయ వర్గచైతన్యపరమైన భావజాలానికి సరికొత్త పద సంపద సమకూర్చింది. మార్క్సిస్టు మేధావులు, పండితులు అనేక మంది వుండొచ్చు. కాని ఆ భాషను శక్తివంతంగా సిద్ధాంత రాజకీయ ప్రచారానికి వాడుకోగలిగిన వారిలో మాకినేని బసవపున్నయ్యనూ మోటూరును ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గ్రామీణ జీవనం నుంచి, సంప్రదాయ ప్రయోగాల నుంచి, ఇంగ్లీషు వాడుకల నుంచి కలగలిపిన శక్తివంతమైన భాష అది. అనుభవం నుంచి పుట్టింది గనక అందులో కృత్రిమత్వం వుండదు. అద్దాల కొంపలో కూచుని రాళ్లు రువ్వడం, తెల్లజెండాలెత్తడం, కాసుకు కక్కుర్తి పడటం, చచ్చిన చేప వాలున పడి కొట్టుకుపోతే బతికిన చేప ఎదురీదడం, సలాం కొట్టడం, దివాళాకోరుతనం, నికరంగా నిలబడటం సూత్రబద్ధంగా నిలవడం, కంకణధారిగా పనిచేయడం ఇలాంటి పద ప్రయోగాలన్నీ ఆయనే ప్రాచుర్యంలోకి తెచ్చారు. తీరు తెన్ను అనే వాడుకను తీరుతెన్నులు చేసిందీ ఆయనే. కమ్యూనిస్టు పత్రికలను తీర్చిదిద్దిన వారిలో మద్దుకూరి చంద్రం తర్వాత ఆయననే చెప్పుకోవాలి. చివరి దాకా అదే కృషి కొనసాగించడం ఎం.హెచ్ ప్రత్యేకత. ఉద్యమ పరంగానూ పత్రికపరంగానూ ఇన్ని అనుభవాలు వున్నాయి గనకే చివరి దశలో వెంటబడి మరీ ఆయనతో అనేక జ్ఞాపకాలు రాయించడం మాకు చాలా సంతృప్తి కలిగించే విషయం. ఆయన మాట, రాత, వస్త్రధారణ, పలకరింపు, ఆదరణ విలక్షణమైనవి.

ప్రజాశక్తి పురోగమనంలో...

1981లో ప్రజాశక్తి దినపత్రికగా మారినప్పుడు మళ్లీ అప్పటి నుంచి ఇరవయ్యేళ్లు 2001 దాకా నిర్విఘ్నంగా సంపాదక బాధ్యతలు నిర్వహించిన ఎం.హెచ్ అనారోగ్య కారణాల వల్ల వైదొలగారు. కమ్యూనిస్టు పత్రికలకు భవిష్యత్తు లేదనే అంచనాలు అధిగమిస్తూ పలు ఎడిషన్లతో విస్తరించిన ప్రజాశక్తి పెరుగుదలలో నేను, వి.కృష్ణయ్య, కొరటాల తదితరులతో పాటు పనిచేయడం ఒక మంచి అనుభవం. నిజానికి మా కమ్యూనిస్టు కుటుంబంలో నాన్న నరసింహయ్య, అమ్మ లక్ష్మమ్మలతో పాటు బాల్యం నుంచి ఆయన గళాన్ని, కలాన్ని అనుసరిస్తూ వచ్చిన నాకు ఆయనతో సహ సంపాదకుడుగా కొన్నేళ్లు పనిచేయడం, ప్రత్యక్షంగా దీర్ఘకాలం ఆయన సూచనలు అందుకోవడం గొప్ప అవకాశం. ఇప్పటికీ ఏ కీలక సందర్భం వచ్చినా ఎం.హెచ్ ఎలా స్పందించేవారు, ఎలా ఏమి రాసేవారు తప్పక స్ఫురిస్తుంది. నా 'వెయ్యేళ్ల చరిత్ర'ను ఎం.హెచ్‌కు అంకితం చేస్తూ గతాన్ని, వర్తమానాన్ని కూడా వర్గ దృష్టితో చూడటమెలాగో నేర్పించిన వ్యక్తిగా ఆయనకు జోహారులర్పించానందుకే. నాలాంటి నా ముందటి రెండు మూడు తరాల కార్యకర్తలందరికీ ఆయన చెరగని స్ఫూర్తి. కొత్త ఆలోచనలను ఆహ్వానిస్తూ యువతను కలుపుకుని పోతూ మౌలిక విలువలను నిలబెట్టడంలో ఆయన పట్టువిడుపులు అనుసరణీయం. వాస్తవానికి ఎం.హెచ్ జీవితం మలి దశలో మతోన్మాదం పెరుగుదల, సోవియట్ విచ్ఛిన్నం, సమాజంలో స్వార్థపూరిత అవకాశవాదం వెర్రితలలు వేయడం సరళీకరణ వంటివన్నీ ఎదుర్కొన్నారు. ఇన్ని బాధ్యతలలోనూ సమస్యలలోనూ కార్యకర్తల పట్ల, తోటి నాయకుల పట్ల, సిబ్బంది పట్ల ఎం.హెచ్ చూపిన ప్రేమాభిమానాలు చెరగని ముద్ర వేశాయి. ఆయన కుటుంబం మొత్తం ఆ విధంగానే ఉద్యమంతో నిలబడటం కూడా ఇందులో భాగమే, ఉదయం గారైతే అందరికీ అమ్మే. ఉద్యమంలో తప్పనిసరైన సమిష్టి తత్వానికి పరస్పరత్వానికి వారి ప్రేమాభిమానాలు తార్కాణాలు.

2001 జూన్ 18న ఆయన మరణానంతర కాలంలో మోడీ రాకడ, కరోనా సవాలు వంటివీ చూశాము. ఇన్నిటి మధ్యనా ప్రజాశక్తి ముందుకు పోవడం, రాష్ట్ర విభజన తర్వాత నవతెలంగాణ పత్రిక ఏర్పాటు...ఇవన్నీ ఎం.హెచ్, ఇతర పెద్దలు వేసిన పునాదిపై వెలసినవే. తర్వాతి కాలంలో ఉద్యమానికి, పత్రికకూ కూడా నాయకత్వం వహించిన బాధ్యులు, నాయకులు ఆ మార్గాన ముందుకు సాగుతున్నందుకే...ఈ రోజున కలుషిత వివాదాస్పద రాజకీయ వాతావరణంలోనూ ప్రజాశక్తి విభిన్న వరవడితో ప్రత్యేకత నిలబెట్టుకోగలుగుతున్నది. మీడియాలో చొరబడిన అనారోగ్యకర ధోరణులను, సాంకేతిక ఆర్థిక సవాళ్లనూ తట్టుకుని విశిష్టత చాటుకుంటున్నది. ఎం.హెచ్, ఆయనతో పాటు దీర్ఘకాలం పనిచేసిన బొమ్మారెడ్డి పేర్ల మీద బహూకరించే అవార్డులు అందుకు ప్రతీకలుగా వుంటాయి.

with best Compliments...



DR.AMBEDKAR GLOBAL LAW INSTITUTE - TIRUPATI

(Affiliated to S.V.University,Tirupati) 19-3-2J/F1/A20,K.K.Cheruvu,Renigunta Road TIRUPATI
Rcog.No.S.V.U.64892-C111(2) 1991-92, Dt.18-07-1991 BCI/D/1283/1991 (LE/Afiln) Dt.8-.7-1991, Ph:-0877-2234488, 2232359, 08885511299





R.THIPPA REDDY
B.sc,BL,LLM.,
Advocate, Director (Hon)
09849161157,08885511288



Dr. ADURI SARADAMMA ,
M.B.B.S;DGO,
President



L.Sarada Reddy
LLM.,
State 1st in JCJ Exam 2016

No age Restriction
for Admission
As per A.P High Court
Order in W.P.N.6691 / 2009
DL 6.4.2009

COURSES OFFERED

I. 5 Year Integrated Courses

1. B.A. LLB (Hons)
2. B.A.LLB
3. BBA, LLB
4. B.com, LLB

II.3 Years B.L / LL.B

1. B.L. LLB
2. LL.B (Hons)

III. P.G. COURSES

LL.M / M.L

Branch 1. Criminal Law

Branch 2. Constitutin &Legal Order

